PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA — Regd. No H/HD 221—Licenced to Post without Prepayment — హైదరాబాదు - మంగళవారం 19-10-82 — సంపుటం: 69 — సంచిక: 196 — పుటలు: 6 — వెల: 50 పైసలు — ★ HYDERABAD EDITION

పారీ వర్షముల నుండి రక్షణకు
డబుల్ బర్డు బ్రాండ్ టార్పాలిన్స్‌ను
ఎల్లప్పుడూ వాడండి
మీ సమీప ఏజంట్సును లేదా
మాన్యుఫాక్చరర్స్:
నోబుల్ టార్పాలిన్ ఇండస్ట్రీస్
పోస్టుబాక్సునం.229, రాజమండ్రి—577002ను సంప్రదించండి
ఫోన్: 4404, 3689 Telex—0844, 225



ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు మరో తుఫాన్ తాకిడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 18:

ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో తుఫాను ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సైన్యాన్ని అప్రమత్తంజేసింది. తుఫాను ప్రమాదం దాపురిస్తే ప్రజలకు సహాయ కార్యక్రమాలు అందజేసే అధికారులను ఎప్పటికప్పుడు జారీ చేయడానికి రెవిన్యూ, పోలీసు శాఖల అధికారులు, ఒక సైనికాధికారితో ఒక ఉమ్మడి నియంత్రణ బృందాన్ని ఇక్కడి సచివాలయంలో ఏర్పాటుచేశారు.

నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో సోమవారం సాయంత్రం గాని, రాత్రిగాని పెనుగాలులతో కూడిన తుఫాను రాగల దని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది.

బంగాళాఖాతంలో అస్నేయంగా ఏర్పడిన వాయుగుండం తుఫానుగా బలపడింది.

తుఫాను సాయంత్రం 7.30 గంటలకు నెల్లూరు - మద్రాసు కొస్తాకు సమీపంలో కేంద్రీకృతమై వుంది.

మదరాసులో ఉదయం నుంచీ భారీ వర్షాలు పడుతున్నాయి. ఈదురుగాలి గంటకు 40—50 కిలోమీటర్ల వేగంతో వీచాయి.

తుఫానులో పాటు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో వెలూరు, ప్రకాశం జిల్లాలలో పెనుగాలులు వీచవచ్చని, పలితంగా చెట్లు, చెట్ల కొమ్మలు విరిగిపోవచ్చని, కిచ్చా ఇళ్ళు, గుడిసెలు కూలిపోవచ్చని కూడా హెచ్చరిక చేశారు.

అత్యవసర సమయాలలో రక్షణ కవచాలు తీసుకోడానికి రెండవ హెచ్చరిక జారీచేశారు. ఈ హెచ్చరిక జారీచేస్తే, తుఫాను రూలు ప్రకారం అధికారులను ప్రజలను వల్లకు ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తారు. వాహనాలు, నావలు మొదలగునాటిని సమీకరించి, సహాయక దళాలతో సర్వసన్నద్ధంగా వుంచుతారు. వరదలలో చిక్కుకుపడిన ప్రజలకోసం ఆహారపు పొట్లాలు తయారుచేస్తారు.

తుఫానుగాలి ఉధృతం ఈ రెండు జిల్లాలలో గంటకు 120 కి. మీ. కు కూడా చేరవచ్చని బేగంపేట వాతావరణ కార్యాలయం సూచించింది.

తుఫాను దృష్ట్యా బెస్తలను చేపలు పట్టడానికి సముద్రంలోకి వెళ్లకపోరాదని, తీరంవెంట వాహనాల రాకపోకలు నిలిపివేయాలని అధికారులు ముందుజాగ్రత్తగా ఆదేశాలు జారీ చేశారు.

తుఫాను నెలూరు, ప్రకాశం జిల్లాలనే కాకినవ్వటికి, చిత్తూరు, కడప జిల్లాలలో చెదురు ముదురుగా వర్షాలు కురవ వచ్చని వాతావరణ శాఖ సూచించింది.

తుఫాను సహాయ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టవలసిందిగా జిల్లా కలెక్టర్లను ఆదేశించాం. అవసరమైతే తుఫాను సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించ దానికి ఎవరైనా ఉన్నతాధికారిని పంపవలసిందిగా నెల్లూరు జిల్లా కలెక్టర్ కోరిన వనంలో సీ. వి. యార్. ఐ. ఎ. ఎస్. అధికారి శ్రీ కె. ఆర్. వేణుగోపాలిను అక్కడికి పంపాలని ప్రభుత్వం భావిస్తున్నది.

ఆదివారం కాకినాడను ఉప్పెన ముంచేయగలదని భయపడ్డాను. కారీ ఎతున సహాయ కార్యక్రమాలు చేపట్టామని, ప్రమాదం తప్పి నోవడంతో ప్రభుత్వ యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నదనీ ఒక ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

నెల్లూరు జిల్లాలోని నూళ్ళూరుపేట, నాయుడుపేట, ఇందుపూరు పేట గూడూరు, కావూరు, కావలి తాలూకాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలను తరలించడానికి 14 అధికార బృందాలను పంపారు. సాయంత్రం 4.30 నుండి నెల్లూరు నుంచి బస్సులను ఆపు చేశారు. నెలూరులో వర్షాలు కురుస్తున్నాయి. ఈదురు గాలులు కూడా విస్తున్నాయి. తుఫాను కారణంగా తమిళనాడులో విస్తృతంగా వర్షాలు పడుతున్నాయి. ఈ వర్షాల వల్ల అక్కడి వీటి కొరత త్రుంచుతాకిడి తిరగలేదు. తమిళనాడు కొస్తా జిల్లాలన్నిటిలోను బాగా వర్షాలు పడుతున్నాయి. మద్రాసులో వర్షాలు, గాలుల వల్ల చెట్లు కూలిపోయాయి. పాఠశాలలు మూసివేశారు. ప్రభుత్వ కార్యాలయాలను కూడా మధ్యాహ్నం నుంచి మూసివేశారు. మద్రాసు, కృష్ణపట్నం వోడ రేవులలో అత్యంత ప్రమాదాన్ని సూచించే 10 వ నెంబరు సంకేతాన్ని ఎగురవేశారు. సముద్రంలో కెళ్ళిన పలు గుడు బెస్తలు తుఫానుకు సముద్రంలో చిక్కి వేయబడారని, వారిలో ఒకరు మరణించారని కడలూరు నుంచి అందిన వార్త వల్ల తెలుస్తోంది.

శ్రీహరికోట దగ్గర తీరం దాటిన తుఫాను

మద్రాసు, అక్టోబరు 18

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్రమైన పెనుతుఫాను శ్రీహరికోట దగ్గరదక్షిణ ఆంధ్రకోస్తాను దాటి బలహీనపడింది అని యిక్కడి వాతావరణ కార్యాలయం తెలియజేసింది.

బలహీనపడిన తుఫాను సూళ్ళూరు పేటవైపుగా వెళ్ళింది. నిన్న 24 గంటలలో చెదురుమదురుగా ఉన్నదని తుఫాను హెచ్చరిక పరిశోధనా కేంద్రం ప్రతినిధి పి. టి. ఐ. కలిపరికి చెప్పారు.

ముఖ్యమంత్రి సంతాపం

తుఫాను ఫలితంగా విశాఖపట్నంలో చనిపోయిన ఐదుగురి కుటుంబాలకు ముఖ్యమంత్రి శ్రీ కె. విజయభాస్కర్ రెడ్డి తమ సంతాపాన్ని తెలియజేశారు.

★ మూడేళ్ల పాప నిరాహార దీక్ష

ఈనెల 27వ తేదీన నిఖిల అనే పేరుగల మూడేళ్ళపాప తన తండ్రిని చంపిన హంతకులను వట్టుకోవలసిందిగా కోరుతూ ట్రివేంద్రమ్‌లో ఒక మంత్రిగారి ఇంటి ఎదుట నిరాహార దీక్ష చేస్తుంది. మూడు సంవత్సరాల పాప నిరాహారదీక్ష చేస్తానడం విచిత్రమైన సంగతే మరి.

ఈ పాపతోపాటు ఆమె తల్లికూడ నిరాహారదీక్ష చేస్తారు. "నా తండ్రిని చంపిన హంతకులు వట్టుబడినారా?" అని వ్రాయబడిన వో వలకను మెడలో వేసికొని నిఖిల మంత్రిగారి ఇంటి ఎదుట కూర్చుంటుంది. నిఖిల తండ్రి శ్రీ కోడన్ పోలీసు ఇన్‌స్పెక్టర్‌గా వుండేవారు. అయన్ను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు.

★ ఇంగ్లీష్‌లో అటల్ బిహారీ వాజ్‌పాయ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 18:

మాజీ విదేశాంగమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ నివాస గృహం నుండి హిందీలో వున్న నేమ్‌ప్లేట్ తొలగించి దాని స్థానంలో "అటల్ బిహారీ వాజ్‌పేయ్" అని ఇంగ్లీష్‌లో వ్రాయబడిన నేమ్‌ప్లేట్ అతికించబడి వుంది. ఇది రాజధానిలోని హిందీ భాషాభిమానులకు ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

శ్రీ వాజ్‌పాయ్ నివాసగృహం 6, లాట్‌యేనార్ రోడ్‌లో వుంది. ఆ నివాసగృహం ముందు భాగంలో నేమ్‌ప్లేట్ హిందీలో వుండేది. అయితే గత వెల నుండి ఆ హిందీ బోర్డు స్థానంలో కేవలం ఇంగ్లీషులో మాత్రమే వ్రాయబడిన నేమ్‌ప్లేట్ అగబడుతోంది. (హి. స.)

★ ఎం. పి. ల కన్నా డ్రైవర్ల జీతాలే ఎక్కువ

న్యూఢిల్లీ, అక్టోబర్ 18:

బహుళ జాతీయ మందుల తయారీ కంపెనీలలో పనిచేసే కాంట్రాక్టర్ల జీతాలు పార్లమెంటు సభ్యుల జీతభత్యాలకంటె అధికంగా ఉన్నాయని అన్నాడి.ఎం.కె. సభ్యుడు శ్రీ రామకృష్ణ రాజ్యసభలో మందులసవరణ బిల్లు పై జరిగిన చర్చ సందర్భంగా వెల్లడించారు.

మందుల తయారీ చేసే కంపెనీలు చేసున్న అక్రమాలను పార్లమెంటు సభ్యులు సవిగతలేనని ఆయ నన్నారు, ఈ కంపెనీలపై ఆరోపణలు చేయడం ఎనుబోతుపై వర్షం కురిసినట్టే నని శ్రీ రామకృష్ణ అన్నారు.

ప్రతి కేంద్రకు మందులవాడితే చనిపోతున్నారు. ఆత్మహత్యకు తలపడి విషంపుచ్చుకొంటే బ్రతికిపోతున్నారు. ఇది నేటి మందులవాస్తవపరిస్థితి అని లోక్‌దళ సభ్యుడు శ్రీ రాంపరేష్ కుశ్వాహా విమర్శించారు.

ఈ ఏడాదిలోగా భారత్-రష్యా మధ్య సాంస్కృతిక ఒప్పందం

హైదరాబాదు, అక్టోబరు 18:

ఈ సంవత్సరాంతంలో భారత్ రష్యాల మధ్య ఒక కొత్త సాంస్కృతిక ఒప్పందం జరుగుతుంది.

ఢిల్లీలోని రష్యా రాయబారి కార్యాలయంలో సాంస్కృతిక వ్యవహారాల సలహాదారు ఎఫ్. ఎఫ్ యారికోవ్ ఈ విషయం చెప్పారు.

హైదరాబాద్‌లో రష్యా చలన చిత్రోత్సవం జరుగుతున్న సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఆయన 1980లో చేసుకున్న ప్రస్తుత ఒప్పందం గడువు ఈ సంవత్సరంతో పూర్తవుతుందని, మరో రెండేళ్ళకు కొత్త ఒప్పందం చేసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ ఒప్పందం ప్రకారం ఒక దేశం చిత్రాలు మరొక దేశంలో ప్రదర్శించుకోడానికి వీలవుతుందని. విద్య, క్రీడా రంగాలు కూడా ఈ ఒప్పందం క్రిందికి వస్తాయని ఆయన తెలిపారు.

జవహర్‌లాల్ నెహ్రూపై భారత్-రష్యా సంయుక్తంగా నిర్మిస్తున్న డాక్యుమెంటరీ చిత్రం స్క్రిప్టు మొదలైనదని ఖరారు చేసుకోడానికి వచ్చే నెలలో ఒక రష్యన్ ప్రతినిధివరం భారత్ వస్తుందని ఆయన చెప్పారు. ఈ చిత్రం 45 నిముషాల నిడివిని కలిగివుంటుందని, ఇంగ్లీషు, రష్యన్, హిందీ భాషలలో దీన్ని నిర్మిస్తారని రష్యా సినిమాటోగ్రఫీ మంత్రి యూరీ ఏ బలెనెంక్స్ చెప్పారు. ఈ చిత్రానికి భారత్ దర్శకుడు శ్యాం బెనెగల్, రష్యన్ దర్శకుడు అలోహిన్ సంయుక్తంగా దర్శకత్వం వహిస్తారు.

సరసమైన దరలకు మందులు

న్యూఢిల్లీ, అక్టోబరు 18:

దేశంలో మందులు సరసమైన ధరలకు లభించేలా చూసేందుకు మందుల ధరలను నిర్ణయించే విధానాన్ని పునః పరిశీలిస్తామని కేంద్ర రసాయనాలు, ఎరువులశాఖమంత్రి శ్రీ వసంత సాఠే రాజ్యసభలో వెల్లడించారు.

నిరక్షరులు, దరలను నిర్ణయించే బ్యూరో అనుసరించే విధానం సక్రమమైంది కాదనే సభ్యుల అభిప్రాయంలో శ్రీ సాఠే ఏకీభవించారు. మొదట్లో ప్రత్యేక సమయంలో అత్యవసర మందుల దరలను నిర్ణయించేందుకు ధరల బ్యూరో అనుసరిస్తున్న పద్ధతి సక్రమమైనది కాదని సభ్యులు తీవ్రంగా విమర్శించారు. (హి. స.)

రు. 96 కోట్ల మేరకు ఉత్పత్తి నష్టం

న్యూఢిల్లీ, అక్టోబర్ 18

1982 సంవత్సరం జనవరినుండి జూలైదాకా దేశంలో జరిగిన హరాళ్, లాకౌట్‌ల కారణంగా ఉత్పత్తిలో 96.69 కోటి రూపాయల నష్టం సంభవించినట్టు కేంద్ర పునరావాసశాఖ సహాయమంత్రి తెలిపారు.

రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వరంగంలో 31.53 కోట్ల రూపాయలు, ప్రయివేట్‌రంగంలో 65.16 కోట్ల రూపాయలు నష్టం వచ్చినట్లు పేర్కొన్నారు.

చక్కెర ఉత్పత్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 18

1981-82 సంవత్సరంలో దేశంలో 84 లక్షల 34 వేల టన్నుల చక్కెర ఉత్పత్తి అయిందని, దీన్ని రికార్డు స్థాయిగా పేర్కొనవచ్చని కేంద్ర వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ ఆర్. వి. స్వామినాథన్ లోక్‌సభలో తెలిపారు. (హి. స.)

కేంద్ర బృందం పర్యటన ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 18:

రాష్ట్రంలో కరువు వల్ల ఏర్పడిన నంట నష్టాన్ని అంచనా వేసి కరువు సహాయ చర్యలు ఎమేరకు రాష్ట్రానికి మంజూరు చేయాలో సూచించడానికి వచ్చిన ఐదుగురు సభ్యుల కేంద్ర బృందం సోమవారం రాత్రి పర్యటన ప్రారంభించింది.

ఈ బృందం రాష్ట్రంలో నాలుగు రోజులు పర్యటించి, ఈ నెల 21 వ తేదిగి ఢిల్లీ వెళుతుంది. సోమవారం ఈ బృందం నల్లగొండ జిల్లాలో, మెదక్ జిల్లాలో పర్యటించింది.

ఐదుగురు సభ్యుల ఈ బృందానికి అగ్రిండియా సంయుక్త కార్యదర్శి శ్రీ అర్థనారీశ్వరన్ నాయకుడు. జిల్లా కలెక్టర్ శ్రీ సుబ్రహ్మణ్యన్ కేంద్ర నూనెగింజల డైరెక్టర్ శ్రీ వాస్నిక్, కేంద్ర వాటర్ కమిషన్‌లో సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ రాయ్ సింఘాని, కేంద్ర ప్రజారోగ్య ఇంజనీరింగ్ సహాయ సలహాదారు శ్రీ శుక్లా ఈ బృందం మిగతా సభ్యులు. ఆంధ్రప్రదేశ్ సహాయ కార్యక్రమాల కమిషనర్ శ్రీ ఎస్. వి. గిరి ఈ బృందంలో పాటు పర్యటిస్తున్నారు.

ఈ బృందం సోమవారం దేవరకొండ, భోనగిరి, ఆలేరు, నల్లగొండ తాలూకాలను రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం తాలూకాను రామారాం గ్రామాన్ని సందర్శించి మెదక్ జిల్లా పిట్లపేట తాలూకాలో పర్యటించింది. సంగారెడ్డి తాలూకా మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి, జడ్చర్ల, వనపర్తి, గద్వాల తాలూకాలను కర్నూలు జిల్లా గ్రామాలను ఈ బృందం సందర్శిస్తుంది.

కేంద్రబృందం మర్నాడు కడప, పులివెందుల, కదిరి తాలూకాలను, అనంతపురం, కదిరి తాలూకా గ్రామాలను సందర్శిస్తుంది. ఆ దే రోజు తిరుపతి జిల్లా పుదుపల్లి, నాయుల్పాడు, చిన్నగొట్టిగల్లు చంద్రగిరి తాలూకాలను సందర్శించి, రాత్రి తిరుపతి చేరుకుంటుంది. గురువారం జిల్లా అధికారులతో చర్చించి రాత్రికి ఢిల్లీ బయల్దేరి వెడతారు.

కోళ్ళ దాణాపై సబ్సిడీ

హైదరాబాద్, అక్టోబర్ 18

కోళ్ళ పెంపకందారులకు సరఫరా చేసే కోళ్ళ దాణాపై కిలోకు రు. 10 పైసల సబ్సిడీ యిస్తేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని పశుసంవర్ధక శాఖమంత్రి శ్రీ బి. రాందేవ్ విలేకరుల సమావేశంలో చెప్పారు.

500, అంతకు లోపు వున్నన్న కోళ్ళపెంపకందారులు నెలకు చేసే గ్రుడ్లపై ఒక్కొక్కదానికి రెండు పైసల చొప్పున ప్రోత్సాహంగా నిర్ణయించేందుకు కూడా ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన చెప్పారు. ఈ పథకం 1982 నవంబరు నుండి 1983 మార్చి 31 వరకు అమలులో వుంటుంది. ఈ పథకం ఫలితంగా రైతులకు ఒక్కొక్క గ్రుడ్డుకు 36 పైసల మద్దతు ధర లభిస్తుందని మంత్రి చెప్పారు.

కలైడోస్కోప్

అంటే తీ సే సీ నముఖ్య మంత్రుల సంఘం అని అర్థం! దేశంలో వాళ్లు చాలా మంది వున్నారు కదా!

బీహార్ ప్రెస్‌బిల్లు: మంత్రిచే ఆరోపణల ఖండన

న్యూఢిల్లీ, అక్టోబరు 18

"బీహారు ప్రెస్ బిల్లు" లో తప్పు లేదని తాను ప్రకటించినట్లుగా వచ్చిన ఆరోపణలో నిజం లేదు. అది పూర్తి ప్రకటనకాదు అని కేంద్ర సమాచార, ప్రచారశాఖ సహాయమంత్రి శ్రీ ఎస్. కె. సి. సాల్వే రాజ్యసభలో అన్నారు.

శ్రీ జగదీష్ ప్రసాద్ మాథుర్ అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ "బీహారు ప్రెస్‌బిల్లు" వంటిదేదీ ప్రవేశపెట్టే తలంపు కేంద్రానికి లేదని, అంతేగాక రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ విషయంలో ఎటువంటి ఆదేశాలు జారీ చేయలేదని కూడా ఆయన తెలియజేశారు.

ఎఫ్. సి. ఐ.కి రు.104కోట్లు నష్టం

న్యూఢిల్లీ, అక్టోబర్ 18

1980-81లో రవాణాలో, నిల్వలలో నష్టాలవల్ల ఎఫ్. సి. ఐ.కి మొత్తం రు. 104 కోట్లు నష్టం వచ్చింది. రు. 123.94 కోట్లు డెఫిసిట్ ఎఫ్. సి. ఐ. తేల్చింది.

ఎఫ్. సి. ఐ. నివేదికలు లోక్‌సభలో ప్రభుత్వ, ప్రతిపక్షాల సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

సభలో చర్చకు మంత్రి శ్రీ రాపు వీరేంద్రసింగ్ సమాధానమిస్తూ, ఎఫ్. సి. ఐ. అధికారులు తమ పద్ధతులను సరిచేసుకుంటారని ఆశిస్తున్నామన్నారు.

84 లో భారత్‌కు మిరేజ్ విమానాలు

న్యూఢిల్లీ అక్టోబర్ 18

ఈ కవారం కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం భారత్‌కు ఫ్రాన్సు నుండి మిరేజ్-2000 విమానాల సప్లయ్ 1984 లో మొదలవుతుందని అధికారిక వర్గాలు ప్రకటించబడింది.

భారతకు 40 మిరేజ్ విమానాలు వస్తాయి.

టపాకాయలు ప్రేలి ముగ్గురి మృతి

మద్రాసు, అక్టోబరు 18:

ఇక్కడి ఒక గిడంగు వద్ద లారీ నుండి టపాకాయలు దించుతుండగా అవి ప్రేలి పోవడంతో ముగురు మరణించారు. వారి 13 మంది గాయపడారు.

ఇదంతా అక్కడికక్కడే చనిపోగా, గాయపడిన వారిలో ఒకరు ఆస్పత్రిలో చనిపోయారు.

గిడ్డంగి బాగా దెబ్బతినిపోయింది.

నిర్విరామ సంధి, శాంతి స్నేహ ఒప్పందాలపై

నవంబర్ 1న ఢిల్లీలో జియా-ఇందిర చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 18:

నవంబరు 1 న యిక్కడి పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ జియా ఉల్ హక్, భారత ప్రధాని శ్రీమతి గాంధీ ఉభయ దేశాలమధ్య శాంతి, స్నేహ ఒప్పందం, నిర్విద్ధసంధి ప్రతిపాదన లపై చర్చలు జరుపుతారని తెలిసింది.

జనరల్ జియా అధికారానికి వచ్చిన తరువాత భారత్‌కు రావడం యిదే మొదటిసారి అవుతుంది.

అయన ఆగ్నేయాసియా దేశాలలో పర్యటనకు వెళ్ళ నవంబరు 1 న ఢిల్లీలో కొన్ని గంటలసేపు వుంటారు. శ్రీమతి గాంధీతో జాతీయ, అంతర్జాతీయ విషయాలను గురించి చర్చిస్తారు.

ఆలోజు మధ్యాహ్నం జనరల్ జియా గౌరవార్థం ప్రధాని శ్రీమతి గాంధీ విందు చేస్తారు.

వీరి సమావేశానికి దౌత్య పరిశీలకులు పెద్దగా ప్రాధాన్యత విస్తున్నట్టు ఇస్లామాబాదు నుండి వార్తలందాయి.

జనరల్ జియా శ్రీమతి గాంధీని కలుసుకోవడం యిది రెండవ సారి. జి. బి. జ్వే స్వాతంత్ర్యతాలకు తాలిస్బరీ వెళ్ళినప్పుడు మొదటి సారిగా యిరువురు నాయకులు ఒక్కొక్కడ కలుసుకొన్నారు.

ఉభయనాయకుల చర్చలకు ఎజెండా అంటూ ఏమీ నిర్ణయించలేదని, వారు స్వేచ్ఛగా ద్వైపాక్షిక లేదా ప్రాంతీయ అంతర్జాతీయ సమస్యల గురించి చర్చించ వచ్చునని పాకిస్తాన్ విదేశాంగశాఖ ప్రతినిధి ఇస్లామాబాద్‌లో అన్నారు.

ప్రస్తుతం చైనాలో వున్న జనరల్ జియా ఉత్తర కొరియా సందర్శనా నంతరం పాకిస్తాన్ తిరిగివస్తారు.

ఆగ్నేయాసియా దేశాలకు వెళ్ళ ఆయన ఢిల్లీ నుండి బాంకాక్ మీదుగా జకార్తా వెడతారు. ఇండోనేషియా, మలేషియా, సింగపూర్‌లలో 10 రోజులు పర్యటిస్తారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు భారతదేశం పట్ల విషయమై రెండు దేశాలమధ్య గత కొన్నిరోజులుగా సంప్రతింపులు జరుగుతున్నాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

రెండుదేశాలమధ్య సంబంధాలు ఎంత మెరుగయ్యాయో ఈ పర్యటన రుజువు చేస్తోందని ఆయన అన్నారు. రెండు దేశాలమధ్య సంబంధాలు మామూలు స్థాయికి చేరుకోవటమన్నందువల్లనే నవంబర్ పర్యటన సాధ్యం అయిందని అనుకోవచ్చునని ఆయన అన్నారు.

అమెరికన్ ప్రొఫెసర్‌కు ఫిజిక్స్‌లో నోబుల్ బహుమతి

స్టాక్‌హోం, అక్టోబర్ 18

భౌతిక శాస్త్రంలో నోబుల్ బహుమతి అమెరికన్ ప్రొఫెసర్ ఎడ్వర్డ్ విట్టన్‌కు లభించింది.

రసాయన శాస్త్రంలో నోబుల్ బహుమతి క్లిచన్‌కు [illegible] క్లిగ్గకు లభించింది. నోబుల్ బహుమతి లభించిన క్రిచన్ శాస్త్రవేత్తల సంఖ్య ఈయనతో 22, రసాయన శాస్త్రంలో ఇంతవరకు మొత్తం 100 మందికి ఈ బహుమతి లభించింది. ఈ బహుమతి క్రింద 1 లక్ష 50 వేల డాలర్లు, అంటే సుమారు 12 లక్షల రూపాయలు లభిస్తుంది.

అణ్వస్త్రాలు దూరంగా వుంచండి

సువా(ఫిజీ), అక్టోబరు 18

ఆసియా పసిఫిక్ ప్రాంతాన్నైనా దేశాల పర్యటనవారం ముగిసింది. ఈ 17 దేశాల నాయకులు అణ్వస్త్రాలను తమ ప్రాంతాలకు దూరంగా వుంచాలని అగ్రరాజ్యాలకు విజ్ఞప్తి చేశారు.

అగ్రరాజ్యాలమధ్య పోటీ దక్షిణ పసిఫిక్‌లో కూడా ప్రారంభమైందంటే అక్కడ కొత్తగా అస్థిరత్వం ఏర్పడగలదన వీరొక ప్రకటనలో పేర్కొన్నారు. హిందూమహాసముద్రాన్ని శాంతిమండలంగా చేసే విషయంలో తామంతా ఏకీభవిస్తున్నట్టు వీరు ప్రకటించారు. ఆ ప్రాంతంలో అగ్రరాజ్యాల సేనలు ఎక్కువైపోవడం భయాన్ని కలిగిస్తోందని వారు తెలిపారు. అతిక్లిష్టమైన హిందూమహాసముద్రంలో ఉద్రేకాలను తగ్గించడానికి ఒక సమావేశం జరగాలని, ఈ విషయంలో అమెరికా, రష్యాలు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

అగ్రరాజ్యాలమధ్య జరిపిన చర్చలలో ఇంధనం, వ్యవసాయ పరిశోధనవంటి ప్రాజెక్టులకోసం 15 లక్షల డాలర్లతో నిధిని ఏర్పాటు చేయడానికి ఆస్ట్రేలియా అంగీకారం తెలిపింది.

పశ్చిమ పోలినీషియాలోని మురోరా అటోల్‌లో అణ్వస్త్రాలను పరీక్షిస్తున్నందుకు న్యూకాలెడోనియాపై ఇంకా పెత్తనం సాగిస్తున్నందుకు ఫ్రాన్స్‌ను ఈ సమావేశం విమర్శించింది.

ఒకప్పుడు వలస రాజ్యాలయిన ఈ 17 దేశాల అధినేతలు న్యూకాలెడోనియాలో అమలు జరుగుతున్న వలస పాలన్కుదళల వల్ల హక్కుల్ని వ్యక్తం చేశారు. అయితే ఆ దేశానికి స్వాతంత్ర్యం ఇచ్చేందుకు తగు ఏర్పాట్లు జరగాలని కోరారు.

ఈ చర్చలో నాయకులు తమ్మళ్ళ ముందు కూచుని మామూలు పద్ధతిలో గాక గార్డ్స్ ఆడుతూ, నౌకా విహారం చేస్తూ ఇష్టాగోష్ఠిగా చర్చలు జరిపారు. ఈ చర్చలు ఫలప్రదమైనట్లు ఆస్ట్రేలియా ప్రధాని మాల్కం ఫ్రేజర్ తెలిపారు. 1984 లో వాల్లవ ప్రాంతీయ సమావేశాన్ని పాపువాన్యూగినీలో జరపాలని నిరు నిర్ణయించారు.

అమృతసర్‌లో కాల్పులు: ఒకరిమృతి

అమృత్‌సర్, అక్టోబర్ 18

స్వర్ణదేవాలయం పరిసరాలలో దౌర్జన్య కాండకు దిగిన ఆందోళనను చెదరగొట్టటానికి పోలీసులు జరిపిన కాల్పులలో ఒక వ్యక్తి మరణించాడు. ఎనుగురు గాయపడ్డారు.

నగరంలోని పలు ప్రాంతాలలో గుంపులు లాఠీలతో గృహదహనాలకూ పూనుకున్నట్టు పోలీసులు వెల్లడించారు.

లారీ డ్రైవర్, బస్సు కండక్టరు పనిచేయడానికి నిరాకరించడం వల్ల ఏర్పడిన పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు కాల్పులు జరిపారు.

గాయపడిన వారిలో మేజిస్ట్రేటు, డి. ఎస్. పి. వున్నారు. వీరిని ఆస్పత్రిలో చేర్చారు.

అమృత్‌సర్‌లో శాంతి భద్రతలకు పరిరక్షణ చర్యలలో సైన్యానికి సహాయ పడేందుకు కేంద్ర ప్రభుత్వము నేటి రాత్రి అదనపు పోలీసు బలాలను పంపింది. దాదాపు ఒక బెటాలియన్ పరిమాణం భద్రతా దళం జలంధర్ నుండి అమృత్‌సర్‌కు చేరుకుంది.

నేడు మరికొన్ని అదనపు పోలీసు దళాలు రావచ్చు.

కాల్పులకు ముందు దుండగులు రెండు సంకాబ్ రోడ్ పేస్ బస్సులను, బ.దెను ఆయాకు వెళ్లేలను, కొన్ని దుకాణాలను తగులబెట్టారు.

ఏదుదలైన కొందరు పలంటీర్లు స్వర్ణ దేవాలయానికి వెళుతూ వీధి లైట్లు వగుల గొట్టారు, తమ ప్రయాణానికున్న బస్సునే తగుల బెట్టడంలో గొడవ ప్రారంభ మైంది.

తాను పంజాబ్ ముఖ్యమంత్రి గద్దె దొమ్మను సూచా తగులబెట్టారు.

నేటి అల్లర్లలో అకాలీదళ ప్రమేయం లేదని, ప్రభుత్వమే దుండగుల ద్వారా పాపాన చెప్పారు.

ఈ అల్లర్లను చేయించిందని శ్రీ సంత్ లోంగేవారి చెప్పారు.

అల్లరికి, దోపిడీలకు, దహనకాండకు దిగే దుండగులను కాల్చివేయండని ఆయన ముఖ్యమంత్రి, డి.జి.పి.కి, ఎస్.ఎస్.పికి చెప్పారు.

మొత్తాలో భాగంగా వలంటీర్ జట్టు అరెస్టు ఆపకుతానే వుంటారని, జెర్ల మండ గెంటివేయబడినవారు డిప్యూటీ కమిషనర్‌ల ఆఫీసుల ముందు ధరణా జరుపుతారని ఆయన చెప్పారు.

సంప్రతింపులకు తమ పార్టీ నిఆహ్వానిస్తూ ప్రధాని తనకు ఎలాంటి సందేశం పంపలేదన్నారు.

జెన్మ భూమి యాత్ర సమర్థనగా అకాలీ వలంటీర్లు అరెస్టయినట్లు శ్రీ లోంగేవార్ తండ్రిని శ్రీ జోగిందర్ సింగ్ పానా చెప్పారు.

దాన్యం, బియ్యం అంతర్రాష్ట్ర రవాణా నిషేధం

భువనేశ్వర్, అక్టోబరు 18:

ఈ ఖరీఫ్ సంవత్సరంలో రాష్ట్రాల మధ్య ధాన్యం, బియ్యం రవాణాను ఘోరంగా నిషేధించనున్నట్టు రాష్ట్రాలకు కేంద్రం సలహా ఇచ్చింది. ఇదివరకు పలానే దేశమంతా ఒకే ఆహార మండలంగా పాటిస్తున్నప్పటికీ ఈ నిషేధం అవసరమని ఎరుగుచింది.

ఈ ఖరీఫ్ సంవత్సరంలో ఆహార విధానాన్ని రూపొందించుకోడానికి కేంద్ర ఆహార వ్యవసాయ ఖర్చుపై బ్యూరోదర్శక సూత్రాలలో ఈ సలహా పొందుపరచబడిందని అధికార వర్గాలు ఇక్కడ తెలియచేశాయి.

అలాగే రాష్ట్రప్రభుత్వాల ఖాతాన ప్రభుత్వ కార్పొరేషన్‌లు ముందుగా కేంద్రం అనుమతిపొందకుండా అంతర్రాష్ట్ర బియ్యం రవాణాను దిగరాదని కూడా ఆ దేశాలమార్గాలలో తెలియచేశారు.

1977-78 నుండి అనుసరిస్తున్న జాతీయ ఆహార విధానంలో ఈ మార్గదర్శక సూత్రాలు పెద్దమార్పును సూచిస్తున్నాయని అధికార వర్గాలు అభిప్రాయపడినాయి.

ఈ మార్గదర్శక సూత్రాలకు తగినట్టుగా ధాన్యం తదితరాలు ఉత్పత్తులలో మార్పులు చేయవలసిందిగా రాష్ట్రాలకు కేంద్రం సూచించింది. ఈ మార్గదర్శక సూత్రాలను అచ్చితంగా అమలు పరచేందుకు అవసరమైన చర్యలు తీసుకోనుకోరింది.

హైదరాబాదు నుంచి ఆంధ్రపత్రిక ప్రతినిధి ఇలా తెలియచేస్తున్నారు:

ముందుగా తమిళనాడు రాష్ట్రం కోరుకుండా రెండు రాష్ట్రప్రభుత్వాల సంస్థలు పెద్

ఆర్మీ ఎడుకేషనల్ కార్ప్స్‌నందు హవల్దార్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకం

సైనిక దళాలకు విద్యను బోధించుటకై గ్రూపు A మరియు గ్రూపు B నకు విడివిడిగా హవల్దార్ ఇన్‌స్ట్రక్టర్లు నియామకం చేయబడుదురు. ఎన్నికైన అభ్యర్థులు ఒక ఏడాది శిక్షణ మరియు సాంకేతిక శిక్షణ పొందుదురు.

నియామకం తేదీనాటికి వయస్సు	గ్రూపు A 17 నుండి 25 ఏండ్లు	గ్రూపు B 17 నుండి 23 ఏండ్లు
విద్యార్హతలు :	డెయిన్డ్ గ్రాడ్యుయేట్ లేదా ఎం.ఎ./ ఎం ఎస్‌సి.	హయర్ సెకండరీ లేదా తత్సమానమైనది. సైన్స్ & కామర్స్‌తో హయ్యర్ సెకండరీ ఉత్తీర్ణులైన వారికి ప్రాధాన్యత.

జీతం మరియు అలవెన్సులు:- శిక్షణ కాలంలో నెలకు సుమారు గూ. 410 శిక్షణ పూర్తయ్యాక గ్రూపు A నందు చేర్చబడినవారికి నెలకు సుమారు రూ. 710 మరియు గ్రూపు B నందు చేర్చబడినవారు నెలకు సుమారు గూ. 620 పొందగలరు. ఉచిత రేషన్, వైద్యసౌకర్యాలు ఉచితము, వసతి సౌకర్యం/యింటి అద్దె, కన్వెన్సెన్సీ ఎగ్రీలా కూడా రెగ్యులర్ ఆర్మీకు వలెనే ఇవ్వబడును.

ఎన్నిక:- మెడికలీ గా ఫిట్ అయిన గ్రూపు A మరి గ్రూపు B రెండు వర్గాల అభ్యర్థులకు తేది 10 జూన్ 1983 నాడు ZROs/ LROs/ AEC (డెయిరింగ్ కాలేజి లండ్ సెంటర్, పంచమర్హి వద్ద వివిధ ప్రాంతాల పరీక్ష (కొన్ని ప్రత్యేక విభాగాలు) యివ్వబడును. ప్రశ్నాపత్రాలు హయర్ సెకండరీ స్థాయిలో జనరల్ ఇంగ్లీష్, లెక్కలు, జనరల్ సైన్సులు, సోషియల్ సర్వీస్ మరియు హిందీ (జనరల్) లలోనుండి. జవాబులు ఇంగ్లీషు/హిందీ/ప్రాంతీయ భాషలలో వ్రాయవచ్చును. ఎన్నికైన అభ్యర్థులు ఎడుకేషనల్ ట్రేనింగ్ కాలేజ్ లండ్ సెంటర్, పంచమర్హి వద్ద ఆప్టిట్యూడ్ పరీక్ష మరియు యింటర్వ్యూకు పిలవబడుదురు తుది ఎన్నిక మరియు గ్రూపు అభ్యర్థియొక్క విద్యార్హతల మరియు ప్రతిభపై ఆధారపడి ఉండును. టీచింగ్ ఆప్టిట్యూడ్ టెస్టుకు పిలవబడు అభ్యర్థులకు రిక్రూటింగు ఆఫీసు నుండి పంచమర్హి నుండి ప్రయాణ విమానాగా ఉచిత రైల్వే వారంట్ జారీ యబడును. తిరస్కరించబడిన అభ్యర్థులకు రిక్రూటింగు ఆఫీసు/సమీప రైల్వే స్టేషన్‌కు ఏది దగ్గరైతే అక్కడకు తిరుగు ప్రయాణపు రైల్వే వారంటు జారీచేయబడును. టీచింగ్ ఆప్టిట్యూట్ టెస్టుకు వచ్చు అభ్యర్థులకు పంచమర్హి వద్ద ఇచిత భోజనం మరియు నివాస వసతి ఏర్పాటు చేయబడును. టి.ఎ/ డి.ఎ. అనుమతింపబడదు.

నియామక నిబంధనలు:- 20 సం. కలర్ పరీక్ష మరియు 3 ఏండ్ల రిజర్వులోను, లేదా 46 ఏండ్ల వయస్సు వచ్చువరకును ఏది ముందైతే అవిధంగా నియామకం జరుగును.

ఇతర వివరములకై అభ్యర్థులు సమీపంలో గల రిక్రూటింగ్ ఆఫీసును సంప్రదించవలెను. davp 682(149)/82

పెద్దతుంబళం భూములకు నీటిసరఫరాకై రైతుల విజ్ఞప్తి

గుంటూరు, అక్టోబరు 18:

కరువుతో తాము చాలా బాధలు పడుతున్నామని ఎలిఎలి, సి సీలు తమ భూములకు ఉపయోగ పడేట్లు కాల్వలు తవ్వించాలని పెద్దతుంబళం రైతులు తమ్మాలు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ టి. జి. వసంతకుమార్‌కు విజ్ఞప్తి చేశారు.

240 ఎకరాలకు నీరు సప్లయి చేసేందుకు సర్వే జరిపారు. ఇప్పుడు అది కార్యరూపం దాల్చలేదని రైతులు తెలిపారు. ఎంత పొలాలకు ప్రాధాన్యతనివ్వాలని రైతులు కోరుతున్నారు.

ఈ గ్రామానికి సరియైన రోడు వేయాలని, ప్రియునేక్ సౌకర్యం కల్పించాలని, ఉన్నత పాఠశాలలో తగినంత మంది ఉపాధ్యాయులను నియమించాలని కూడా కోరారు.

టీవీలో ఈరోజు

సా॥ 7 గం॥ కు వార్తా చదివేది. ఫిలిప్స్ డివిజన్ డాక్యుమెంటరీ, మహిళాకార్యక్రమం-'గువ్వనూదెక్కి' నాటకం మూడవ భాగం, సాంప్రదాయ సంగీతం, రాజలక్ష్మి తిరునాళాయిన పీఠి కచేరి, "ఆరోహ" హిందీ కార్యక్రమం.

ఇన్‌స్పెక్టర్ గరుడ

మాటలు : జోగ్
బొమ్మలు : బాపు, పాటిత్

"అయిస్‌క్రీమ్" కేసు :-

కరీంనగర్‌లో 144 వ సెక్షన్, అరెస్టులు

కరీంనగర్, అక్టోబరు 18:

కరీంనగర్ పట్టణంలో ఓ టీ మజూర్ యూనియన్ అధ్యక్షుని ఆధ్వర్యంలో కరీంనగర్ పాయింట్ తిరుగు కొన్ని ప్రాంతాలలో 144 వ సెక్షన్ ఉన్నా దీక్కరించి ఊరేగింపు జరిపారు. ఇందుకు పోలీసు బందోబస్తు పాతి మూర్కెట్ వద్ద ముందు పరుగా అధ్యక్షుని అరెస్టు చేసి 15 మంది కార్మికులను సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి సుదర్శన్‌రావ్ అరెస్టుచేశారు.

టీడీ యజమానులు రోజు 20 రోజులుగా టీడీ ఫ్యాక్టరీ (కర్మర్ టీడీ) యిచ్చిన పూర్తి మంది టీడీలను తెప్పించి తమ వ్యాపారాన్ని యథాధీగా కొనసాగిస్తున్నారు. ఇందువల్ల కరీంనగర్ కోల్పోయిన టీడీ కార్మికులు తమకు జరుగుచున్న అన్యాయాలను అధికారులదృష్టికి తీసుకొని రావడానికి ఊరేగింపు జరిపారు. (కిం)

నాటక రంగానికి కనకారావు సేవ: షష్టిపూర్తి సభలో కోన ప్రభృతుల ప్రశంస

హైదరాబాద్, అక్టోబర్ 18:

ప్రముఖ కళాకారుడు, రాష్ట్ర నాటక అకాడమీ ఉపాధ్యక్షుడు శ్రీ మంతర కనకారావు షష్టిపూర్తి ఉత్సవం సందర్భంగా రవీంద్ర భారతిలో శనివారం అభినందనసభ జరిగింది. నాటక అకాడమీ సంయుక్త కార్యదర్శి శ్రీమతి కనుకు రామారావు స్వాగతగీతం ఆలపించారు.

నాటక అకాడమీ అధ్యక్షురాలు శ్రీమతి జమున స్వాగతం చెబుతూ శ్రీ కృష్ణకారావు నాటక రంగానికి ఎంతో సేవ చేశారన్నారు. రాజకీయ, నాటక రంగాలకు విశిష్టసేవ చేశారని, కాని ఆయనకు రాజకీయంగా ఏ పదవీ రాకపోవడం విచారకరమని ఆమె అన్నారు. హోం మంత్రి శ్రీ కె. రోశయ్య ముఖ్య అతిథిగా విచ్చేశారు.

ఆర్థిక, సాంస్కృతికశాఖామంత్రి శ్రీ కోన ప్రభాకరరావు సభకు అధ్యక్షత వహించారు.

మంత్రులు శ్రీ ఐ. రామకృష్ణంరాజు, శ్రీ డి. మహిపాల్‌స్వామి, సంగీత నాటక అకాడమీ మాజీ అధ్యక్షుడు శ్రీ కె. వి. గోపాలస్వామి, ప్రముఖ రంగస్థల నటులు శ్రీ ఎ. ఆర్. కృష్ణ జ్యోతిచిత్ర సంపాదకుడు శ్రీ తుర్లపాటి కుటుంబరావు, నాటక అకాడమీ కార్యదర్శి శ్రీ బి. కృష్ణంరాజు మాట్లాడారు. శ్రీ రామకృష్ణంరాజు శ్రీ మంతర కనకారావుకు, ఆయన భార్య సుపేదోక్తంగా సత్కరించారు. శ్రీ మహిపాల్‌స్వామి ప్రత్యేక పంచిక ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ వృత్తి రంగస్థల కళాకారుల సమాఖ్య విజయవాడ శాఖ అధ్యక్షుడు శ్రీ ఎస్. లక్ష్మణరావు సన్మానపత్రం చదివారు. రవీంద్ర భారతి డైరెక్టరు శ్రీ ఎ. ఎస్. మూర్తి, ముఖ్యమంత్రి ప్రభృతులు పంపిన సందేశాలు చదివారు. గోదావరి జిల్లాకు కృష్ణా, పరంగిరి మొదలయిన జిల్లాలకు, జంటనగరాలకు చెందిన వివిధ నాటక సంఘాలవారు ఆయనకు పూలమాలలు వేసి సత్కరించారు.

శ్రీ కనకారావు ఇటు నాటక రంగానికి, అటు రాజకీయ రంగానికి చేసిన సేవలను వక్తలు ప్రశంసించారు. ఆయనకి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుని ప్రార్థించారు.

శ్రీ కనకరావు నాటక వ్యవస్థతో ముడివడిఉన్నమనిషి అని, కొండరికి షష్టిపూర్తి తర్వాత పదవులు వస్తాయని మంత్రి శ్రీ రామకృష్ణ రాజు అన్నారు. శ్రీ కనకారావుకు మంచిపేరు రావడానికి కారణం ఆయన భార్య శ్రీమతి లక్ష్మీపరమేశ్వరమ్మయే కారణమన్నారు.

సమాఖ్య సంగీత దర్శకుడు శ్రీ ఎస్. రాజేశ్వరరావు శ్రీ కనకారావును తండ్రిగా పేర్కొన్నారు. తమ చిన్ననాటి అనుభవాలను గుర్తు చేస్తూ, తాము 14 వ ఏట కృష్ణలీలలలో కృష్ణుడుగా వేసినప్పుడు, శ్రీ కనకారావు మెచ్చుతిన్న కృష్ణుడుగా వేషం వేశారన్నారు. ప్రయాగ సరిసీహాలు శ్రీ త్రాపి పంపిన సందేశాలను ఆయన చదివారు. శ్రీ ఎ ఆర్. కృష్ణ పనిగట్టుకొని కనకారావు మంచి మిత్రుడు. ప్రేమపాత్రుడు, సహృదయుడు అన్నారు.

శ్రీ కోన ప్రభాకరరావు మాట్లాడుతూ 42 లో శ్రీ కనకారావుకు అనారోగ్యం వల్ల గొంతు పోయిందనీ, ఆ సందర్భంలో వల్లభాచార్యులుగా ఆయన వేసిన వేషం కలిగించిందనీ, ఇది మంచి దనీ అయిందనీ అన్నారు.

తమకు జరిగిన సన్మానానికి శ్రీ కనకారావు సమాధానమిస్తూ తాము కీ॥ శే॥ అయ్యదేవర కాళేశ్వరరావు శిష్యులమని, ఏదో ఆశించి ఏకాశేవ చేశారు అని తమకు సలహా ఇచ్చారన్నారు. శ్రీ కాళేశ్వరరావు దా. పట్టాభి మొదలగు పెద్దలతో తమకుగల సంబంధాన్ని ఆయన వివరించారు. తమకు పదవులపై ఆశలేదన్నారు.

శ్రీ రోశయ్య ప్రసంగిస్తూ శ్రీ కనకారావు బహుముఖ ప్రజ్ఞాశాలి అని, సంగీత నాటక రంగాలలోనే కాక రాజకీయ రంగంలో కూడా ఎంతో ప్రత్యేక పని చేశారన్నారు. అనంతపురం ప్రముఖ రంగస్థల నటులు శ్రీ తిప్పారెడ్డి అంజనేయులు (శ్రీ కృష్ణ), కాయలు (దుర్యోధన),

ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆలేరు సమితి సమావేశం సర్పంచ్‌ల బహిష్కరణ

ఆలేరు, అక్టోబరు 18

గ్రామ సమస్యలను పరిష్కరించకపోవడం పట్ల నిరసనగా ఆలేరు సమితి సర్వసభ్య సమావేశాన్ని సర్పంచులు బహిష్కరించారు.

ఎన్నోసార్లు గ్రామంలో నీటి ఎద్దడి కరువు పరిస్థితి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదని అధ్యక్షురాలు ప్రభుత్వం తరఫున ఎవరైనా ఒక మంత్రి సమస్యలను పరిష్కరిస్తామని హామీఇస్తూ ప్రకటన చేసేవరకు తాము సమావేశాలకు హాజరు కాబోమని తాము తెలిపారు.

అనేక గ్రామాలలో బోరింగ్ బావులు లేవనీ, త్రాగడానికి నీరులేకఆయా గ్రామాల ప్రజలు మైళ్ళకొలది వెళ్ళాల్సి వస్తున్నదనీ, సర్పంచులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

కనీసం గ్రామ ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించలేని తాము సర్పంచ్ పదవులకు రాజీనామా చేయడం తప్ప గత్యంతరం లేదనీ, గ్రామీణ నీటి పారుదల శాఖ తమ గ్రామాల మంచినీటి సమస్యలను పట్టించుకోవడంలేదని వివిధ గ్రామ సర్పంచులు తెలిపారు. తమ సమితిలో కరువు నివారణ తాండవం చేస్తున్న కరువు నివారణ పథకాలు ఇంకా చేపట్టడం లేదని సర్పంచులు అన్నారు.

ఈ సమావేశానికి సర్పంచ్‌లకు ఆలేరు శాసన సభ్యుడు శ్రీ పోలియ్యకు మధ్యవర్తిత్వానికి జరిగింది. ఆలేరు సమితి అధ్యక్షుడు శ్రీ నరసింహారెడ్డి తమ విన్నపాలను పెట్టి దాడు.

మహిళ ఆత్మహత్య

నల్గొండకు 6 కిలోమీటర్ల దూరంలోని చెట్టిపని గ్రామానికి చెందిన శ్రీమతి అనందమ్మ (22) ఆత్మహత్య చేసుకొన్నది. అనారోగ్యంతో బాధపడుతున్నందున తట్టుకోలేక ఆమె ఎలకల మందుతిన్నట్లు తెలిసింది. నల్గొండ రూరల్ పోలీసులు కేసును నమోదు చేశారు. దర్యాప్తు చేస్తున్నారు.

తుంగతుర్తి లో మారణాయుధాలతో దాడి

నల్గొండజిల్లా నిర్మానూరు తాలూకా తుంగతుర్తి గ్రామానికి చెందిన మేరెడ్డి పెద్దయ్యపై సుమారు 12 మంది గొడ్డళ్ళు, కర్రలు, కత్తులతో దాడిజరిపి తీవ్రంగా గాయపరిచారు. గ్రామ తగాదాలు ఈ దాడికి కారణమని తెలుస్తున్నది. తీవ్రంగా గాయపడిన పెద్దయ్యను వాగాడ్డునసాగర్‌లోని కమలాప్రేమా ఆసుపత్రిలో చేర్పించారు. ఆల్వాల్ పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు జరుపుతున్నారు. (హి.స.)

రైళ్ళ రాక పోకలు

హైదరాబాద్ (బ్రాడ్‌గేజ్)

	పోక	రాక
గోల్కొండ ఎక్స్‌ప్రెస్	మ. 2—15	మ. 1—35
మద్రాస్ ఎక్స్‌ప్రెస్	మ. 3—55	ఉ. 8—30
కాకతీయ ఎక్స్‌ప్రెస్	సా. 5—15	ఉ. 9—45
రాయలసీమ ఎక్స్‌ప్రెస్	సా. 5—45	ఉ. 8—15
గోదావరి ఎక్స్‌ప్రెస్	రా. 7—05	ఉ. 7—15
విశాఖపట్నం (తిల్లీ) ఎక్స్‌ప్రెస్	రా. 8—55	ఉ. 6—15
బొంబాయి ఎక్స్‌ప్రెస్	రా. 9—05	ఉ. 5—40
నాగపూర్ పాసింజర్	ఉ. 6—20	రా. 11—55
రాయచూర్ పాసింజర్	ఉ. 6—55	ఉ. 10—45
నల్గొండ పాసింజర్	మ. 2—50	మ. 12—15
పూనె పాసింజర్	రా. 6—40	రా. 9—50
వర్గల్ సికింద్రాబాద్ పాసింజర్	రా. 10—05	ఉ. 9—30

సికింద్రాబాద్ (బ్రాడ్‌గేజ్)

ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్	ఉ. 6—00	మ. 2—10
కృష్ణా ఎక్స్‌ప్రెస్	ఉ. 6—20	రా. 9—45
కోయంబత్తూర్ ఎక్స్‌ప్రెస్	మ. 12—25	సా. 3—40
గోల్కొండ ఎక్స్‌ప్రెస్	మ. 2—50	మ. 1—00
మద్రాస్ ఎక్స్‌ప్రెస్	సా. 4—35	ఉ. 7—45
మీనాక్షి ఎక్స్‌ప్రెస్	సా. 4—30	ఉ. 11—45
కాకతీయ ఎక్స్‌ప్రెస్	సా. 5—50	ఉ. 9—00
గోదావరి ఎక్స్‌ప్రెస్	రా. 7—45	ఉ. 6—30
నరసాపూర్ ఎక్స్‌ప్రెస్	రా. 9—00	ఉ. 6—10
విశాఖపట్నం (తిల్లీ) ఎక్స్‌ప్రెస్	రా. 9—45	ఉ. 5—20
వర్గల్ సికింద్రాబాద్ పాసింజర్	ఉ. 10—30	రా. 7—50
శ్రీగంధరి షటిల్	ఉ. 6—20	సా. 5—05
నాగపూర్ పాసింజర్	ఉ. 7—25	రా. 10—40
నల్గొండ పాసింజర్	సా. 3—40	ఉ. 11—15

సికింద్రాబాద్ (మీటర్ గేజ్)

వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	సా. 3—05	ఉ. 9—40
అజంతా ఎక్స్‌ప్రెస్	సా. 6—50	ఉ. 11—35
అజీజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ (బ్రాంచ్)	రా. 8—45	ఉ. 4—30
బెజవాడ ఎక్స్‌ప్రెస్	రా. 9—20	ఉ. 5—20
ద్రోణాచలం పాసింజర్	ఉ. 5—50	రా. 8—50
మన్మాడ్ పాసింజర్	ఉ. 6—15	రా. 10—20
మహాబూబ్‌నగర్ పాసింజర్	ఉ. 8—40	సా. 6—15
కాజీపేట్ పాసింజర్	ఉ. 10—50	ఉ. 9—55
అజీజ్‌నగర్ పోస్ట్ పాసింజర్	మ. 3—20	మ. 2—45
మన్మాడ్ పోస్ట్ పాసింజర్	రా. 9—45	ఉ. 7—15

కాచిగూడ (మీటర్ గేజ్)

వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్	మ. 3—28	ఉ. 9—15
అజంతా ఎక్స్‌ప్రెస్	సా. 6—10	మ. 12—15
అజీజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ (బ్రాంచ్)	రా. 8—05	ఉ. 5—10
బెజవాడ ఎక్స్‌ప్రెస్	రా. 9—45	ఉ. 4—40
మన్మాడ్ పాసింజర్	ఉ. 5—30	రా. 11—05
ద్రోణాచలం పాసింజర్	ఉ. 6—09	రా. 8—15
మహాబూబ్‌నగర్ పాసింజర్	ఉ. 9—08	సా. 5—43
అజీజ్‌నగర్ పోస్ట్ పాసింజర్	మ. 2—40	మ. 3—35
కరీంనగర్ పాసింజర్	సా. 4—40	మ. 1—00
మన్మాడ్ పోస్ట్ పాసింజర్	రా. 8—55	ఉ. 8—00

ఆర్మీ ఎడుకేషనల్ కార్ప్స్‌నందు హవల్దార్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకం

సైనిక దళాలకు విద్యను బోధించుటకై గ్రూపు A మరియు గ్రూపు B నకు విడివిడిగా హవల్దార్ ఇన్‌స్ట్రక్టర్లు నియామకం చేయబడుదురు. ఎన్నికైన అభ్యర్థులు ఒక ఏడాది శిక్షణ మరియు సాంకేతిక శిక్షణ పొందుదురు.

నియామకం తేదీనాటికి వయస్సు	గ్రూపు A 17 నుండి 25 ఏండ్లు	గ్రూపు B 17 నుండి 23 ఏండ్లు
విద్యార్హతలు :	డెయిన్డ్ గ్రాడ్యుయేట్ లేదా ఎం.ఎ./ ఎం ఎస్‌సి.	హయర్ సెకండరీ లేదా తత్సమానమైనది. సైన్స్ & కామర్స్‌తో హయ్యర్ సెకండరీ ఉత్తీర్ణులైన వారికి ప్రాధాన్యత.

జీతం మరియు అలవెన్సులు:- శిక్షణ కాలంలో నెలకు సుమారు గూ. 410 శిక్షణ పూర్తయ్యాక గ్రూపు A నందు చేర్చబడినవారికి నెలకు సుమారు రూ. 710 మరియు గ్రూపు B నందు చేర్చబడినవారు నెలకు సుమారు గూ. 620 పొందగలరు. ఉచిత రేషన్, వైద్యసౌకర్యాలు ఉచితము, వసతి సౌకర్యం/యింటి అద్దె, కన్వెన్సెన్సీ ఎగ్రీలా కూడా రెగ్యులర్ ఆర్మీకు వలెనే ఇవ్వబడును.

ఎన్నిక:- మెడికలీ గా ఫిట్ అయిన గ్రూపు A మరి గ్రూపు B రెండు వర్గాల అభ్యర్థులకు తేది 10 జూన్ 1983 నాడు ZROs/ LROs/ AEC (డెయిరింగ్ కాలేజి లండ్ సెంటర్, పంచమర్హి వద్ద వివిధ ప్రాంతాల పరీక్ష (కొన్ని ప్రత్యేక విభాగాలు) యివ్వబడును. ప్రశ్నాపత్రాలు హయర్ సెకండరీ స్థాయిలో జనరల్ ఇంగ్లీష్, లెక్కలు, జనరల్ సైన్సులు, సోషియల్ సర్వీస్ మరియు హిందీ (జనరల్) లలోనుండి. జవాబులు ఇంగ్లీషు/హిందీ/ప్రాంతీయ భాషలలో వ్రాయవచ్చును. ఎన్నికైన అభ్యర్థులు ఎడుకేషనల్ ట్రేనింగ్ కాలేజ్ లండ్ సెంటర్, పంచమర్హి వద్ద ఆప్టిట్యూడ్ పరీక్ష మరియు యింటర్వ్యూకు పిలవబడుదురు తుది ఎన్నిక మరియు గ్రూపు అభ్యర్థియొక్క విద్యార్హతల మరియు ప్రతిభపై ఆధారపడి ఉండును. టీచింగ్ ఆప్టిట్యూడ్ టెస్టుకు పిలవబడు అభ్యర్థులకు రిక్రూటింగు ఆఫీసు నుండి పంచమర్హి వద్ద ప్రయాణ విమానాగా ఉచిత రైల్వే వారంట్ జారీ యబడును. తిరస్కరించబడిన అభ్యర్థులకు రిక్రూటింగు ఆఫీసు/సమీప రైల్వే స్టేషన్‌కు ఏది దగ్గరైతే అక్కడకు తిరుగు ప్రయాణపు రైల్వే వారంటు జారీచేయబడును. టీచింగ్ ఆప్టిట్యూట్ టెస్టుకు వచ్చు అభ్యర్థులకు పంచమర్హి వద్ద ఇచిత భోజనం మరియు నివాస వసతి ఏర్పాటు చేయబడును. టి.ఎ/ డి.ఎ. అనుమతింపబడదు.

నియామక నిబంధనలు:- 20 సం. కలర్ పరీక్ష మరియు 3 ఏండ్ల రిజర్వులోను, లేదా 46 ఏండ్ల వయస్సు వచ్చువరకును ఏది ముందైతే అవిధంగా నియామకం జరుగును.

ఇతర వివరములకై అభ్యర్థులు సమీపంలో గల రిక్రూటింగ్ ఆఫీసును సంప్రదించవలెను. davp 682(149)/82

PRESS MACHINERY FOR SALE

The following Press Machinery are ready for sale. Those intersted may contact immediatly at the address given below.

I. MONO SUPER CASTER : Imported New from MONOTYPE CORPORATION, LONDON, in 1968 - 69 installed in October 1969

Sparingly Used : In excellent Working Condition

ACCESSORIES :

i. 14 Pt. Mould
ii. 16 Pt. Mould and Matrices Set
iii. 18 Pt. Display Mould
iv. 24 Pt. Display Mould
v. 48 Pt. Quotation Mould
vi. 8 Pt., 10 Pt., and 12 Pt. Space and Quads Mould
vii. 2 Pt. to 3 Pt. Lead & Rnle Attachment Mould. and
viii. 6 Pt. to 12 Pt. Inter Changeable one Mould with required Pump Bodies and Nozzles.

II. i. Two Monotype Casters
ii. Two Monotype Key Boards Imported New from MONOTYPE CORPORATION, LONDON in 1960-61 installed in March, 1961.

III. i. One Pair Key Buttons Banks, TELUGU NEW
ii. One Pair Key Bar Frames TELUGU NEW
iii. One Stop Bar Case — NEW
iv. One Fixture NEW - SC 56 ACACK

ANDHRA PATRIKA
VIJAYAWADA . 520 003.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

టెండరు నోటీసు

No. POCII/ADV/3/82-83

ఈ క్రింద గల అయిటములను పరస్పరా చేయుటకై తయారుదారులు లేదా అధికార పంపిణీదారులనుండి సీలు వేసిన టెండర్లు వర్సేజ్ ఆఫీసర్ (కంట్రాక్టు)-II, ఏ. పి. ఎస్. ఆర్. టి. సి., ముషీరాబాద్, హైదరాబాద్—500020 వారికి చేరునట్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	వివరణ	యూనిట్	సుమారు పరిమాణం	ధరావతు సొమ్ము	ముగింపు తేదీ
1)	వైట్ ఆడిల్ క్లాత్	మీటర్లు	70000	2500	16.11.82
2)	టైర్లు రికేపింగ్‌చేయుట.	నెంబర్లు	10000	5000	17.11.82
3)	క్లేటన్ రైట్ రబ్బర్. [Clayton Wright Rubber]	కిలోలు	100000	3500	18.11.82
4)	3 గేజిలో ఎంఎస్ ట్యూబింగ్	మీటర్లు	188000	5000	19.11.82
5)	ఎ) షట్టర్ క్లిప్పులు L.H.	నెంబర్లు	48000	1500	20.11.82
	బి) షట్టర్ క్లిప్పులు R.H.	,,	48000		
6)	కండక్టర్లకు బాక్సులు	నెంబర్లు	8000	2500	22.11.82
7)	డ్రిల్ ట్విస్ట్స్ — వివిధ సైజులలో	,,	70000	2000	23.11.82
8)	వివిధ సైజుల్లో హ్యాండ్ రబ్బర్.	మీటర్లు	50000	2500	24.11.82
9)	8 ఎంఎం మరియు 9 ఎంఎం మందములలో వివిధ సైజులలో IS 303/1975 (ఇప్పటి వరకు మార్చిన విధంగా) నకు సైజు 5 సైజు WWR గ్రేడ్.	నెంబర్లు	92500	5000	25.11.82

టెండరు షెడ్యూళ్లను వర్సేజీ ఆఫీసర్ (కాంట్రాక్టు)-II నుండి ఒక్కొక్క అయిటం టెండరునకు రోక్కంగా రు. 10-45 లను లేదా మనియార్డర్ ద్వారా మాత్రం రు. 15 లను చెల్లించి పొందవచ్చును. (పోస్టల్ ఆర్డర్లు అంగీకరించబడవు) తపాలా రవాణాలో టెండరు షెడ్యూళ్ళు పోయినను లేదా ఆలస్యమైనను ఈ కార్పొరేషన్ బాధ్యత వహించదు. టెండరు డాక్యుమెంటు తేది 29-10-1982 నుండి అమ్మకమునకు లభించును.

టెండరుదారులు పైన చెప్పిన ధరావత్తు సొమ్మును రోక్కంగానగాని లేదా చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, ఏ.పి.ఎస్.ఆర్.టి.సి., ముషీరాబాద్, హైదరాబాద్—500020 వారికి చెల్లించబడులాగున డిమాండు డ్రాఫ్టు ద్వారా చెల్లించవలెను. (బ్యాంకు గ్యారంటీ / చెక్కులు/ పే ఆర్డర్లు/ ఇతర రూపాలలో చెల్లింపులు అంగీకరించబడవు). దీనిని ప్రతి టెండరుతోపాటు పంపవలెను. లేనిచో టెండరు వదలి వేయబడును.

టెండర్లు తెరువబడుటకు ఒక రోజు ముందుగా మ. 2 గంటలకు టెండర్లు అమ్మకం ముగించబడును. పైన తెలిపిన తేదీలలో మ. 2—30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండర్లు తెరువబడు సమయంలో టెండరుదారులు లేదా వారి అధికార ప్రతినిధులు హాజరు కావచ్చును. గడువు తేదీ మరియు సమయం దాటి చేరిన టెండర్లు కార్పొరేషన్ యొక్క ఫారములందు దాఖలు పర్చనివి మరియు ధరావత్తు డిపాజిట్‌లో లేని టెండర్లు వెంటనే తిరస్కరించబడును. ఏ కారణం తెలియజేయకనే ఈ టెండరు నోటీసునందు గల ఏదేని అయిటమును లేదా అయిటములను తీసివేయుటకు మరియు తెలియపర్చిన పరిమాణమును పెంచుటకు లేదా తగ్గించుటకు ఈ కార్పొరేషన్ అధికారము కలిగి యున్నది.

(సం) యల్. శాంతారాం
చీఫ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్.

దక్షిణ మధ్య రైల్వే

నోటీసు నెం. 7/1982-83

అన్‌కనెక్టెడ్ గూడ్స్ & పార్సిల్ ఆఫీసు, సికింద్రాబాదు వద్ద వున్న క్లెయిమ్ చేయని, వివరికి చెందిన మరియు పోయిన వస్తువుల పామ్రగి భారత రాష్ట్రపతి తిరువుల 1982 నవంబరు 9 మరియు 10 వ తేదీలలో ఉ. 10—30 గంటలకు బహిరంగ వేలములో అమ్మబడును. అనివార్యమైన పక్షంలో ఈ వేలం మరొక రోజు పొడిగించబడును. ఈ వస్తువులు దొక్క జాబితా అన్‌కనెక్టెడ్ గూడ్స్ & పార్సిల్ ఆఫీసు, సికింద్రాబాదు వద్ద నోటీసు బోర్డు నందు ప్రదర్శింపబడును. వివరాలను కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ / యు బి పి వో / సికింద్రాబాదు వద్ద పొందవచ్చును.

(2) వాణిజ్య మరియు పారిశ్రామిక మరియు మెర్కంటైల్ వర్గాలకు చెందిన ఈ క్రింది అయిటములు మిషినరీ విడి భాగాలు, మోటారు భాగాలు, ఎలెక్ట్రికల్ సామగ్రి, ఇనుప సామగ్రి, ఎరువులు (లైసెన్స్‌దారులకు మాత్రం) వస్త్రాలు మరియు యితర జనరల్ మరియు ప్రజలకు ఆసక్తి గల స్టోర్సు వస్తువులు మరియు పోయిన వస్తువులు వున్నవి.

(3) ఒక మొత్తంలో గల సామగ్రి విషయంలో వేలం పాటని సీలు వేసిన కవరులో (బిడ్డరులో లేదుగు) కూడా అంగీకరించబడును.

(4) వేలం పాటలు (Action Bids) గల కవర్లు చీఫ్ క్లెయిమ్స్ ఆఫీసర్, సౌత్ సెంట్రల్ రైల్వే, సికింద్రాబాదు - 500371 వారి చిరునామా వ్రాసి, తేది 8-11-1982 నాడు మ. 12 గంటలకు చేరునట్లు పంపవలెను. కవరుమీద "Auction Bids" అని స్పష్టంగా వ్రాయవలెను.

(5) వేలం లాటు వారిగా "ఉన్నది వున్నట్లే ఉన్న చోటునే" అను పద్ధతి మీద నిర్వహించబడును. సైజు, నాణ్యత, బరువు, వివరణ మరియు ఆ విధమైనటువంటి విషయాలపై గ్యారంటీ యివ్వబడదు.

(6) అమ్మకం సామగ్రి మీద తెలిపిన అన్ని పరిణామాలు అవి బరువైనవనూ, కొలతైనవనూ, లేదా సంఖ్య యైనవనూ సుమారుగా మాత్రమే యివ్వబడింది. అయితే ఒక లాటు క్రింద చేర్చిన మొత్తం పరిమాణమును పాట మొత్తం చెల్లించి తీసుకొని పోవలెను.

(7) వేలమునకు ఉద్దేశించిన వస్తువుల పరిమాణాన్ని వివరణకు, నాణ్యతకు, లేదా పరిమాణమునకు సంబంధించి ఎటువంటి బాధ్యత వహించదు. మరియు ఏ కారణము చూపకనే వేలమునుండి ఏదైనా సామగ్రిని ఉపసంహరించుటకు మరియు వేలము చేసిన అయిటములనుండి తీసికొనిపోకుండా ఆపుటకు అధికారం రిజర్వు చేసికొనివున్నది. ఏ కారణము తెలియజేయకనే ఏదైనా లేదా అన్ని లాటులను అమ్మకం నుండి ఉపసంహరించుటకు రైల్వే అధికారము రిజర్వు చేసికొనియున్నది.

(8) పాటను అంగీకరించు అధికారం వేలం నిర్వహించు ఆఫీసర్ ఇన్‌చార్జికి వుంది. వీరి నిర్ణయం ఖరారైన

ప్రభుత్వోద్యోగుల సంఘానికి సమగ్రత సేకరణకై ప్రయత్నాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 18

కేంద్ర మంత్రులను, రాష్ట్ర మంత్రులను, ప్రభుత్వ విధానాలను దుయ్యబడుతూ ఇటీవల ఒక ప్రకటన చేసి సంచలనం సృష్టించిన ఐ.ఎ.ఎస్. అధికారి శ్రీ ఎ. వి. ఎస్. రెడ్డి గౌరవాధ్యక్షులుగా ఏర్పడిన అఖిల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (అపోసిషేషన్ ఫ్ ఆల్ గవర్నమెంట్ ఎంప్లాయీస్)ను ఉద్యోగుల ముద్దతు సంపాదించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ సంఘానికి కన్వీనర్ శ్రీ జి. వి. జి. కృష్ణంరాజు పేరిట నగరంలో కరపత్రాలు కూడా వెలువడ్డాయి. ఈ కరపత్రంలోనే శ్రీ ఎ. వి. ఎస్. రెడ్డి వ్యక్తులను గతంలో కలుసుకున్న సందర్భాలను కూడా కొద్దిగా వివరించి ప్రచురించారు.

శ్రీ రెడ్డిచేసిన వ్యతిరేక ప్రకటనను తమ తమ జనరల్ బాడీ సమావేశాలలో ఉద్యోగులు ఖండించి, తమ సంఘం డాయింట్ కన్వీనర్ శ్రీ విజయరాయుడు (కృష్ణా గూడూరు) సమావేశపరచినట్లుగా శ్రీ కృష్ణంరాజు యీ ప్రకటనలో కనిపించిన ఉద్యోగసంఘాలకు విజ్ఞప్తి చేశారు.

ఈ విషయమై కేంద్ర ఉద్యోగ సంఘాలు యూనియన్ల ప్రతినిధులతో హైదరాబాదులో త్వరలో ఒక సమావేశం ఏర్పాటుచేయనున్నారు.

ప్రభుత్వ విధానాలు అంటూ చేయడంలో ఉద్యోగులకు కలిగిన ధాతలను వేర్వేరుగా, విర్మొహమాటంగా వ్యక్తం చేసే హక్కు ఉద్యోగులకు వుండాలని, దానికొసమే ఈ అపోసిషేషన్ ఏర్పాటు చేశామని కరపత్రంలో పేర్కొన్నారు. ఈ సంఘం ఏ ఇతర సంఘానికీ వ్యతిరేకం కాదని, పైగా అన్ని సంఘాల సహకారం అర్థిస్తుందని స్పష్టం చేశారు.

ఉద్యోగులకు సమ్మె కిగా, ప్రభుత్వ ఎక్కడనీ తమ అభిప్రాయం తెలియపర్చడానికే గత మే 1న శ్రీ రెడ్డి గౌరవాధ్యక్షత అలెండర్ మొదలుకొని ఐ.ఎ.ఎస్. అధికారి వరకు ప్రాతిపదికన సంఘాన్ని స్థాపించామని శ్రీ కృష్ణంరాజు చెప్పారు.

ఇలా ఉండగా, శ్రీ రెడ్డి చేసిన వ్యతిరేక ప్రకటనపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. రామన్ అడిగిన సంజాయిషీ నోటీసుకు శ్రీ రెడ్డి ఇంకా సమాధానం ఇవ్వలేదని విశ్వసనీయంగా తెలియవస్తోంది. ఇదిలావుండగా శ్రీ రెడ్డి నెల రోజుల పిలుపు మీద కడప జిల్లాలో తమ స్వగ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. అక్కడే ఆయన ప్రధాన కార్యదర్శి నోటీసుకు జాగ్రత్తగా సమాధానం రాసుతున్నారని తెలిసింది.

ప్రభుత్వం తన సంజాయిషీలో కృష్ణ పద్మ ఎపిలో ఐ.ఎ.ఎస్‌కు రాజీనామా చేయడానికి శ్రీ రెడ్డి సిద్ధంగా, వున్నట్లు తెలిపింది. శ్రీ రెడ్డి అలా చేసినపక్షంలో పదవీ కాలపరిమితి ఎన్నికలలో ఆయన పోటీ చేయవచ్చని భావిస్తున్నారు.

రాష్ట్ర పోలీసు బలాలక్రింద ఏటా రు. 75 కోట్లు ఖర్చు: రోశయ్య

అనంతపురం, అక్టోబరు 18:

పోలీసుబలాలక్రింద రాష్ట్రప్రభుత్వం ఏటా రు. 75 కోట్లు ఖర్చుచేస్తోందని హోంమంత్రి శ్రీ కే. రోశయ్య అన్నారు. అనంతపూర్ మున్సిపల్ చైర్మన్ కొప్పిలర్ధ తమగొంతార్థం ఇటీవల ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు.

తమ ప్రసంగం కొనసాగిస్తూ రాష్ట్రంలో ప్రతి 13000 జనాభాకు ఒక కానిస్టేబుల్ని నియమిస్తున్నారని అయితే ఇతర రాష్ట్రాలలో 7.8వేల జనాభాకు ఒక కానిస్టేబుల్ని నియమిస్తున్నారని శ్రీ రోశయ్య వివరించారు. రాష్ట్రంలో జనాభా పెరిగినప్పట్టికీ శాంతి భద్రతల పరిరక్షణకు, రోడ్లపై రాకపోకలు క్రమబద్ధం చేయడానికి పోలీసుబలాన్ని బాగా పెంచాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అయితే రాష్ట్రప్రభుత్వానికి నిధులు పరిమితంగా ఉండటాన్ని ఆయన గుర్తు చేశారు.

రాష్ట్రం ప్రస్తుతం తీవ్రదుర్భిక్షాన్ని ఎదుర్కోబోతోందని మన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన సెంటు వెరాయలసీమంతా వర్షాటించికడుపునిర్వీతి తెలుసుకున్నారని అక్కడి కక్కడ అధికారులను సహాయచర్యలు తీసుకొమని ఆదేశించారని అన్నారు. ఈ పరిస్థితి గురించి ప్రధాని శ్రీమతిఇందిరా గాంధీకి కూడా వివరించబడిందని నేడో రేపో కేంద్ర బృందం వచ్చి పరిస్థితిని అంచనా వెయగలదని చెప్పారు.

కలక్టరు, పోలీసుసూపరింటెండెంటులతో సంప్రదించి అనంతపురంలో పోలీసు బలాన్ని పెంచే విషయం మూడవ పోలీసు స్టేషన్ ఏర్పాటుచేసే విషయం ఆలోచిస్తామన్నారు.

సభలో కొప్పిలర్లంతామంత్రికి పూలదండలు వేసి గౌరవించారు. చైర్మన్ శ్రీ ఎ. నారాయణ మంత్రికి విజ్ఞాపన పత్రం సమర్పించారు.

బారత్‌తో నిర్యుద్ధ సందికి పాకిస్తాన్ కృషి: పెకింగ్‌లో జనరల్ జియా ప్రచారం

పీకింగ్, అక్టోబరు 18:

భారత్-పాకిస్తాన్ మధ్య నిరామాలమైన సంబంధాల కోసం నిర్యుద్ధసంధి కుదుర్చుకునేందుకు తమ దేశం సర్వప్రయత్నం చేస్తుందని పాక్ అధ్యక్షుడు శ్రీ జియా ఉల్ హక్ చెప్పారు.

చైనా ప్రధాని శ్రీ రూపో జియాంగ్ ఆదివారం రాత్రి తన గౌరవార్థం చేసిన విందులో ప్రసంగిస్తూ పరస్పర విశ్వాసం పెంపొందించుకునేందుకు భారత దేశానికి నిర్యుద్ధ సంధిని పాకిస్తాన్ ప్రతిపాదించిందని, ఉభయ దేశాల సంబంధాల మెరుగుదలకు, ప్రాంతీయ సుస్థిరత, శాంతి పటిష్ట పరిచేందుకు ఈ సంధి కుదుర్చుకొనేందుకు కృషి చేస్తున్నామని ఆయన అన్నారు.

దక్షిణ ఆసియాలో ప్రాంతీయ సహకార ప్రణాళికకు పాకిస్తాన్ మద్దతును జనరల్ జియా ప్రకటించారు.

చైనా-పాకిస్తాన్ మైత్రి ప్రశస్తమైనదనీ, ఇది అన్ని పరీక్షలకు తట్టుకుని నిలబడిందని ఆయన అన్నారు. ఈ స్నేహం ఏ దేశానికీ వ్యతిరేకంగా ఉద్దేశించింది కాదని ఆయన చెప్పారు. మారిన అంతర్జాతీయ వ్యవస్థ కోసం పద్ధతిమానదేశాలు సాగిస్తున్న పోరాటానికి ఇలాంటి స్నేహం బలం చేకూరుస్తుందని కూడా జనరల్ జియా అన్నారు.

చైనా ప్రధాని శ్రీ రూపో తన ప్రసంగంలో స్వాతంత్ర్య పరిరక్షణకు, ఏదేశీ జోక్యానికి వ్యతిరేకంగా పాకిస్తాన్ జరిపే పోరాటాన్ని చైనా ఎప్పుడూ సమర్థిస్తూనే వుంటుందని అన్నారు.

స్వతంత్ర, వివిధ విదేశాంగ విధానం అవలంబిస్తున్నందుకు శ్రీ రూపో పాకిస్తాన్‌ను ప్రశంసించారు. ఆఫ్ఘనిస్తాన్ గురించి ప్రస్తావించి, ఒక అగ్రరాజ్యం దురాక్రమణవల్లనే యీ సమస్య ఏర్పడిందని, ఆ రాజ్యం తన సేనలన్నీ ఉపసంహరించుకోవడమే సరైన పరిష్కారమార్గమని శ్రీ రూపో అన్నారు.

పాకిస్తాన్‌లో ఇతర దేశాల్లో ఉన్న ఆఫ్ఘన్ శరణార్థులకు స్వదేశం తిరిగి వెళ్లడానికి తగిన పరిస్థితులు ఆఫ్ఘనిస్తాన్‌లో కల్పించబడాలని, ఇదే ఈ సమస్యకు పరిష్కారమని జనరల్ జియా తమ ప్రసంగంలో చెప్పారు.

సమితులకు హెచ్చు అధికారాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 18:

పంచాయతీ సమితులకు ఎక్కువ అధికారాలు రాష్ట్రాలు ఇచ్చేందుకు వీలుగా ఒక నమూనా బిల్లును కేంద్రం తయారు చేసింది.

ఇటీవల రాష్ట్రాల పంచాయతీ శాఖల కార్యదర్శుల సమావేశంలో జరిగిన చర్చల దృష్ట్యా ఆ బిల్లును ఇప్పుడు మరోసారి పరిశీలిస్తున్నారని వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖల సహాయమంత్రి శ్రీ బాలేశ్వర్‌రామ్ లోక్‌సభలో వచ్చిన ప్రశ్నలకు సమాధానంగా తెలియచేశారు.

సమితులలో ప్రజలకు ఎక్కువ ప్రాతినిధ్యం, ప్రభుత్వజోక్యం చాలా తక్కువగా ఉండాలని కేంద్రం కోరుకుంటోందని శ్రీ కుంభారామ్ అర్జునకు శ్రీ బాలేశ్వర్‌రామ్ తెలియచేశారు. అయితే అకౌంట్లు వ్రాయడానికి వాటిని పరిగణించాడానికి అధికారులు ఉండాలని, అసలు అధికార జోక్యం ఉండకుండా చేయడం సాధ్యంకాదని ఆయన చెప్పారు.

మహారాష్ట్రలో పంచాయతీ సమితులు బాగానడిచేస్తున్నాయని, ఇతర రాష్ట్రాలు కూడా ఈ పద్ధతులను ఆ విధంగా బలపరిచాలని అన్నారు. అన్ని రాష్ట్రాలలోనూ గ్రామస్థాయిలో పంచాయతీ పద్ధతి పని చేస్తోందన్నారు.

షెడ్యూలు కులాలు, జాతులవారికి రిజర్వేషన్ కల్పించే విషయమై పరిశీలించి ఐదుతోందని, ఆలోక్ మెహతా సంఘం సిఫార్సుల ప్రాతిపదికగా ఈ బిల్లు తయారయిందని ఆయన వివరించారు.

ప్రతిపక్షాలతో ఎన్నికల అవగాహన: బి.జె.పి. సంసిద్ధత

నాగపూర్, అక్టోబరు 18:

రామన్న అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్(ఐ)తో పోటీచేసేందుకు ఇతర ప్రతిపక్షాలతో భారతీయ జనతా పార్టీ ఎన్నికల అవగాహన, సీట్ల సర్దుబాటు జరుగుతుందని ఆశిస్తున్నట్లు బి. జె. పి. జాతీయుడు శ్రీ జె. పి. మాథుర్ (ఎం. పి.) అన్నారు.

ఇం. కాం. తో సమైక్యంగా పోరాడటానికి ప్రతిపక్షాలు అంగీకరిస్తే తమ పార్టీ కొన్ని సీట్లకు పోటీ విరమించడానికి సిద్ధమేనని ఆయన అన్నారు.

ఎం.సి.హెచ్. ఎన్నికలు వాయిదా విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 18:

హైదరాబాదు నగరపాలక సంస్థకు ఎన్నికలు జరిపితే ప్రతిపక్షాలు పాలక సంస్థను కైవసం చేసుకొంటాయనే భయంతో ఇందిరా కాంగ్రెస్ నగర పాలక సంస్థకు ఎన్నికలు జరపలేక పోతోందని భారతీయ జనతా పార్టీ నగర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బద్దం బాల్‌రెడ్డి విమర్శించారు.

1970 లో నగరపాలక సంస్థ పాలక వర్గాన్ని రద్దు చేసిన ప్రభుత్వం ఎన్నికలు జరపకుండా అధికార పార్టీలో వారిని అధ్యక్షులుగా, సభ్యులుగా నియమిస్తూ కొత్త బోర్డులను వేస్తూ, నగర పాలకసంస్థన్ని కేవలం పన్నుల వసూలుకు మాత్రమే ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు.

పురపాలక శాఖ మంత్రిగా ఉండగా శ్రీపతి పరోజీవీ పుల్లారెడ్డి ఎన్నికలు జరపలేకపోయి ఇప్పుడు ఆరోగ్య శాఖను చేపట్టాక ఎన్నికలు జరిపిస్తామనడం హాస్యాస్పదంగా ఉన్నదని ఆయన అన్నారు.

నగరపాలక సంఘంలో ఉన్నతాధికార్ల సంఖ్య పెరిగినా మురుగు పాడుదల, మంచినీరు వంటి సౌకర్యాల పరిస్థితి దిగజారినిందనీ, 1970 నుండి 10 మంది ప్రత్యేక అధికారులను మార్చడంవల్ల కూడా అభివృద్ధి కార్యక్రమాలు నిలుచుపడుతున్నాయని ఆయన అన్నారు.

నగరంలో మురుగు పారుదల అభివృద్ధికి ప్రపంచ బాంకు రు. 60 కోట్ల రుణం మంజూరు చేసినప్పటికీ మురుగు నీటి పారుదల బోర్డు, నగర పాలక సంఘానికి మధ్య తగాదాలు రావడంలో గత ఆరు నెలలుగా ఏ పనీ జరగడం లేదని ఆయన చెప్పారు.

ఇది ఇలా ఉండగా మలక్‌పేట ప్రాంతంలో మురుగుపారుదల కోసం, మంచినీటి సరఫరాకు గొట్టాలు వేయాలని కోరుతూ మలక్‌పేట నియోజకవర్గం బి. జె. పి. అధ్యక్షుడు శ్రీ జి. ఎల్. కరుణాకర్ సోమవారం మండి నిరవధిక నిరాహారదీక్ష చేపట్టబోతున్నట్లు భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షుడు శ్రీ ఎస్. ఇంద్రసేనరెడ్డి తెలియచేశారు.

ఇప్పటికీ పక్కా రోడ్లు లేని 4 లక్షల గ్రామాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 18:

దేశంలో ఇప్పటికీ నాలుగు లక్షలకు పైగా గ్రామాలకు పక్కా రోడ్లు లేవని వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి శ్రీ బాలేశ్వర్ రామ్ లోక్‌సభలో చెప్పారు.

అక్కడ కేరళ రాష్ట్రంలో, రెండు కేంద్రపాలిత ప్రాంతాలు-ఢిల్లీ, చండీగఢ్‌లలో మాత్రం అన్ని గ్రామాలకు పక్కా రోడ్లు వున్నాయని శ్రీ సూరజ్ భాను శ్రీ ఎ. టి. అజ్ వేయి అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలిపారు.

మెదుకూరులో పాడిపరిశ్రమ శిక్షణ కేంద్రం

హైదరాబాదు, అక్టోబర్ 18:

కడపజిల్లా మైదుకూరులో పాడి పరిశ్రమ శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టరు శ్రీ నారాయణ ప్రారంభించారు. పాలసేకరణలో 20 పెయిడ్ పెడ్రేటరీలకు 60రోజులపాటు ఇక్కడ శిక్షణ ఇస్తారు. డైరీ డెవలప్‌మెంటు డిప్యూటీ డైరెక్టరు శ్రీ కె. వి. సూర్యనారాయణ పండన సమర్పణ చేశారు.

పేరు అక్రమరవాణా: లారీ పట్టివేత

కొత్తగూడెం, అక్టోబరు 18

రు 15 వేలు విలువచేసే పేకు కలపను దొంగతనంగా రవాణా చేస్తున్న ఒక లారీని ఫారెస్టు రేంజి అధికారి శ్రీ వై. వి. సుబ్రహ్మణ్యం తమ సిబ్బంది సహాయంతో కొత్తగూడెం శివార్లలో పట్టుకున్నారు.

అయితే లారీ డ్రైవరు, క్లీనరు లారీని వదిలేసి పారిపోయారు.

సభలు - సమావేశాలు

హిందూ ధర్మ రక్షణ సంస్థ ఆధ్వర్యాన సా॥ 5 30 గం॥కు బాలాజీ భవన్‌లో ధార్మికోపన్యాసం జరుగుతుంది.

* * *

శ్రీ విద్యా సేవా సమితి ఆధ్వర్యాన జరుగుతున్న శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అశోక్‌నగర్‌లోని శ్రీ సత్యనారాయణస్వామి ఆలయంలో సా॥ 6 గం॥కు శ్రీ ఉత్సవ సత్యనారాయణ భాగ్యులు ధార్మికోపన్యాసం చేస్తారు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, అక్టోబరు 18:

హైదరాబాద్ మార్కెట్‌లో ధరలు ఈవిధంగా వున్నాయి:

బియ్యం:	
మహారి పాతవి	రు. 320.00
సొందారు పాతవి	రు. 315.00
హంస పాతవి	రు. 250.00
హంస కొత్తవి	రు. 245.00
జొన్నలు తెల్లవి	రు. 220.00
పచ్చవి	రు 150.00
మొక్క జొన్న లోకలి	రు. 135.00
రాగులు	రు. 115.00
సజ్జలు	రు. 120.00
శనగలు	రు. 275.00
పెసలు	రు. 270.00
పలవలు	రు. 200.00
గోధుమలు ఐస్వీ	రు. 300.00
కందులు	రు. ———
వేరుసెనగ(క్రొత్త)	రు. 220.00
ఆముదాలు	రు 320.00
నువ్వులు	రు. 650.00
మిర్చి మేలిరకం	రు. 920.00
దొడ్డకి	రు. 725.00
పసుపు కొమ్ములు	
పొడుగువి	రు. 400.00
బొట్టివి.	రు. 550.00
ఉల్లిపాయలు	రు. 85.00
ధనియాలు	రు. 550.00
చింతపండు	రు. 810.00
బెల్లం	
ఆనకావల్లి రకం	రు. 260.00
విజయవాడ రకం	రు. 150.00
10 కిలోల బారుగాయల ధరలు:	
పట్టిమండి.	
బంగాళాదుంపలు	రు. 18.00
టమాటోలు	రు. 14.00
వంకాయలు	రు. 16.00
పచ్చిమిర్చి	రు. 9.00
హిస్సార్‌గంజి—	
బంగాళాదుంపలు	రు. 15.00
టమాటోలు	రు. 14.00
బెండకాయలు	రు. 15.00
వంకాయలు	రు. 8.00
పచ్చిమిర్చి	రు. 20.00
మీరాలం మండి:	
బంగాళాదుంపలు	రు. 15.00
టమాటోలు	రు. 20.00
బెండకాయలు	రు. 15.00
వంకాయలు	రు. 20.00
పచ్చిమిర్చి	రు. 10.00
బళ్ళమార్కెట్‌లో ధరలు:	
పచ్చఅరటిపళ్ళ గెల	రు. 27.00
మోసంబి 100	రు. 50.00
ఆపిల్ 100	
రాయల్ డెలిషియస్	రు. 218.00
రాయల్ సిమ్లా	రు. 120.00
దాడిమ రెడ్ అనార్ షాహి	రు. 5.00
గోల్డెన్ సిమ్లా	రు. 65.00

అడవులపట్ల రాష్ట్రాల నిర్లక్ష్యం: ప్రధాని విమర్శ

న్యూఢిల్లీ, అక్టోబరు 18:

అడవులనుంచి రాష్ట్రాలకు మంచి ఆదాయంవస్తోంది. కాని అడవుల పెంపకానికి తగినంత మొత్తాన్ని ఆయా ఖర్చు చేయడంలేదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ అన్నారు.

అడవుల పెంపకానికి పరిస్థితులు కేటాయించాలని కేంద్ర పర్యావరణ మంత్రి శ్రీ రావు బీరేంద్ర సింగ్ చేసిన అభ్యర్థనను ప్రస్తావించి, మన ఆర్థిక పరిస్థితి అంత బాగాలేదని అన్నారు. అయితే మంచి ఆదాయాన్ని సమకూర్చి పెట్టే అడవుల పెంపకం కేవలం రాష్ట్రాల జాగ్రత్తపరిశీలన్న ఆయన సూచనను ఆమె బలపరచారు.

అడవుల పెంపకం కార్యక్రమాన్ని ఏవిధంగా కాయేడు పరిశీలించమని ప్రణాళికాసంఘాన్ని శ్రీమతి గాంధీ కోరిందని, అందువల్ల అడవుల పరిరక్షణలోను, ప్రమాణంలోను మార్పు రాగలదని ఆశిస్తున్నామని చెప్పారు.

అడవుల పెంపకం విషయంలో గిరిజనుల జీవనవిధానం దెబ్బతినకుండా చూసుకోవాలన్నారు. వారి అవసరాలను పూర్తిగా తీర్చవలసి ఉంటుందని అన్నారు.

మొక్కలు నాటడం, పెంచడంలో పూనాలో చేపట్టిన కృషిని మనం గ్రహించి నేర్చుకోవాలన్నారు. 1981 లో నాడు ఏడాదికీరం నాటి పెంచిన మొక్కల ఫోటోలు తీసి పంపారని. అవి బాగా పెరిగాయని ఆమె అన్నారు. ఈపిల్లల కృషి మనకు ఆదర్శం కావాలన్నారు.

3.5 లక్షల హెక్టార్ల అటవీభూములు దురాక్రమణలో ఉన్నాయని, ఈ పరిస్థితి ఇలానే కొనసాగరాదన్నారు.

కొండ చెరియల్లోను, చెరువుల్లోను కట్టెలు సరకడాన్ని నిషేధించాలని ప్రధాని శ్రీమతి గాంధీ సూచించారు. ప్రకృతి పెపరీక్షలు నివారించేందుకు ఇది అవసరమన్నారు.

ప్రతి రాష్ట్రం తన అటవీ సంపదను విస్తారంగా పరిశీలించి ఎక్కడెక్కడ చెట్లు సరకడం నిషేధించాలో గుర్తించాలని రాష్ట్రాల అటవీశాఖ మంత్రుల సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆమె అన్నారు. గ్రామీణ విద్యుదీకరణపథకం ఏర్పడినప్పటి నుంచి 54000 పథకాలకు గాను 1700 కోట్లు మంజూరు చేయడం సంతోషదాయకమని ఆయన చెప్పారు.

భారతదేశం గ్రామీణ విద్యుదీకరణకు ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. మొదటి పంచవర్ష ప్రణాళికలో ఇందుకు కేవలం ఎనిమిదికోట్లు కేటాయించగా, ఆరవ ప్రణాళికలో రు. 2280 కోట్లకు పెందారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

గ్రామీణ వినియోగదారులకు విరాళంగా విద్యుత్ సరఫరా చేయడం దాలాముఖ్యమని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా చెప్పారు.

సభకు వ్యవసాయమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో అనేక రెవెన్యూ గ్రామాలంటే కుగ్రామాలే పేర్కొనవని అందుకల్ల గ్రామీణ విద్యుదీకరణపథకం పేట విద్యుదీకరణ చేపట్టాలని ఆయన కోరారు. రాష్ట్రంలో అరు జోనల్ కార్యాలయాలు తెరవాలని కూడా ఆయన సూచించారు.

వివిధ అంశాలపై పరస్పర అభిప్రాయాలు తెలుపుకునేందుకు ఈ శిక్షణ కార్యక్రమం తోడ్పడుతుందని ఆంధ్రప్రదేశ్ విద్యుత్మండలి అధ్యక్షుడు శ్రీయస్. రామారావు అన్నారు.

గ్రామీణ విద్యుదీకరణ సంస్థ అధ్యక్షుడు శ్రీ యస్. శ్రీ రామ ప్రసంగిస్తూ ప్రపంచ బాంకు ఆర్థిక సహాయంతో అంతర్జాతీయ శిక్షణ సంస్థను స్థాపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంచి 15 ఎకరాల భూమి పంపాదించినట్లు చెప్పారు.

గ్రామాలకు నిరాటంకంగా విద్యుత్: ముఖ్యమంత్రి సలహా

హైదరాబాదు, అక్టోబరు 18:

గ్రామీణ విద్యుదీకరణ సంస్థ నిర్వహిస్తున్న అంతర్గాతీయ శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి సోమవారం ప్రారంభించారు.

ఆసియాలోనే ఇలాంటి శిక్షణ కార్యక్రమం అపూర్వం. రెండు వారాల పాటు జరిగే ఈ కార్యక్రమానికి ఆఫ్ఘనిస్తాన్, బాంగ్లాదేశ్, భూటాన్, ఇథియోపియా, కెన్యా, మడగాస్కర్, మలేసియా, నేపాల్, పపుజి న్యూ గినియా, పాకిస్తాన్, సూడాన్, సిరియా టాంజానియా, యిథ్నాం దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారు.

గ్రామీణ విద్యుదీకరణ అభివృద్ధి అంశాలలో ఇంజనీర్లకు, ఆఫీసర్లకు ఈ కార్యక్రమంలో శిక్షణ ఇస్తారు.

గ్రామీణ అభివృద్ధిలో విద్యుదీకరణ కీలక అంశమని, స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో జరిగిన గణనీయమైన సామాజిక, ఆర్థిక పరిణామంలో ఇదే విషయం స్పష్టమవుతున్నదని ముఖ్యమంత్రి శ్రీ విజయ భాస్కరరెడ్డి తమ ప్రసంగంలో చెప్పారు.

వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తి, ఉపాధి కల్పనా అవకాశాలు పెందడానికి జరిగే కృషిలో గ్రామీణ విద్యుదీకరణకు ప్రధాన స్థానం వున్నదని ఆయన అన్నారు. గ్రామీణ విద్యుదీకరణపథకం ఏర్పడినప్పటి నుంచి 54000 పథకాలకు గాను 1700 కోట్లు మంజూరు చేయడం సంతోషదాయకమని ఆయన చెప్పారు.

భారతదేశం గ్రామీణ విద్యుదీకరణకు ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. మొదటి పంచవర్ష ప్రణాళికలో ఇందుకు కేవలం ఎనిమిదికోట్లు కేటాయించగా, ఆరవ ప్రణాళికలో రు. 2280 కోట్లకు పెందారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

గ్రామీణ వినియోగదారులకు విరాళంగా విద్యుత్ సరఫరా చేయడం దాలాముఖ్యమని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా చెప్పారు.

సభకు వ్యవసాయమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో అనేక రెవెన్యూ గ్రామాలంటే కుగ్రామాలే పేర్కొనవని అందుకల్ల గ్రామీణ విద్యుదీకరణపథకం పేట విద్యుదీకరణ చేపట్టాలని ఆయన కోరారు. రాష్ట్రంలో అరు జోనల్ కార్యాలయాలు తెరవాలని కూడా ఆయన సూచించారు.

వివిధ అంశాలపై పరస్పరం అభిప్రాయాలు తెలుపుకునేందుకు ఈ శిక్షణ కార్యక్రమం తోడ్పడుతుందని ఆంధ్రప్రదేశ్ విద్యుత్మండలి అధ్యక్షుడు శ్రీయస్. రామారావు అన్నారు.

గ్రామీణ విద్యుదీకరణ సంస్థ అధ్యక్షుడు శ్రీ యస్. శ్రీ రామ ప్రసంగిస్తూ ప్రపంచ బాంకు ఆర్థిక సహాయంతో అంతర్జాతీయ శిక్షణ సంస్థను స్థాపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంచి 15 ఎకరాల భూమి పంపాదించినట్లు చెప్పారు.

విద్యార్థి ఆత్మహత్య

హైదరాబాదు, అక్టోబరు 18:

ఇక్కడ చింతలబస్తీలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.కాం. మూడవ సంవత్సరం చదువుతున్న అశోక్‌కుమార్ అనే విద్యార్థి విన్న ఆత్మహత్య చేసుకొన్నట్లు తెలిసింది. ఈ ఆత్మహత్యకు కారణం ప్రేమ విఫలం కావడమని తెలుస్తోంది.

ఈ విద్యార్థి తన దుస్తుల మీద కిరసనాయిల్ పోసుకొని, విస్పుటంచుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది.

విద్యార్థి మృతికి సంతాప సూచకంగా నేడు కాలేజీలో సంతాపసభ జరిపి, కాలేజీని మూసివేసారు.

కదిరిలో ఆత్మహత్య

కదిరి, అక్టోబరు 18:

కదిరిలో శ్రీరాములు (25) అనే వ్యక్తి కడుపునొప్పి బాధపడలేక, ఎండ్రిన్ త్రాగి చనిపోయాడు. ఇతనికి భార్య, ఒక పిల్లవాడు ఉన్నారు. ఈతడు కొంతకాలంగా విపరీతమైన కడుపు నొప్పితో బాధపడుతున్నాడనీ, ఆ బాధ భరించలేక ఆత్మహత్య చేసికొన్నాడనీ తెలిసింది. శ్రీరాములు ఒక హోటలిలో సర్వర్ పనిచేస్తున్నాడు. (కం)

రెళ్ళగుడి: 30 మంది మృతి

బ్యూనస్ ఐర్స్, అక్టోబరు 18:

క్విమెస్ స్టేషన్ వద్ద ఒక రైలు మరో రైలు వేగక భాగంలోకి దూసుకు పోగా కనీసం 30 మంది మరణించి ఉంటారని పోలీసులు తెలియచేశారు.

సహాయం బృందాలు చెల్చడాన్ని పెట్టెలను కోసి శవాలను బయటికి తీస్తున్నారు. మృతుల సంఖ్య ఇంకా ఎక్కువే ఉండవచ్చునని అధికారులు భయపడుతున్నారు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:

బాబాగు స్తంభాలాట	- స్వామి
జగన్నాథ రథచక్రాలు	- జగత్
గోల్కొండ అబ్బులు	- నోబుల్
ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య	- రాధిక
బిల్లా రంగా	— సంగం, మిరాడిలక్ష్మి
కోనార్క్ 70,	- శోభన, — చిత్రాజి.
సత్య70,	— సాగర్
వగలాడిన సింహం	— అప్పర
వసంత కోకిల	- వెంకటేశ్,
మీరా, విమల్ శ్రీ రమణ శ్రీదేవి	
ఏకలవ్య	— దీపక్, పారిజాత్, ప్రతాప్
పట్నంవచ్చిన పతివ్రతలు	— సుభాష్,
టింగురంగడు	— సంధ్య-35, — రాజేశ్వర్
మేఘసందేశం	— దేవి 70,
కృష్ణావతారం	- సుదర్శన్ 70,
జగ	- తారకరామా
దేవత	— జసంత్, అంజలి,
స్వయంవరం	- శాంతి,
బొమ్మరిల్లు	- సుదర్శన్ 35,
కిరాయి రౌడీలు	— కల్పన
అత్తకత్తగ అల్లుళ్ళు	- శ్రీలక్ష్మీటాకీస్

హిందీ:

దిలీదార్	- మినిపాలస్
భగవత్	- రామ్
లక్ష్మి — వరమేశ్వరి,	- ప్రశాంత్
షామ్,	- మారుత్, - శమ
రాజ్‌మహల్ — ఎ.కాంతి,	- సుజా
ఆషా,	- అంబ, - గోకుల్
రాజదిలక్ష్మి,	తిరుమల, స్కైలైన్
షాన్	— లత, — ఆనంద్
సుహాగ్	- సంధ్య 70,
హాథ్‌కడి	— మినర్వా
నమక్‌హరామ్	— మధాదీక్ష్మి
గుమ్‌రాహ్	— సుధా35
అంజీ	— మనోహర్
పాంచ్‌కాయిడీ	— ప్రసన్న
బిలోనా	— ఆశోక్
ప్రేమూర్	— జస్వంత్
బొంబాయిటూగోవా	— నవరంగ్
ఫర్జ్ అవుర్ కానూన్	— జియాసినీమా
నసమతెరిక్ నమ్	— బాలాజీ
శక్తి	— ప్రభాత్-35, నటరాజ్, అల్కా,
క్రాంతి	- రామకృష్ణ 70,
నికా	- సంతోష్ 70,
దేశ్‌ప్రేమీ	- వెంకటరమణ-70,
అపరాధి కౌన్	- రామకృష్ణ-35
ప్రేమ్‌రోగ్	— దిల్‌షాది సత్య
ఖుద్-దార్	- ఫర్‌హీన్ 70
నయక్ హలాలీ	— మహేశ్వరి,
సురక్ష	— కమల్
అశాంతి	- యశోధర

ఇంగ్లీషు:

హెల్స్‌మెట్స్	- లిబర్టి
సీక్రెట్ ఎజెంట్	
బ్లాక్ అగైన్	- అలంకార్
స్పేక్ ఇన్ ది మంకీస్ షాడో	- స్టెర్లింగ్
సూపర్‌మాన్ స్టార్	— సప్నా
20.00 లిగస్ అండర్ దిసీ	— కిషోర్
ఎనిమిచ్ చేయకిన్	— రాయల్
మాకీ ఆర్థ

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ దుందుభినామ సం. నిజాశ్వయుజ శు. తదియ : మంగళవారం

1982వ సం. అక్టోబరు 19 మంగళవారం, శు. తదియ : పూర్తి
సా: రా. 8.37 వర్జ్యం రా. 12.58 మొదలు 2.42 వరకు.

1982వ సం. అక్టోబరు 20 బుధవారం. శు. తదియ ఉ. 7.05,
అనూ: రా. 10.40. వర్జ్యం: తె 4.52 మొదలు —

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి పేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.

[మహాభారతము]

శ్రీ దుందుభినామ సం. నిజాశ్వయుజ శు. తదియ మంగళవారం

ఆయుధాల వ్యాపారం

1973 నుంచి అరబ్బుదేశాలు ఆయుధాల మీద 900 కోట్ల డాలరులు కర్చుచేశాయిట. ఇందులో మూడింట రెండు వంతులు అమెరికా సంయుక్త రాష్ట్రాల వద్ద కొన్న ఆయుధాల మీద కర్చు చేశారుట. ఇస్రాయెల్ అమెరికా వద్ద చాలా పెద్దఎత్తున ఆయుధ సహాయంతో పాటు అన్ని రకాల సహాయాలని పొందుతున్న విషయం అందరికీ తెలిసినదే. అరబ్బుదేశాలు సయితం అమెరికావద్ద ఇంతగా ఆయుధ సామగ్రి కొంటున్నారంటే చమురు లేక పెట్రోలు ఆదాయం ఏ విధంగా దుర్వినియోగం అవుతోందో గ్రహించవచ్చు. అరబ్బుదేశాలని పాలించేవారు తమకి అనుకోకుండా వచ్చిన విదేశ మారకాన్ని చాలా వరకు దుబారా చేస్తున్నారని అంగీకరించక తప్పదు. కొన్ని కోట్ల మంది అరబ్బులు కొన్ని లక్షల మంది ఇస్రాయిలీలని ఓడించలేక పోతున్నారు. అరబ్బులు, ఇస్రాయిలీలు ఎల్ల కాలం యుద్ధంచేస్తూ ఉండలేరు. ఎప్పుడో ఒకప్పుడు వారి మధ్య కొంత కాలం పాటు నిలిచే శాంతి కుదరాలి. ఇరాక్ వారు తోటి మహమ్మదీయ దేశం అయిన ఇరాన్‌తో యుద్ధానికి దిగారు. శ్రీ అరాఫత్‌కి ఆపద వచ్చినప్పుడు ఆయనకి సహాయం చేసిన అరబ్బుదేశం లేదు. పాలస్తీనా విముక్తి సంస్థకి ఎవరయినా సహాయం చేస్తే అమెరికా సంయుక్త రాష్ట్రాలవారేనని గుర్తించాలి. ఇటు ఇస్రాయిలీకి అటు అరబ్బుదేశాలకి ఆయుధాలు అమ్మి అమెరికా సంయుక్త రాష్ట్రాలు శాంతిని పెంపొందించలేవు. ఇరువయిపులవారికీ ఆయుధాలు విక్రయించటం అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రత్యేకత కాదు. కొన్ని సంవత్సరాల కింద సోవియెట్ యూనియన్‌వారు అల్జీరియాకి కూడా ఆయుధాలు సరఫరా చేస్తామన్నప్పుడు భారత ప్రభుత్వంలో కొంత సంచలనం కలిగింది. ఎవరు ఎంత బాధపడినప్పటికీ ఆయుధాల తయారీ పారిశ్రామిక అభివృద్ధిలో అతి ముఖ్యమయిన అంశం. గొప్ప సాంకేతికాభివృద్ధి ఏది జరిగినా అది అధికంగా యుద్ధాలకే ఉపయోగపడుతూ ఉంటుంది. అంత చిన్న దేశమే అయినప్పటికీ అమెరికా సంయుక్త రాష్ట్రాల మీద ఎంత ఆధారపడుతున్నప్పటికీ 1978లో ఇస్రాయిల్ 1800 కోట్ల డాలరులు విలువ చేసే ఆయుధ సామగ్రిని ఎగుమతి చేసిందిట! ఈ సామగ్రి అధికంగా ఎల్‌సాల్వడార్, హయిటీ, అర్జంటినా, ఫిలిప్పయినీస్, తయివాన్, ఇరాన్‌లకి ఎగుమతి అయిందని తెలుస్తోంది. ఇస్రాయిల్ ఇటువంటి విధానాన్ని అనుసరించటం చాలా విషాదకరం. త్వరలో దాని పరిణామాలు ఏమిటో ఇస్రాయిల్‌వారికి తెలిసిరాక తప్పదు. ఇస్రాయిలని అదుపులో ఉంచటానికి అమెరికావారు ప్రయత్నించాలి.

కీ. శే. నిడుదవోలు వెంకటరావుగారు

నిడుదవోలు వెంకటరావుగారు కొంత కాలంగా బాగా అనారోగ్యంగా ఉన్నారు. అంత అనారోగ్యంలోనూ ఆయన ఏదో రచన చేస్తూనే వచ్చారు. వెంకటరావుగారిది సాధారణంగా ఊహకి అందని పాండిత్యం. ఆంధ్ర వచన వాఙ్మయ చరిత్ర, వివిధ కవుల చరిత్రల ద్వారా ఆయన తెలుగు పాఠకులకి పరిచయస్థులు. ఇవి ఆయన చదువు ఎంత విస్తారమయినదో, ఎంత లోతయినదో కొంత వరకు సూచించగలవు. నిమంటువులని కొన్నిటిని పరిష్కరించి ఆయన ఈ రంగంలో కూడా సేవ చేశారు. వెంకటరావుగారు శివ భక్తులు. భక్తి, పాండిత్యమూ రెండూ కలవటం వలన ఆయన పరిశోధనలు మరింత రాణించాయనవచ్చు. కొన్ని సంవత్సరాలకింద నిడుదవోలు వెంకటరావుగారు నాసికతోపాఖ్యానమనే రచన చేశారు. ఇది పరకాల నిరోధానికి సంబంధించినది. కొన్ని రోజుల క్రితం కుటుంబ నియంత్రణ నిపుణులలో ఒకరు ముక్కుకీ, జనాభాని అదుపులో పెట్టటానికీ సంబంధం ఉందన్నారన్న వార్త వెలువడింది! కొందరు మేధావులకి, పండితులకి తమ పేరుని పెంచుకొనటం, తమ ప్రతిభకి తగినంతగా ప్రయోజనాలు కల్పించుకొనటం చేతకాదు. వాగ్వివాదాలలోకి దిగినప్పుడు అవసరమయ్యే గడసరితనం కూడా కొందరికి లోపిస్తూ ఉంటుంది. వెంకటరావుగారి రచనలని సమగ్ర దృష్టితో పరిష్కరించగలిగినవారు ఎవరయినా ఉంటే వాటిని కలిపివేసే బాధ్యత సాహిత్యసంస్థలమీద ఉంది. ఈ విధంగా అయినా ఆయన జీవితం అంతా తెలుగుకోసం చేసిన కృషికి కొంత గుర్తింపు ఉంటుంది.

ఐ.ఎమ్.ఎఫ్. బుణాలపట్ల అసంతృప్తి

ఐ. ఎం. ఎఫ్. (అంతర్జాతీయ ద్రవ్య నిధి)వెనుకబడ్డ దేశాలకు, పర్దమాన దేశాలకు ఎంత మేరకుసాయం చేస్తుంది అన్న సమస్య ఇప్పుడు ప్రపంచ వ్యాపితంగా చర్చనీయాంశం అయింది. ఈ సంస్థకు నిధులిచ్చే దేశాలు, ముఖ్యంగా అమెరికా, ఏం చేయనున్నదితేలకపోవడం వల్ల అంతా అయోమయంగా ఉంది. గత నెలలో (సెప్టెంబరు 6—10) అయిదు రోజులపాటు కెనడాలోని టొరాంటోలో జరిగిన ఐ.ఎం.ఎఫ్. ప్రపంచ బ్యాంకుల సంయుక్తసమావేశాలకు పర్దమాన దేశాలమంత్రులు, ఆర్థికవేత్తలు ఎంతో ఆతాభావంతో హాజరైనారు.

అయితే ఈసంస్థకు నిధులిచ్చే దాతలైన 'పారిశ్రామిక' దేశాలను పట్టి పల్లారుస్తున్న సార్వత్రికసంక్షోభం కూడా ఈ సమావేశంలో అడుగడుగునా కొట్టొచ్చినట్టు ప్రతిబింబించింది.

ద్రవ్య నిధి, ప్రపంచ బ్యాంకుల సంయుక్త సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ, కెనడా ప్రధాని పియరెట్రూడో 'దగ్గర నుండి మాట్లాడిన ప్రతి'పారిశ్రామిక' దేశ ప్రతినిధీ రెండవ ప్రపంచ యుద్ధ కాలంనుండి ఏనాడూ కనీ వినీ ఎరుగనంతటి అధ్వాన్న స్థితిలో ఆర్థిక పరిస్థితులున్నాయనే దేనే వల్లించారు.

ద్రవ్య నిధి — ప్రపంచ బ్యాంకు అధికార్లు నివేదికలు కూడా ఉన్న విషయాలనుదాచుకుండా బయట పెట్టాయి గత పదేళ్లలో ఈ పారిశ్రామికంగా వృద్ధి చెందిన దేశాలు రాయితీలతో అందించే సహాయాలనిజవిలువ ఒక్క పైసాకూడా పెరగలేదు. అధికారికంగా ఈ దేశాలిచ్చిన సహాయం వాటి మొత్తం జాతీయ ఉత్పాదనలో 0.35 శాతం (అంటే ఒక్క శాతంలో మూడో వంతు)కూడా లేదు. ఈ మొత్తం ఐక్యరాజ్యసమితి నిర్ణయించిన లక్ష్యాలను సగం కూడా నెరవేర్చలేదు. గత సంవత్సరం అంతర్జాతీయ అభివృద్ధిసాయాన్ని 35 శాతం కోత బెట్టారు. ఈ గడువంతకి కారణం అమెరికా అనిస్తానన్న నిధుల్ని గత మూడేళ్లుగానూ సగానికగుడుతోందిట! 1984లో ఆరంభంకావల్సిన ఐ.డి.ఏ— 7(ఏడవ దఫా అంతర్జాతీయ అభివృద్ధి సాయం సంవత్సరం పాటు వాయిదా వేయాల్సి రావడానికి కూడా అదే కారణం.

అసలింతకీ తృతీయ ప్రపంచదేశాలు కోరుతున్నదేమిటి? భారత ఆర్థిక మంత్రి శ్రీ ప్రణబ్‌ముఖర్జీ ఈ దేశాలన్నిటినుద్దేశించి స్పష్టంగానే తమ కోర్కెలను ప్రకటించారు. దాత దేశాలు తమ కోటాలను పర్దమాన దేశాలతో వాటివాటి వాణిజ్య లావాదేవీలకు సంపదలక అనుగుణ్యంగా పెంచాలి, పర్దమాన దేశాలకు ఎస్.డి.ఆర్. లు (స్పెషల్ డ్రాయింగ్ రైట్స్) అంటే ప్రత్యేక రుణ స్వీకార హక్కులు, వాటితోబాటే ద్రవ్య నిధి వంపిణీ విషయాలలో నిర్ణయాలపై తమ వోటింగ్ శక్తి పెరగాలి. ఈ సంస్థలు రాయితీలతోనూ, రాయితీలు లేకుండానూ యిచ్చే రుణాల అవసరం "బలహీనంగా, రూడి రహితంగా తటపటాయింపులతో నిండిఉందని అందువల్ల పర్దమాన దేశాలకు వెనుకబడ్డ దేశాలకు న్యాయం జరగాలంటేయింది తప్పనిసరి అవసరం అన్నారాయన.

ప్రపంచ జనాభాలో సగానికి సగం మంది అంటే200 కోట్ల మందికిపైగా ప్రజలు పేదరికంలో అలమటిస్తున్నారు. ప్రస్తుత సంవత్సరానికి ద్రవ్య నిధి ప్రపంచ బ్యాంకులుఆమోదించినమొత్తం సహాయం 100 కోట్ల డాలర్లకు కొంచెం ఎక్కువే అంటే ప్రపంచంలో పేదలందరికీ తలా ఒక్కంటికి అర్థ డాలరుగా లెక్కతేలింది. పర్దమాన దేశాలు కోరుతున్నదల్లా ఒక్కటే. ప్రపంచ ఆర్థిక రంగంలో తమకు న్యాయంగారావాల్సిన వాటా మేరకైనా సహాయం అందాలి అన్నదే. అంతర్జాతీయ ద్రవ్య నిధి ఆదుబాటులో ఉన్న నిధులన్నీకలిసినా రుణగ్రహీత దేశాల నుండి దాత దేశాలని పిలువబడుతున్న వాటిని ఏటా పోయే మొత్తం ఎగుమతులతోపోలిస్తే మూడు శాతంకూడా రావు. అందువల్ల మరిన్ని ఎస్.డి.ఆర్. లు (ప్రత్యేక రుణ స్వీకార హక్కులు) తమ కుదాలని కోరేఅధికారం పర్దమాన దేశాలకు ఉంది. పైగా అంతర్జాతీయ ద్రవ్య స్థితి పతనాలు, ద్రవ్యోల్బణం రేట్లు పెరుగుదల దృష్ట్యా అదనపు ప్రత్యేక రుణ స్వీకార హక్కుల కేటాయింపాల్సిన అవసరత మరింత పెరిగింది.

అమెరికా ప్రతినిధి కుండ బద్దలు కొట్టినట్టు కోటాలపెంపుదలను మేము అంగీకరించలేము. అంగీకరించలేదు కూడా అని స్పష్టంగాచెప్పేశారు. ప్రపంచ అమెరికా పత్రికి వాషింగ్టన్ పోస్టు ఇలా వ్యాఖ్యానించింది. "అంతర్జాతీయ ద్రవ్య నిధికి విరాళాలు పెంచడానికి అమెరికా ప్రత్యేకమైన వ్యతిరేకత ప్రకటించింది. ఎందువల్లనంటే అలా పెంచితే రీగన్ గారి భారీ సైనిక వ్యయానికి అవరోధం ఏర్పడుతుంది మరి. . .' అందువల్లనే ప్రపంచాన్ని మారణ హోమం చేసే భయంకర అణ్వస్త్రాల మీద వ్యయాన్ని తగ్గించుకొని ఆ నిధుల్ని ప్రపంచంలో వెనుకబడ్డ దేశాల ప్రజల అభివృద్ధి అవసరాలకి మళ్లించాల్సిందిగా పర్దమానదేశాల తరపున 24 దేశాల బృందం అమెరికాకు చేసిన విజ్ఞప్తి వెనిటి ముందు శంఖధ్వానమైంది.

వరే ఆ విషయం అలా ఉంచి అసలు 7వ అంతర్జాతీయ అభివృద్ధి సహాయం నిజ విలువల్లోకనీసంవెనుకటి స్థాయిలో ఉండాలన్నాఅమెరికా 180 కోట్లడాల్లు ఇవ్వాలి. కాని అమెరికా మాత్రం తాను చైనాకు కూడా అప్పు యిచ్చే పక్షంలో 120 కోట్ల డాలర్లకుమించి ఒక్క పైసాకూడా యిచ్చేది లేదు పొమ్మంటున్నది. ఇది వరకు అంతే డబ్బు యిచ్చేను, ఇప్పుడూ అంతే ఇస్తాను అంటోంది.

తృతీయ ప్రపంచ దేశాలు ప్రస్తుతం 6000 కోట్ల డాలర్ల మేరకు విదేశీ రుణ భారాన్ని మోస్తున్నాయి. చెల్లింపులోటుల్లు విపరీతంగా పెరిగిపోయాయి. ఇవి కాక ఏటా 1300 కోట్ల డాల్లు ఈ దేశాల నుండి విదేశాలకు లాభాల రూపంలో తరలిపోతున్నాయి. వీటన్నిటితో ఈ మూడవ ప్రపంచ దేశాల నడుము విరుగుతున్నది. శాశ్వతంగా పేదరికంలో వెనకబాటుతనంలో ఉండిపోయే పరిస్థితి ఏర్పడుతున్నది. ఇవి తమ విదేశీ రుణాల వాయిదాల చెల్లింపునకు ఏటా 1200 కోట్ల డాలర్లను వెచ్చించాల్సి వస్తున్నది. ఈ మొత్తంలో 300 కోట్ల డాలర్లు వడ్డీలకుగాను చెల్లిస్తున్నాయి.

అందువల్లనే వాణిజ్యంలో అసమాన పరిసితి తిని, ముడి సరుకుల ధరలను పడగొట్టడాన్ని, పాశ్చాత్య దేశాల పారిశ్రామిక పరకులధరలను, బ్యాంకు రేట్లను పెంచెయ్యడాన్ని అంతా మొందించాలని పర్దమాన దేశాలు పట్టు విడుకుండా కోరాయి. అయితే ఈ కోర్కెల్ని అమెరికా దాని మిత్ర దేశాలు వాటంగా బుట్ట దాఖలు చేసి పూరుకున్నాయి.

ప్రపంచ సంస్థల ద్వారా కాకుండా ద్వైపాక్షిక ప్రాతిపదికగా వివిధ దేశాలకు రుణ సహాయం అందించాల్సివుది తన విధానంగా అమెరికా ప్రకటిస్తున్నది. దీని వల్ల విదేశీ గుత్తకంపెనీల పత్తిడికి రుణ గ్రహీత దేశాలు లోను కావలసి వస్తుంది. ముఖ్యంగా ప్రభుత్వ రంగానికి కన్నం పడుతుంది.

— మల్లిక్

ఆసియా క్రీడోత్సవాలు: ఒక పరిశీలన

3

(గత సంచిక తరువాయి)

ఈ పోటీలు నిర్వహణకై కొత్తగా 20.80 కోట్లరూపాయలవ్యయ ంతో 90 ఎకరముల స్థలంలో అంతర్జాతీయ స్థాయిలో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం నిర్మాణము 9.12 కోట్ల విలువ కలిగిన తల్కతోరా స్విమ్మింగ్ పూల్, 25.83 కోట్ల ఖర్చుతో ఇంద్ర ప్రస్త ఇండోర్ స్టేడియం, సైకిలింగ్ పోటీలకై 98.53 లక్షల యమువ వెలోడ్రోం, 21.46 కోట్ల ఖర్చుతో "ఆసియా క్రీడల గ్రామం" నిర్మాణం జరిగినవి. ఇవేగాక స్టేడియం, హాకీ స్టేడియం, హాల్ ఆఫ్ స్పోర్ట్స్, పావుస్‌ఖాన్‌లో టెన్నిస్ కాంప్లెక్స్, అంబేద్కర్ స్టేడియం కార్నాల్ రైల్వే స్టేడియం, ఢిల్లీ యూనివర్సిటీ (గ్రౌండ్) వూడల్ టవున్ స్టేడియం తల్కతోర ఇండోర్ స్టేడియం ఢిల్లీ గాల్ఫ్ క్లబ్‌లను పాత వాటిని తీర్చిదిద్ది పోటీల స్థాయికి తయారు చేశారు.

క్రీడా పోటీల కార్యక్రమం

ఢిల్లీలో నవంబరు 19	: సా. 3నుండి 5వరకు జవహర్‌లాల్‌స్టేడియం ప్రారంభోత్సవ కార్యక్రమము.
విలువిద్య	: నవంబరు 21, 22 ఢిల్లీ విశ్వవిద్యాలయ గ్రౌండ్స్(ఉ. సా
ఎథిలిటిక్స్	: నవంబరు 25 నుండి 28, 30, డిసెంబరు 1, 2 జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (ఉ., సా.)
బ్యాడ్మింటన్	: నవంబరు 25నుండి డిసెంబరు 3, ఇంద్రప్రస్త ఇండోర్ స్టేడియం (ఉ. సా. రా.)
బాస్కెట్‌బాల్	నవంబరు 20 నుండి డిసెంబరు 3 తాల్‌కోరా స్టేడియం (ఉ. సా. రా.)
బాక్సింగ్	నవంబరు 26నుండి డిసెంబరు 1, 3 హాల్ ఆఫ్ స్పోర్ట్స్ (సా. రా.)
సైకిలింగ్	నవంబరు 21, 23 నుండి 26, 28 యమునా వెలోడ్రోమ్ (ఉ. సా..)
ఈక్వెస్ట్రియన్	నవంబరు 20 నుండి 23. 25, 27 హార్‌బక్స్ స్టేడియం (ఉ. సా. .)
ఫుట్‌బాల్	నవంబరు 20 నుండి డిసెంబరు 3 అంబేద్కర్ స్టేడియం, మోడల్ టవున్ స్టేడియం, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (ఉ, సా., రా.)
జిమ్నాస్టిక్స్	
గాల్ఫ్	నవంబరు 21, 22, 23, 24 ఢిల్లీ గాల్ఫ్‌క్లబ్.
హాండ్‌బాల్	నవంబరు 23నుండి 28, 30 ఢిల్లీ యూనివర్సిటీ గ్రౌండ్స్ (ఉ., సా.).
హాకీ పు)	: నవంబరు 20 నుండి డిసెంబరు 1, నేషనల్‌స్టేడియం (ఉ.సా.)
హాకీ స్త్రీ	: నవంబరు 20 నుండి 26, ఖాజీస్టేడియం (ఉ., సా.).
షూటింగ్	: నవంబరు 22నుండి 28, 30, డిసెంబరు 1, 2, తుఘ్లకాబాద్ రేంజ (ఉ., సా.).
ఈత	: నవంబరు 20 నుండి 29, తాల్‌కోరా స్విమ్మింగ్ పూల్ (ఉ.సా.)
టేబుల్ టెన్నిస్	: నవంబరు 19 నుండి 25, హాల్ ఆఫ్ స్పోర్ట్స్ (ఉ., సా.రా.).
టెన్నిస్	: నవంబరు 19 నుండి డిసెంబరు 3, టెన్నిస్ స్టేడియం, పావుస్ ఖాన్ (సా.).
వాలీబాల్	: నవంబరు 20 నుండి 25, 27, 28, 29 30 డిసెంబరు 1, 2, 3 ఇంద్ర ప్రస్త ఇండోర్ స్టేడియం (ఉ., సా., రా.).
వెయిట్‌లిఫ్టింగ్	: నవంబరు 20 నుండి 29, ఏషియాడ్‌సెంటర్ (సా., రా.).
కుస్తీ	: నవంబరు 28, 29, 30 డిసెంబరు 1, 2.
డిసెంబరు 4	: వీడ్కోలు సమావేశము జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం, (సాయంత్రం 3.30 నుండి 5 వరకు).
జైపూర్	: రాంపుర్, రోయింగ్, రాంఘర్ సరస్సు (ఉ., సా).
బోటింగు	: యాచ్‌టింగ్, అరేబియా సముద్రం (సా.).
గమనిక	: ఉ: ఉదయం, మ: మధ్యాహ్నం, సా: సాయంత్రము, రా: రాత్రి

ఆసియా క్రీడల నిర్వహణలో పాటు ఢిల్లీ నగరము అందంగా తీర్చి దిద్దబడినది. ఏడు కొత్త 'ఫ్లయి ఓవర్స్', 290 బస్సులు, 200కోచీలు,, 3500 హోటల్ బగడులు, టి.వి. కరెంటు సప్లయి ఇంకా అనేక సదుపాయములు చేయబడినవి.

1951 ఆసియా క్రీడలు జరిగిన నేషనల్‌స్టేడియం వద్ద ఆసియా క్రీడల జ్యోతి వెలిగించబడి, కాగడా జవహర్‌లాల్ నెహ్రూస్టేడియంకు తీసుకొని రాబడును. నవంబరు19 నుండి డిసెంబరు4 వరకు జరుగనున్న ఆసియా క్రీడలకై వేచి ఫలితాలు చూద్దాం!

[అయిపోయింది]

— ముక్తరమ్

అనపర్తిలో ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్ నిలపాలని విజ్ఞప్తి

అనపర్తి, అక్టోబరు 18: రాజకీయ నాయకులకు ఎలా రైల్వే అధికారులు కూడా తుచ్ఛ వాగ్దానాలు చేస్తున్నారనే విమర్శకు గురి అవుతున్నారు.

గత జనవరి నెలో లేదేమ దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజరు శ్రీ పంచేర్‌సింగ్ అనపర్తి రైల్వే స్టేషన్ సందర్శించినప్పుడు పాసింజర్స్ అసోసియేషన్, మరికొన్ని సంస్థల ప్రతినిధులు ఏర్పాటు చేసిన సమావేశంలో 2, 3 ప్లాట్‌ఫారములను ఎత్తుచేసి, షెల్టర్లు నిర్మించాలని, పెరుగుతున్న ప్రయాణికుల అవసరాల దృష్ట్యా గోదావరి, రత్నాచల్, జనతా ఎక్స్‌ప్రెస్‌లను అనపర్తిలకి ఆపాలని, ఈ ప్రాంతంలో గల సుమారు అరవై రైస్ మిల్లులు, ఇతర పారిశ్రామిక ఉత్పత్తులు, ఎగుమతి, దిగుమతుల సౌకర్యారం గూడ్స్ షెడ్‌ను నిర్మించాలని చేసిన విజ్ఞప్తులను పరిశీలించి త్వరిత అమలు చేయగలమని జనరల్ మేనేజరు వాగ్దానంచేశారు. అయితే తొమ్మిది నెలల దాటినా ఇంతవరకు ఒక్క హామీ కూడా నెరవేరలేదు.

గత ఏప్రిల్ ఒకటవ నుండి గోదావరి ఎక్స్‌ప్రెస్ నిలుపుదల చేయాలన్న నిర్ణయాన్ని కొన్ని సాంకేతిక కారణాల వల్ల విరమించినట్లు సెప్టెంబరు నెలలో ప్రకటించినట్లు కనీసం 45 46 గంటూరు హావుర ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌నైనా అనపర్తిలో ఆపాలని పై అన్ని వర్గాల ప్రజలు రైల్వే అధికార్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. (కం)



యుద్ధకాండ
భూమిజోల పద్మనాభస్వామి

22 వ సర్గ

గృహ్యా వారణసన్నిభాః 62
కొండిల్లాటి పెద్దపెద్దబండలను కొండశిఖరాలనుమోస్తూ అనాయాసంగా పడుగెత్తుతూన్న ఆ వానరులు దిగ్గజాల్లాగు కనిపిస్తున్నారు.

శిలానాం క్షిప్యమాణానాం
శైలానాం తత్రపాత్యతాం
బభూవ తుములశ్శబ్దః
తదాతస్మిన్ మహోదధే 63

వానరులు సముద్రములోపడవేస్తూన్న బండలతో కొండలతో నీళ్లలో చిప్పుడ్డనధ్వని గుండెల్లో దడపుట్టిస్తూ సముద్ర మోవరా వినకుండా చేస్తూంది.

క్ష్మితావి ప్రథమేనాహ
యోజనాని చతుర్దశ
ప్రహ్మ ప్రేర్గజ సంకాశైః
త్వరమాణైః ప్లవంగమైః 64

ఎంతతొందరగా పేతుబంధనం అవుతుందా అనేఆవేశముతో ఆసందముతో దిగ్గజాలనుపోలిన ఆ వానరులు విశ్రాంతి కోరని విధముగా వివిధ వస్తువులతో నిర్మింపనారంభించిన పేతువు తొలిరోజున పద్నాలుగుయోజనాల మేర అయింది.

[సశేషం]

పామర్రు షాపు కార్మికుల సంఘం

విజయవాడ, అక్టోబరు 18: పామర్రు షాపు కార్మికుల సమాఖ్య అధ్యక్షుడుగా శ్రీ వై.అప్పారావు, ఉపాధ్యక్షుడుగా శ్రీ ఎస్. వి కృష్ణారావు, కార్యదర్శిగా శ్రీ పామర్రి సుబ్బారావు, సహాయ కార్యదర్శిగా శ్రీ తమ్మిన బాపయ్య, కోశాధికారిగా శ్రీ గిల్లి రమేష్ ఎన్నికయ్యారు.

తేటలు

స్త్రీ పక్షపాతులు

అయ్యా అడవాళ్ళు అబలలనీ వారికి ప్రత్యేకి ప్రతిపత్తి నిచ్చి గౌరవించాలనీ కొందరు వాదిస్తారు. మగవాడిది కేవలం పశుబలమని మహాత్మా గాంధీ కూడా పేర్కొన్నారు. అయన దృష్టిలో స్త్రీలకు మాత్రమే నైతికబలం ఉన్నట్లు లెక్క. ఒక్క ప్రశ్న సూటిగా వేస్తాను. ఆత్మ పరిశీలన చేసుకోండి. శుద్ధ శాఖాహారియై పరమ సాత్విక జీవనం గడుపుతున్న ఒకానొక మగవాని కంటే లోకంలో ఉన్న ప్రతి ఆడదీ నైతికంగా అధికురాలేనా? కేవలం మగవాడయిన కారణంగా ఒక వ్యక్తిది పశుబలమనీ, అతనిది పశు మనస్తత్వమనీ, అతని ప్రవర్తన నీతి బాహ్యమనీవిందించడంసమంజసమేనా? కుల, మత, జాతి లింగ భేదాల్లను సరించి నిరయాలు తీసుకోవడం వివేకవంతం కాదు. నేటి స్త్రీ పక్షపాతులు ఈ విషయాన్ని గుర్తిస్తే మంచిది.

- కాపూరి చుందర్శేశ్వరరావు 28/620 జవారుపేట మచిలీపట్నం.

యువకులు కూడా

అయ్యా, "నేటి పనికల సమస్యలు—వాటి పరిష్కార మార్గాలు" అను అంశము మీద వ్యాసరచన పోటీలను నిర్వహించి ఉత్తమమయిన వాటికి బహుమతులను అందజేశారు మొదటి బహుమతి గ్రహీత కుమారి సూర్యకుమారి వ్యాసమును ప్రచురించారు.

ఆ వ్యాసములో నేటి యువతుల సమస్యలను వాస్తవిక దృక్పథముతో వివరించి వాటికి కొన్ని పరిష్కార మార్గాలను సూచించారు. ఇది ఎంతో హర్షించదగిన విషయము. యువతుల సమస్యలకు సంబంధించిన వ్యాసమే అయినా యువకులు కూడా ఆచరించదగు అనేక విషయాలను వివరించారు. దాంపత్య జీవితమునకు సంబంధించిన మంచి అంశములను పొందుపరచారు.

- తుమ్మా వేణు. పాకమంగళగిరి - 522511.

ఆస్కారం లేదు

అయ్యా, బ్యాంకుల డెలీ డిపాజిట్లు వసూలు నిబ్బంది గూర్చి వ్రాసిన దానిని చూచి చాలా బాధ వేసినది. యీ లెటరు ద్వారా నిరసన తెలుపుచున్నాను. బ్యాంకు అధికారుల అసమర్థత వారే తెలుపుతున్నందున సంతోషిస్తున్నాను. యీ స్కీము యిరువై (20) సంవత్సరములకు పైగా దేశములో వున్నది. అనాటి నుండిలేని నష్టము యీ రోజు వచ్చినదా? వసూలు చేసిన సొమ్ము డిపాజిట్లు కిలెక్కల్లు సొంత పనులకు ఉపయోగించుకొనుటకు ఎంత మాత్రం ఆస్కారములేదు. యీ దినం వసూలు చేసిన మొత్తం రేపు వుదయం బ్యాంకులో కట్టాలు. రాత్రి నిద్రలో వుపయోగించు కొనవలసిందే.

- పి. సుబ్బారాయుడు, అంధ్రబాంక్. కావలి - 524201.

మనవి

అయ్యా, ప్రతిసంవత్సరము ఏవూరు కావూరు ఉండే సారాయి దుకాణములను గ్రూపులుగా చేసినారు. ఇది సామాన్య మానవుడు పాడుటకు అందుబాటులో లేకుండా పోయింది. మరి కొన్ని రోజుల తర్వాత తాలూకాలుగా మార్చారు. తాలూకాలు పాడగల శక్తి చిన్న వాళ్ళకు లేదు. ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఎక్సయిజ్ శాఖామాత్యులు విడి విడిగా పెట్టి వేలం వేసి తాలూకాలు పెట్టి వేలం వేసి ఏది ఎక్కువ వస్తే ఆ విధానం అమలు పరుస్తాం అన్నారు బాగానేయింది. తాలూకాలు పెట్టితే చిన్నవాళ్ళకి అందుబాటులో యుండుటలేదు. అన్న ప్రశ్నకు మాకు కావలసింది డబ్బు అన్నారు. కాబట్టి ఎక్సయిజ్ శాఖామాత్యులు అలోచించి గ్రూపులుగా విభజిస్తారని మనవి చేయుచున్నారు.

ఇక బ్రాందీ షాపులు కొస్తే త్రాగటానికి లైసన్సు అమ్మటానికి లైసన్సు అమ్మేవాడికి లైసన్సు. సారాయి దుకాణములలో విడిగా అమ్మవచ్చు అచ్చటే త్రాగవచ్చు. మరి బ్రాందీ షాపులలో విడిగా అమ్మకూడదు. త్రాగ కూడదు ఇదేంరూలు. ఇది కూడా ఎక్సయిజ్ చట్టములోనివి కావా. ఈలోగా తనికీలు. ఆ తనికీలలో లేదా వస్తే లైసన్సు కాన్సిలు చేసామంటున్నారు బ్రాందీ షాపులపై వుండే తనిఖీ సారాయి దుకాణములపై ఎందుకు చెయ్యరు. కాబట్టి ఎక్సయిజ్ శాఖా అధికారులు ఎక్సయిజ్ శాఖామాత్యులు అలోచించి బ్రాందీ షాపుల యజమానులకు న్యాయం చేకూర్చు వలెనని మనవి చేయుచున్నాను. మరొక విధంగా కాదు ఇప్పుడు జరుగుతున్న వాస్తవాన్ని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

- బెల్లంపుకొండ నల్లబ్బాయి. బురుగుండు చెర్వువద్ద, చుండేపేట-533508

ఎందుకంటారు?

అయ్యా ఆకాశవాణి ఈ మధ్య ఆంగ్లం. హిందీ బాషలలో టింగ్ టింగ్ మంటూ ప్రకటనలు పలుకుతున్నాయి. ప్రాంతీయ బాషయైన తెలుగులోనే ఆయా ప్రకటనలను వినిపించగలిగితే వినేవారికి అటు వారికి లాభదాయంగా ఉండే అవకాశం ఉంది.

తెలుగుదేశములో నాలుగు రేడియో కేంద్రాలు ఉన్నాయి. కాని మనకు స్పష్టంగా వినపడవు. విజయవాడ—చివిద్యారతి, మొదలైన కేంద్రాలు మాత్రమే స్పష్టంగా పలుకుతున్నాయి. తెలుగుదేశంలోని తెలుగు రేడియో కేంద్రాలైయుండి తెలుగువారికే వినపడనప్పుడు అవి ఎందు కంటారు?

- కిడియం సుబ్రహ్మణ్యం. పాలకోడేరు-534209.

అధికంగా ఒకరిమీదనే

అయ్యా, కొన్ని పత్రికలవారు రెడ్డి కులానికి చెందిన మంత్రుల మీద అధికంగా దుమ్మెత్తి పోస్తున్నారు. అవినీతి ఒక కులం వారిలో అధికంగా ఉండగలదా?

— ఎస్. వినయభూషణరెడ్డి, మెయిన్‌రోడ్ అనపర్తి. [తూ.గో.]

పరధర్మమా—పరమధర్మమా?

అయ్యా సెప్టెంబరు 22న జి.కె.వి. చలపతిగారు వ్రాసిన లేఖలో- గుణము లేనిదైనను స్వధర్మమే మేలు. పరధర్మము భయంకరమైనది ఆదరణకు అనుచితము కానిది. స్వధర్మానుసరణ వలన మరణము సంభవించినా మేలే అన్న గీతాసూక్తి పెల్లడించారు. గీతలో వ్రాతలటుంచి మనం పరదేశపు దనం, శాస్త్రవిజ్ఞానం, నాగరికత, తదితరములు ఎరువు తెచ్చుకోవడంలో లేని తప్పు భయం పరమత ధర్మం విషయంలోనే అంతగా భయపడాల్సిన దెందుకో అర్థం కాదు. డి. ఆర్ కుసుమ గారన్నారు. నేడు భారతీయులలో నిజమైన క్రైస్తవులు లేరనుట హాస్యాస్పదంగానే వున్నది ఒక మతం నుండి మరో మతంలో జేరి, అది సరికాదని వెనుకకు మళ్లేవారు నిజమైన క్రైస్తవులని ఎవరంటారు. నిజమైన క్రైస్తవులు హిందువులలోనే ఉన్నారు. నిజాయితీ గల హిందువుల్లేరు పుంటేఒకరిక

అమెరికా కెవరో ఓనాండెలకు ప్రేమ కోసం యాత్ర!

జలకన్య
"స్నేహానంద్"



[నిన్నటి సంచిక తరువాయి]

12

ఆయన చెప్పకపోయినా నాకు లిల్లీని వదలి వెళ్లాలని లేదు. అమెరికా వచ్చాక నాకు అనేకమంది భారతీయులు అందునా ఆంధ్ర డాక్టర్లు పరిచయమయారు. దేశం వదలి యింతదూరం వచ్చాక పోవాల్సిన కుల మత సంకుచిత తత్వాలు వారిలో పెచ్చరిల్లిపోవటం గమనించిన నాకు ఎవరూ ఆత్మీయులు కాలేక పోయారు. పైగా అమెరికాలోనే ఎవరికీలేని స్నోబిష్ మెంటాలిటీ ఆంధ్ర డాక్టర్లలో బాగా ఉంది. ఎవరితోనయినా స్నేహం చేయాలంటే వారు మొదటి నుండి ధనవంతులేనా, లేక తర్వాత ధనం సంపాదించినవారా అనే మీమాంస వచ్చేది. అగర్భ శ్రీమంతుల సంతతి చెందినవారు తమకు తగిన స్థాయి వారితోనే నేస్తం కట్టేవారు ఇదంతా నాకు కృతకంగానూ, అసహజంగానూ అనిపించి అసహ్యంవేసేది. అవసరమయినంతవరకూ తప్ప ఎవరితోనూ ఎక్కువగా పరిచయం పెంచుకోలేదు. — భారతీయులతోనే పరిచయం పెంచుకోలేని నేను సహజంగా అమెరికన్లతో పరిచయం పెంచుకోటానికి ప్రయత్నం చేయలేదు. రాగాబోగా లిల్లీ ఒకతే నాకు ఆత్మీయురాలని చెప్పుకోవాలి. ఆమె ప్రవర్తన ముఖ్యంగా, నిస్వార్థ దృష్టితో మానవసేవ కంకితమయిన ఆమె మహోన్నత ఆదర్శం. నిత్యం నవ్వుతూ బాధాసర్పదష్టులకు ఉపశమనం కలిగించటంలో శ్రమ అనేది మర్చిపోయి కష్టపడే ఆమె విశాల హృదయం, ఎక్కడా ఎవరితోనూ ఏ సమయంలోనూ మనోవికారం ప్రదర్శించని ఆమె సభ్య సంస్కారాలూ నేను ఆమెను అభిమానించేలా చేసాయి. అమెరికా వచ్చాక నాకభిమాన పాత్రురాలయిన ఒకే ఒక వ్యక్తి లిల్లీ. ఆమెను కష్ట కాలంలో వదలి ఎలా వెళ్ళేది?

సంగతి అంతా విన్నతర్వాత సోఫియా బెరుకులేకుండా నాతో చనువుగా మాట్లాడ సాగింది. నేను లిల్లీని ఎత్తుకొని యింట్లోకి వస్తున్నపుడు నావంక కోపంగా చూచినందుకు క్షమించమని వేడుకొంది. లిల్లీని ప్రాణంకంటే ఎక్కువగా ప్రేమిస్తున్నానని ఆమెను ఎత్తుకురావటం చూచి ఏదో ఊహించి భయపడ్డానని చెప్పింది.

చిన్నప్పటి నుండి లిల్లీ వాళ్ళింట్లోనే ఉంటూ ఆమెను సొంత బిడ్డలా చూచుకొన్నదట. సోఫియాకు పిల్లలులేరు. తన భర్త పోయాక లిల్లీ యింట్లోనే ఉంటున్నానంది సోఫియా. లిల్లీని కన్నబిడ్డకంటే మిన్నగా కంటికి రెప్పలా చూచుకొంటున్నదని అర్థ మయింది.

పేరుకు వంట మనిషే కాని సోఫియా లిల్లీని పెంపుడు కూతురులా చూస్తుంది. లిల్లీ కూడా ఆమెను వంట మనిషన్న భావంతో కాకుండా ఆత్మీయురాలన్న భావంతోనే చూస్తూ ఉండేది. ఇంటికి కావలసిన ఏ సామాను కావాలన్నా కూడా సోఫియా కొనుక్కొని వచ్చేదట. అభరుకు బ్యాంకులో కూడా కొంత ఉమ్మడి ఖాతాలో డబ్బు ఉంచి సాధారణపు ఖర్చులకు సోఫియానే డబ్బు తీస్తూ ఉంటూందట. వంట మనిషిగా జీతం తీసికోవటం ఎప్పుడో మానివేసింది సోఫియా.

కన్నప్రేమను పెంచిన ప్రేమ మింగేస్తుందన్న సామెతకు సోఫియానే ఉదాహరణగా చెప్పవచ్చు.

దాదాపు రాత్రంతా నేనూ, సోఫియా—లిల్లీ మంచం పక్క చెరో సోఫాలో జాగారం చేసాము.

తెల్లవారిన తర్వాత లిల్లీలో ఏదో ఒక కదలిక మొదలయింది. కొద్దిగా కాఫీ డికాషన్ తీసికొనివచ్చి నెమ్మదిగా గొంతులో పోసింది సోఫియా. కాఫీ తాగాక కొద్దిగా కండ్లు తెరచి మళ్ళీ వెంటనే నిద్రలోకి పోయింది లిల్లీ. మధ్య మధ్య తోపెప్ తోపెప్ అంటూ కలవరించింది. ఆమె ఆ పేరు ఉచ్చరించినప్పుడల్లా ఉలిక్కిపడేది. సోఫియా బహుశ ఆ పేరు పీడకలగా మిగిలిపోయిన ఆమె జ్ఞాపకాలకు సంబంధించినదయి ఉండాలనుకొన్నాను.

ఆ రోజు పగలల్లా లిల్లీ స్మారక, అవస్మారక స్థితులమధ్య ఊగిసలాడింది. సాయంత్రం జెఫర్సన్ నికోలస్ మరలా వచ్చారు.

జరిగిన విషయం తెలిసికొన్నాక, మరలా సెడేటివ్ ఇచ్చి రాత్రి కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్ళారు.

హాస్పటల్‌లో తెలిస్తే అందరూ ఎగబడతారు కనుక ఎవరకూ తెలియజేయలేదని చెప్పాడు జెఫర్సన్.

రెండవ రాత్రి కనుక యిద్దరం మేలుకొని ఉండటం అసంభవమనీ అందువలన ఒకరి తర్వాత ఒకరం వంతుల ప్రకారం డ్యూటీలు వేసుకొని మేలుకొందామనీ అన్నాను. "సరేనంది సోఫియా" ముందామెను నిద్ర పొమ్మన్నాను. "సరేనంది" కాని లిల్లీని వదలి వెళ్ళలేకపోయింది సోఫియా

బ్లాక్ కాఫీ తాగుతూ అసందర్భమయిన కబుర్లు చెప్పుకుంటూ మధ్య మధ్య లిల్లీని వెళ్ళిచూస్తూ కాలం గడిపాము ఇద్దరమూ.

ఆ రాత్రంతా గాఢంగా నిద్రపోయింది లిల్లీ.

బాగా తెల్లవారిన తర్వాత కండ్లు తెరచింది లిల్లీ.

ఆమె కండ్లలో ఎప్పటి వైర్మల్యం, ప్రశాంతత చూచి నిట్టూర్పు విడిచాము నేను సోఫియా.

ఏమి జరిగిందన ప్రశ్నించింది లిల్లీ.

సోఫియాకు కనుసైగచేసి "ఏమీ జరగలేదు; సినిమాకు వెళ్ళి వస్తుంటే కాలుజారి పడ్డావు, మెడకు కంపించి (కన్‌కషన్) స్పృహ కోల్పోయావు. అందువల్లయి ముప్పయి అరు గంటలూ మీ ఇంట్లోనే ఉన్నాను నిన్ను వదలి వెళ్ళలేక" అన్నాను.

మొదట ఆశ్చర్యపోయింది లిల్లీ. తర్వాత ఏదో గుర్తుకొచ్చినదానిలా చిరునవ్వు నవ్వింది.

పరీక్షగా కొంతసేపు నా ముఖమూ, కొంతసేపు సోఫియా ముఖమూ పరీక్షించి చూచింది లిల్లీ.

సోఫియా ఎందుకో గదిలో నుండి వెళ్ళిపోయింది. వంటగదిలో పని వున్నదంటూ.

మంచం పక్కన బల్లమీద పెట్టివున్న మందు బిళ్ళలూ, ఇంజక్షన్ బుడ్లూ, సిరంజీ, ఇతర సరంజామా పరీక్షగా చూచింది.

సెడేటివ్ ఇంజక్షన్ పెట్టెలు చేతిలోకి తీసికోని పరీక్షగా చూడసాగింది.

ఆ ఇంజక్షన్లు ఏ పరిస్థితులో, ఏ రోగికి ఇస్తామో లిల్లీకి తెలియని విషయంకాదు.

కొంచెంసేపు లిల్లీ ముఖం వివర్ణమయింది ఆలోచనా భారంతో! జరిగిన విషయం తెలిసికోటానికామెకు ఎక్కువ సమయం పట్టలేదు.

ఆ పరిస్థితిలో ఏంమాట్లాడాలో ఎలా ప్రవర్తించాలో అని నేను అలోచించుకొనేలోపే లిల్లీ ముఖంమీద చిరునవ్వు వికసించింది.

[ఇంకా వుంది]

నేటి వనితల ప్రధాన సమస్యలు - వాటి పరిష్కారం -

రచన: వుయ్యూరు రత్నకుమారి

రచయిత్రి పరిచయం

మాపుట్టినిల్లు ఐతానగర్. మెట్టినిల్లు పెదకాకాని. నేను పి. యు సి వరకు తెనాలికాలేజీలో చదువుకున్నాను. 1970 లో పెండ్లితో చదువు ఆగిపోయింది. మా శ్రీవారు బిజినెస్‌చేస్తున్నారు. మాకు ముగ్గురుసంతానం.

1978 ఏప్రిల్ ప్రాంతంలో ఆంధ్రపత్రిక నిర్వహించిన వ్యాసరచన పోటీకోసం తొలి సారిగా ఒకవ్యాసం వ్రాశాను దానికి కన్సోలేషన్ బహుమతి వచ్చింది. మరోసారిగా మళ్ళీ మీ పత్రికలో పోటీకోసమే మరల వ్రాయడంజరిగింది. దీనికికూడా ప్రత్యేకబహుమతి లభించడం నా అదృష్టం. ఎపుడైనా ఏదైనా వ్రాయాలని ఉంటుందిగాని తిరిగిచక్కదు.

-వుయ్యూరు రత్నకుమారి

స్త్రీకి పుట్టినప్పటినుండి గిట్టేవరకు అన్నీ సమస్యలే. పుట్టగానే అయ్యో ఆడపిల్లపుట్టిందా! అని మంచకసగావ్యాఖ్యానించి సమాజంలోమహిళకున్న ద్వితీయశ్రేణి పౌరసత్వాన్ని గుర్తుచేస్తారు. మగవారిఆధిక్యతను ఈ మాటలలో ఎత్తిచూపుతారు. నేటిసమాజంలో ప్రపంచంలో ఎంతగా మార్పులు వచ్చినప్పటికీ స్త్రీపట్ల సమాజంవైఖరిలో వారి జీవనపరిస్థితి సమస్యలవిషయంలోమాత్రం అంతగా మార్పువచ్చినట్లు కనిపించదు స్త్రీకి పెళ్ళేపరమావధి అన్నభావం మనలో లోతుగా పాతుకుపోయినందున, ఆడపిల్లసుగుండెలమీది కుంపటిగాభావించి సాధ్యమైనంత త్వరగా ఆమెకు పెళ్ళిచేసి భారాన్ని దించుకోవాలనుకుంటారు ఈయత్నంలోనే పెళ్ళిచూపులపేరుతో సంతలోఎత్తుగా ఆమెను పదిమందికి చూపించడం కట్నం పేరిట బేరసారాలుజరగడం మామూలైపోయింది.

నేటిసమాజంలో వనితలు ఎదుర్కొంటున్న ప్రధానమైనసమస్యల గురించి చర్చించేముందు మహిళలను ప్రధానంగా మూడువర్గాలుగా పరిగణించవచ్చు. 1. విద్యార్థినులు - అవివాహితలు, (2) గృహిణులు (3)ఉద్యోగినులు.

స్త్రీలు ఏ వర్గానికి చెందినవారైనప్పటికీ, నేటిసమాజంలో వారు ఎదుర్కొంటున్న ప్రధానసమస్యలు ఆర్థిక, భావ స్వాతంత్ర్యంలేకపోవడం,సమాజంలో ద్వితీయశ్రేణి పౌరసత్వంమినహా, వారికి పురుషులతో సమానహోదా లేకపోవడం ఈ కారణాలవల్లనే స్త్రీపట్ల చులకనభావం, తేలికభావం ప్రదర్శింపబడుతున్నట్లు కనిపిస్తున్నది. ప్రభుత్వం ఎన్నో చట్టాలు చేసినప్పటికీ స్త్రీకి తన తల్లిదండ్రులఇళ్లలో పురుషునితోసమానంగా వాటాలభించడంలేదు. ఆర్థిక స్వాతంత్ర్యంలేని స్త్రీ ప్రతిఅంశానికి పురుషుణ్ణి పెండ్లికాకముందు తండ్రి లేదా అన్నను, పెండ్లైనతర్వాతభర్తపై ఆధారపడవలసివస్తుంది స్త్రీకి వివాహం కాకముందు ఆర్థికంగా ఎటువంటి స్థోమతు ఉండదు కనుకనే కట్నం ఎంతిస్తారు? కానుకలు ఏమిపెడతారు అన్న ప్రశ్నలు గొంతెమ్మకోర్కెలు మగపెండ్లివారినుండి విని బరించవలసి వస్తున్నది. ఇదేవిధంగా స్త్రీ భావాలకు మనదేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో- విలువలభించడంలేదు. స్త్రీ చదువువిషయం దగ్గర్నుంచి వివాహంవరకు ఆమెఇష్టప్రకారం జరగడం లేదనేచెప్పాలి. ఏమి చదవాలి? నుంచి ఎవరిని వివాహమాడాలి అన్న విషయం వరకు స్త్రీ తండ్రిపై ఆమె తండ్రో సోదరులో, చాలా తక్కువసందర్భాలలో ఆమె తల్లో ఎవరోఒకరు నిర్ణయం గైకొంటారు. పెళ్ళి నూరేళ్ళపంట అంటారు. జీవితాంతం కలసికాపురం చేయవలసినవ్యక్తి ఎటువంటివ్యక్తో అతని అభిమతాలు, అభిప్రాయాలుఎమిటో తెలుసుకునేఅవకాశం స్త్రీకి చాలాసందర్భాలలో లభించడంలేదు. అమ్మాయి నచ్చిందా అని పురుషుడిని అడుగుతారు గాని స్త్రీనిఅడగటం చాలా అరుదు.

స్త్రీ అభిమతానికి ఇక్కడ చాలా తక్కువ అవకాశం వుంటుంది. పెండ్లైన తరువాత భర్తఇష్టాయిష్టాలకు అనుగుణంగా స్త్రీ నడుచుకోవాలి. భార్య భర్తలిద్దరుపరి మధ్య సరైన అవగాహనవుంటే పరవాలేదు అయితే చాలా సందర్భాలలో ఇది లోపించినట్టు కనిపిస్తుంది. కట్నం పూర్తిగా ఇవ్వలేదనో, బాగా తక్కువ ఇచ్చారనో ఆరడిపెట్టడం స్త్రీలు ఆత్మహత్యలకు పాల్పడటం మనం తరచు వింటూనే ఉన్నాం. సమాజంలో జీవచ్ఛవంలా అమెది ద్వితీయశ్రేణి పౌరసత్వమే.

ఇవి గాక బదువుకున్న స్త్రీకి లోద్దు సైనా రోమియోల బెడద, గృహిణికి తన అర్తగాడు ఇతర ఇటుంబ సభ్యులతో సర్దుకుపోవడం, పట్టణాలలో ఐతే గృహవసతి, ఉద్యోగినికి అటు ఆఫీస్‌డ్యూటీ, ఇటు ఇంటిదాకిరి నిత్యం ఎదురయ్యే సాధారణ సమస్యలు. వీటన్నిటికి స్త్రీపట్ల సమాజంలో ప్రస్తుతమున్న వైఖరే ముఖ్యకారణం.

పరిష్కార మార్గాలు

స్త్రీకి పురుషునితో సమానంగా ఆస్తి హక్కు కల్పించిన నాడు ఆమెకు ఆర్థిక స్వాతంత్ర్యంతోపాటు భావ స్వాతంత్ర్యం కూడా లభిస్తుంది, ఆరిక స్వాతంత్ర్యం లభించిననాడు తన అభిప్రాయాలు, అభిరుచులకు అనుగుణంగా తనజీవితాన్ని మలుచుకోగల్గుతుంది. చదువుకాని వివాహంకాని తనకు నచ్చినపంథాను అనుసరించగల్గుతుంది. సంసారం అంటే స్త్రీ పురుషులిద్దరూ సమానమేనన్న భావం పురుషులలో పెంపొందాలి. వనితల అభిప్రాయాన్ని కూడా గౌరవించాలన్న భావం ఆమెకు ఆర్థిక స్వాతంత్ర్యం లభించిననాడు పురుషులలో తప్పకుండా కల్గుతుంది.

వరకట్న నిషేధాన్ని రూపుమాపడానికి ప్రభుత్వం ఎన్ని చట్టాలుచేసినా ప్రయోజనం వుండడంలేదు దీనికి కారణం స్త్రీ పట్ల సమాజం వైఖరిలో మార్పురాకపోవడమే. స్త్రీకి వివాహమే పరమావధి అన్న వైఖరి కూడా మారవలసి ఉన్నది. ఆమె అవివాహితగా ఉంటూ, ఉద్యోగమూ, పరిశ్రమానడుపుకోగల అవకాశాలను ప్రభుత్వం కల్పించాలి. స్త్రీ తన కాళ్ళపై తను నిలబడినినాడు సమాజంలో ఆమె గౌరవం ఇనుమడిస్తుంది.

ఆర్థిక స్వాతంత్ర్యం, భావ స్వాతంత్ర్యం ఉన్ననాడు గృహిణిగా కూడా స్త్రీ ఆత్మగౌరవంతో జీవించగలుగుతుంది. సమాజ లో పురుషులతో పాటు స్త్రీలకు కూడా సమాన హోదా, గౌరవం లభించిననాడు స్త్రీ ఎదుర్కొంటున్న సమస్యలు వాటంతట అవే పరిష్కారమౌతాయి. ఆర్థిక స్వాతంత్ర్యమే అన్ని సమస్యలకు పరిష్కారము.

రూ. 150 లు బహుమతి పొందిన వ్యాసం

సంస్కృత క్రియలు

(రచయిత: వ్యాకరణ విద్యాప్రవీణ శ్రీకండ్లకుంట ఆళహసింగరాచార్యులు, ఎం.ఏ,బి.ఇడి. డెమ్మీసైజు 165 పుటలు. వెల 5 రూ. ప్రచురణ—ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, కళాభవన్,సైఫాబాద్, హైదరాబాదు—4.)

భారతదేశానికి స్వాతంత్ర్యంవచ్చినతర్వాత దేశ భాషలతో పాటు సంస్కృతానికి కూడా ప్రచారం ఎక్కువయినది. రేడియో వార్తలు సంస్కృత భాషలోకూడా వస్తూవున్నవి. సంస్కృత భాషలో తగినంత ప్రవేశం లేనివారికి పదాల అర్థమయినా క్రియాపదాలు అర్థం కావడం కష్టం. సంస్కృతంలో ప్రసారమవుతున్న రేడియో వార్తలను వినాలనే కుతూహలం చాలామందికి ఉంటుంది. ప్రసారంచేసే వారు ఉత్తర దేశీయ విద్వాంసులగుటచేత వారి వాక్యరచనమనదేశస్థులైన సంస్కృతపండితుల వాక్యరచనకు కొంతభిన్నంగా కానవస్తుంది. అందువల్ల ప్రసారితాలయిన సంస్కృతవాక్యాలలోని క్రియాపదాలను సులభంగా అర్థం చేసుకునేటందుకు ఈ పుస్తకం రచించబడినట్లు దీని "తొలిపలుకు"లో చెప్పబడింది. ఇట్టి పుస్తకాన్ని రచించనేసి ప్రకటించాలనే సంకల్పం ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారికి కలిగినది. అకాడమివారు హైదరాబాదు ఆకాశవాణిలో పనిచేస్తున్న విద్వాంసులు శిరోమణి, కేశవ పంతుల నరసింహశాస్త్రిగారిని, దానికొక ప్రణాళికను ఏర్పరచనలెనని కోరిరి. వారు తయారు చేసిన ప్రణాళిక ననుసరించి యిది రచించబడినది.

రచయిత వ్యాకరణ శిరోమణి పట్ట భద్రులు. ప్రాచ్యకళాశాలలో అధ్యాపకులైన అనుభవజ్ఞులు.వారు కొన్ని వేలపాటు రేడియో వార్తలలోని క్రియాపదములను సేకరించి, పరిశీలించి గ్రంథ రచనకు పూనుకొన్నారు. ఇందులో మొదటిప్రకరణంలో ధాతు,క్రియా, పరస్మైపద— ఆత్మనేపద— కర్తర్థక— కర్మార్థక క్రియలు సామాన్యముగా వివరింపబడినవి. రెండవ ప్రకరణంలోని మొదటి అనుబంధంలో వార్తలలో వస్తున్న సామాన్య క్రియలు, రెండవ అనుబంధంలో ఉప సర్గలతో కూడిన క్రియలు వివరించబడినవి. గ్రంథం చివర వాక్యాలలోని క్రియా పదములు పట్టిక, కృదంతముల పొక్కయు,అవ్యయాలు విశిష్టములైన కృతంతముల పొక్కయు, పట్టిక ఈయబడినవి. ఈ పుస్తకాన్ని బాగా అవగాహన చేసుకుంటే రేడియోలో ప్రసారం అవుతున్న సంస్కృత వార్తలను సులభంగా అర్థం చేసుకోవచ్చును.

— బులుసు వెంకటరమణయ్య

ఎండమావిలో నీరు

(నండూరు సుబ్బారావు, యం. శేషచలం అండ్ కో., మచిలీపట్నం, రూ. 3.50.)

డాక్టరుగా అతి ప్రశాంతంగా, హాయిగా జీవితం గడపుతూన్న ఆనంద్ రాజకీయాలలో దిగి, నంత్రి అయి, సర్వనాశనమయిన వృత్తాంతమిది యిదివృత్తాంతం.

రచయిత రాజకీయాలనూ, అందున్న కిడులనూ భూతద్దంలో చూపారు. ఆనంద్ రాజకీయాలలో చేరినంతమాత్రాన ఆయన భార్య మహిళామండలిని తలకెత్తుకోవాలని గానీ, తలకు చుట్టుకోవాలనిగానీ, ఇల్లాలుగా తన కర్తవ్యం మరచి సంచరించాలని గానీ, కొడుకు కొరగాకుండా పోవాలనిగానీ, కూతురు బ్రతుకు పాడుచేసుకుని ఆత్మహత్య చేసుకోవాలని గానీ రూల్లేదు. ఇదంతా తాను రాజకీయాల్లో దిగినందువల్ల ననుకోడం కన్నా ఇంటియజమానిగా, తండ్రిగా, భర్తగా తన కర్తవ్యం సరిగా నిర్వహించనందువల్లననుకోవడుకదా!స్వయంతోర్కరి, పరాంస్తారయతి అన్న ఆర్యోక్తి ప్రకారం తనను తాను కాపాడుకోలేని వాడు ఇతరున్ని కాపాడలేడు. పైగా దైవికంగా పతనమవడానికి గర్భగుడైనా అనుకూలమైన ప్రదేశమే అవుతుంది.

కథ అతిక్లుప్తమయినందువల్ల చదువరిని, సంవృత్తి పరచదు. చెప్పదలచు కున్న విషయం కోసం రచయిత మరికొన్నిపేజీలు వాడుకునుండుంటే బాగుణ్ణు.

80 రోజుల్లో భూప్రదక్షిణం

మూలం:జూల్స్‌వెర్న్.అనువాదం:ముళ్ళపూడి వెంకట రమణ. నవోదయ పబ్లిషర్స్: విజయవాడ: వెల:15.00.

ఈనవల జూల్స్‌వెర్న్ భూగోళవిజ్ఞానానికో చక్కని నిదర్శన. పదమవు తూన్నంతసేపూ రచయిత మనని భూప్రదక్షిణం చేయించినట్టే అనుభూతి పొందుతాం. కథ నాయకుడు ఫీలియస్ ఫాగ్ ఒక అసాధారణ వ్యక్తి. ఆతని వ్యక్తిత్వం వంటి వ్యక్తిత్వం మరెక్కడాచూడలేమేమో. ఆతని వ్యక్తిత్వం, తత్వం ఎట్టి సందర్భంలోను పొడవకుండా రచయిత చూశారు.

అనువాదకుడు ముళ్ళపూడివెంకటరమణ తనకు గల భాషాధికారాన్ని ప్రతి అక్షరంలోను సరూపిస్తూ మూలకథదర్పంపోకుండా అతినునిసి హాస్యాన్ని గంభీర సన్నివేశాలనేనూ సాగనుగా, గడుసుగా నడిపారు. ఈ నవల పదువుతూంటే అదిఅనవాదమని నీమాత్రమయినా అనిపించదు.సామాన్య అనువాదానికోసారి జరగవలసిపోదేమో.అలా సహజంగా,దర్పంగా మన్నితంగా,హాస్యంగా గంభీరంగా చకచకా పరిలసిస్తూ నడుస్తూ ఇంతా వేగంగా 335పేజీలూతిరగడంతాంతా. అనువాదం వాళ్ళన్నా దివెంకటరమణ అని వుత్తరం మొదటిపేజీలో వేశారు. అంతకన్నా తెలుగు వాళ్ళన్నదూడి వెంకటరమణ అనివేసుంటే సహజంగా వుంటుండేది. అప్పుంబావా చేసికొని చదివి ఆనందించాల్సిన నవల ఇది.

— భూపతి

గ్రంథసమీక్ష

శ్రీకృష్ణ చరిత్రము

(ప్రథమ భాగము: రచన : నిర్మలం అను శ్రీ అజ్జరపు వెంకటరావు, డెమ్మీ 29 692 పుటలు, వెల రూ 40లు, ప్రకాశకులు : శ్రీ బాలానంద పబ్లిషింగ్ హౌస్, శ్రీరామనగర్, రాజమండ్రి—5, అశోక్ నగర్,ఏలూరు.)

మనలో చాలామంది భాగవతాన్ని చదువుతూ ఉంటారు. ఆ చదివేవారిలో చాలామంది శ్రీకృష్ణుని బాలక్రీడలను, అద్భుత కృత్యాలను తెలిసికొని ఆనందించి తృప్తిని పొందుతారు. శ్రీకృష్ణపరమాత్మ తత్త్వాన్నీ, మానవులు తరణోపాయమైన పారమార్థిక తత్త్వాన్నీ గ్రహించే జిజ్ఞాస ఉన్నవారు చాలా తక్కువ. ఆ తత్త్వమంతా భాగవతంలో ఇమిడిఉన్నది. తత్త్వజిజ్ఞాస కలవారు మహనీయులైన తత్త్వవేత్తల ఉపదేశం వల్ల తత్త్వజ్ఞానాన్ని పొందగలుగుతారు. జిజ్ఞాసలేని వారికి ఉపదేశం వల్ల ప్రయోజనం ఉండదు. అట్టి జ్ఞానాన్ని పొంది రచనా పాటవం ఉన్నవారు అట్టి గ్రంథాలను రచించి తమ్మూలంగా జనసామాన్యానికి తత్త్వజ్ఞానాసక్తిని కలిగిస్తున్నారు. అట్టి రచనలలో ఈ "శ్రీకృష్ణ చరిత్ర" ఒకటి.

'శ్రీకృష్ణ చరిత్ర' రచయిత అజ్జరపు వెంకటరావుగారు తీరికలేని ప్రభుత్వోద్యోగాన్ని నిర్వహిస్తూనే, సుప్రసిద్ధమైన ఆధ్యాత్మిక జిజ్ఞాస ప్రేరణ చెయ్యగా శ్రీబాలానందస్వామివారి నాశ్రయించి, వారి వాత్సల్యాన్ని చూరగొని, ఆయన ప్రబోధంవల్లఅనేక తాత్త్విక విషయాలను గ్రహించారు. ఆయనచే "నిర్మలం" అని పిలువబడేవారు.

తాను గ్రహించిన తాత్త్వికాంశాలను ఆయన శ్రీకృష్ణుని చరిత్రను ఆధారంగా చేసుకుని యీ గ్రంథ రూపంగా అందజేస్తున్నారు.

శ్రీ లక్ష్మణయతీంద్రులు చెప్పినట్లు ఇది "పరమ హీనమైన వేదాంత తత్త్వాన్ని సుబోధకంగా వివరిస్తూ కృష్ణావతారంలో ముడి వేసుకున్న ధర్మసూక్ష్మములను అత్యంత నైపుణ్యంతో విప్పి చెబుతూ అజ్ఞాన గోపాలానికీ అవగతం అయే విధంగా సులభ సుందర శైలిలో"రచించబడిఉన్నది.

రచయిత అనేక గ్రంథాలను పరిశీలించి భాగవతంలో కావలసిన అనేక సంగతులనన్నవి ఇందులో సమకూర్చి ఉన్నారు. ఇందులో 34 అవతారిక కలలో శ్రీ అజ్జరపు నారాయణ శాస్త్రి నుండలుకొని పలాయనం వరకూ విశేషాంశాలతో కూడ కథాంశం ఉన్నది. ఇదియా గ్రంథంలో మొదటి భాగం మాత్రమే. ఇతర భాగాల్లో తక్కిన అంశాలు ఉంటాయనుకోవచ్చు. దీని ముద్రణకు తిరుమల—తిరుపతి దేవస్థానాలలోవారి ఆర్థిక సహాయం అభించింది. ముద్రణ మేలు కాగితాలపై చక్కగా సాగింది. రచయిత యొక్క స్వీయ సమాచారంతో పాటు శ్రీ బాలానందస్వామివారి విశ్వాసపాత్రులు "విశ్వాసం" గాదం. అప్పారావు నాయుడుగారిని గురించి కూడా ఉన్నది. శ్రీ స్వామివారు మున్నగు వారి ఛాయాచిత్రాలు కూడా ఇందులో చేర్చబడినవి. దీని తర్వాతి భాగాలు కూడా శీఘ్రంగా వెలువడ గలవని ఆశిస్తున్నాను.

— "ఆంగీరస"

దినఫలం

19-10-1982 మంగళవారం

శకసం. 1904 ఆశ్వయుజం- 27

* మేషం: పైకి బాగానేనిపిస్తూ ఏవనీ సానుకూలంచేయనివారు ఉంటారు బాగా అజమాయిషీ వ్యాపారరంగాన చేయగల అవసరమున్నది. సాటివారిపోటీని ఎదుర్కొనవలసిఉంటుంది.
* వృషభం సాధ్యమైనంతవరకు. ముఖ్యబంధువులతో ఘర్షణపడకుండా ఉండవలే అదాయమున్నది,చాలమంది ప్రయత్నించాలిగాని అప్పులు వసూలు చేయగలరు.
* మిదునం : ధనలోపంరాదినం నూతనవ్యాపారానికిఅనుకూల నూతన విషయాలు తెలిసికొనే అవకాశంగల దినం. మొగమాటలకుపోయి ఊరకయితరులకు ధనంయివ్వటం తగదు.
* కర్కాటకం : మధ్యవర్తులద్వారా కొన్నివ్యవహారాలు పరిష్కరింపబడగలవు కోర్టువ్యవహారాలు ఎవరికిన్నా ఉంటే మకిరంగా పరిష్కరింపబడగలవు.
* సింహం : దినలబ్ధి సభాగౌరవం పత్రికాగౌరవం యిత్యాదులందు చాలమందికి అవకాశముంటుంది. ఎవరికో నైనా వాగ్దానానికిగే అవకాశాలుంటాయి, అందునేత మౌనమేమంచిది.
* కన్య : ధనాదాయమున్నది ప్రజారంగంలో ఏదోపేరు బడుగనున్నది. అప్రయత్నంగాకొందరికు దానాదాయం చేకూరే అవకాశమున్నది.
* తుల : రాజకీయంగా చాలమందికి సదవకాశాలుంటాయి, ప్రతివిషయంలో చొరవ ఎర్పడుతుంది. పత్రికాప్రకటనకర్తలకు, భారీవ్యాపార చేయ[illegible] అనుకూలమే.
* వృశ్చికం బంధువిరోధమో మిత్రులను దూరంచేసికొనుటకో అవకాశాలుంటాయి. ఎంత జాగ్రత్తగాఉంటే అంతమంచిది అవకాశవాదులను దగ్గర చేరనీయకుండి.
* ధనుస్సు : పదిమందిలో పేరుప్రతిష్ఠలు అతిశయించేఅవకాశం రచనా విధానంలో మెలుకలిగేఅవకాశం విలువగలవస్తువులు సేకరించుకొను అవకాశంగల దినం.
* మకరం : ప్రతిభాసంపత్తులు కనిపిస్తాయి. నాలువిధాలా ఆదాయం కూడి వస్తుంది. చూటల నేర్పరితనంతో కొన్ని వ్యవహారాలందు మేలుపొందనున్నారు.
* కుంభం : అవసరాలకు, ఎలాగైనా ధనం సమకూడుతుంది. సభాగౌరవం, పత్రికాగౌరవం పదిమందిలో పేరు ప్రతిష్ఠలు అతిశయించటానికి అవకాశాలుంటాయి.
* మీనం: ధనలోపంవలన బాధపడరుగాని, ఆరోగ్యలోపంవలన యిబ్బందిపడకమానదు. దాంపత్యంగా చేతికందనిధనం అప్రయత్నంగాఅందటం అన్నింటా అనుకూలవాతావరణం ఏర్పడటం గమనించగలరు.

విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

హృదయం

ధూమం, మద్యం, అధికపులవణం క్రొవ్వుపదార్థం, అధికపు బరువు పెంచును భారం, నీవ్వాదయానికి గుండెవ్యయ్యలగు,బ్రతుకుబండలగు. లమ్మయ్యాయామం, తక్కువ తిండి ఉప్పు, నెయ్యి, క్రొవ్వుకు దూరం మాంసం, దనూ వలదని భారం భారం మానుము, మద్యం పీడుము.

కొవ్వూరి రామచంద్రరావు.

పల్లెసీమ శీర్షికకు రచనను పంపేవారు జతపరచవలసిన కూపన్

..... కత్తిరించారి .....

పేరు.....

చిరునామా.....

.....

.....

ఊరు.....

.....

జిల్లా..... పిన్ .....

భారతి

అక్టోబరు 1982 సంచిక

చెట్టు ప్రాణం మట్టిలో ఉంది	శ్రీ కె వి. రమణారెడ్డి
యజ్ఞానికి రండి —	జ న జ్వా ల
అనిపిస్తున్నది అబద్ధం అని	"
సౌందర్యం - కళలో, జీవితంలో	కన్నడమూలం : శ్రీ చెన్నవీర కణవి
	అనువాదం : శ్రీ జానమద్ది హనుమచ్ఛాస్త్రి
నగరంలో నీడ	శ్రీ ఎన్. సంజీవ్
గతం - కర్తవ్యం	డా॥ కొర్లపాటి శ్రీరామమూర్తి
మైలమ భీమన	ఒరియా మూలం : బికాస్‌దాస్
	అనువాదం : జ్యోత్స్న
ప్రేమ లేఖ	శ్రీ చింతలపాటి వీర నీలకంఠ కుటుంబరామశాస్త్రి
	శ్రీ చింతలపాటి వేంకటసోమదీక్షితులు
క్రియాధికమాస నిర్ణయము	శ్రీ పిడపర్తి చినకృష్ణమూర్తిశాస్త్రి
	శ్రీ పిడపర్తి సుబ్రహ్మణ్యశాస్త్రి
విజయదశమి-దీపావళి నిర్ణయము	శ్రీ పులికంటి కృష్ణారెడ్డి
మా ఊరు	శ్రీ వసంతరావు వేంకటరావు
అధునిక విజ్ఞానం ఎటు పోతూంది?	డా॥ కొండూరు వీరరాఘవాచార్య
మరి కొందరు విశ్వబ్రాహ్మణ కవులు	
బనవని కుటుంబ వ్యక్తులు -	శ్రీ రేకళిగుంటం వీరయ్య
కొటుంబిక జీవన విశేషములు	
కేంద్రకామాలు జీవరహస్య కీలకాలా?	డా॥ గుమ్మనూరు రమేష్‌బాబు
శారదా నవరాత్రులు	శ్రీ సోమసుందర్
బౌద్ధ తామ్రకరండవ	శ్రీ మునుసూరి సాంబశివలింగమూర్తి

వెల రూ. 4.00

కళాకారుడు నరసింహరాజుకు సన్మానం: విజయ బాలానందం ఆదర్శం

హైదరాబాద్, అక్టోబరు 18: విజయబాల బాలానంద సంఘం వారు జానపద నృత్య దర్శకులు శ్రీ నరసింహరాజును ఇటీవల ఘనంగా సన్మానించారు. రవీంద్ర భారతిలో జరిగిన ఈ సభకు ఎక్సైజు శాఖమంత్రి శ్రీ ఐ. రామకృష్ణరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర నృత్య అకాడమీ కార్యదర్శి శ్రీ సి. పార్థసారథి సభకు అధ్యక్షత వహించారు. ప్రముఖ సినీ హాస్య నటుడు శ్రీ రాజబాబు, వంశీ ఆర్ట్స్ కార్యదర్శి శ్రీరామరాజుకూడా పాల్గొన్నారు.

శ్రీ నరసింహరాజును బాలానంద పరిషత్ తరఫున మంత్రి సన్మానిస్తూ "మరుగునపడి ఉన్న నరసింహరాజు వంటి కళాకారుని సన్మానించి విజయ బాలానంద సంఘం వారు ఇతర సాంస్కృతిక సంఘాలకు ఆదర్శమయ్యారు" అన్నారు. బాలానంద సంఘం వారు ఈ రోజుకన్న ముందు కళాకారుని ప్రేక్షకులకు పరిచయం చేశారని శ్రీ పార్థసారథి అన్నారు.

అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో సుమారు 60 మంది బాలబాలికలు పాల్గొన్నారు. ఎక్కడా విరామం లేకుండా ఒకదాని తర్వాత ఒకటి అంశాన్ని ప్రదర్శించి, పెక్కు కలర్ పిక్చరాలనిపించారు. శ్రీ నరసింహరాజు కూర్చిన జానపద నృత్య నాటిక "సింగన్న విజయం" బాగా నృత్యం ప్రేక్షకులను అకట్టుకున్నాయి. చిన్నపిల్లల సవర నృత్యం, సాగర నృత్యం ముద్దుగొలుపాయి. ఈ కార్యక్రమంలో విశేషం ఇన్నిరోజులూ తెర వెనుక నుండి బాల బాలికలను పాటలలో చక్కగా తీర్చిదిద్దిన నందు నాట్య నిర్వాహకులుకూడా తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించడం. కోశాధికారి శ్రీమతి మనోరమ, కుమారి లక్ష్మి, వంటి పాడీనలలితగీతాలు వైవిధ్యంతో కన సొంపుగా ఉన్నాయి. కార్యదర్శిని శ్రీమతి అమ్మల సత్యవతి నిర్వహించి, అధ్యక్షురాలు శ్రీమతి శ్రీదేవి, కుమారి వాణి నీడాకాయిద్యాలు చీమల విందుగా ఉన్నాయి. విసుగులేకుండా ఉత్సాహంగా యీ కార్యక్రమం సాగింది. తొలుత శ్రీ బడికీవాధరావు స్వాగతం చెప్పారు. శ్రీ శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు.

అదిలాబాద్ జిల్లా ఉపాధ్యాయ సంఘం

అదిలాబాద్, అక్టోబర్ 18: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అదిలాబాద్ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు- శ్రీ అగ్గి సుగుణాకరరావు, ఉపాధ్యక్షులు- శ్రీ లక్ష్మయ్య, శ్రీ ఎం. హనుమానులు, కార్యదర్శి శ్రీ ఎస్. ముకందరావు, సహకార్యదర్శులు శ్రీ ప్రభాకర్, శ్రీ హనుమంతరావు లారి. శ్రీ చంద్రమౌళి కోశాధికారి -శ్రీ వి. నారాయణరావు.

తాండూరు మున్సిపల్ చైర్మన్పై అవిశ్వాస తీర్మానం

తాండూరు, అక్టోబర్ 18: తాండూరు మున్సిపలిటీ చైర్మన్ శ్రీ పి. ఆనందరెడ్డిపై 14మంది సభ్యులు అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టారు. ఈ తీర్మానంపై ఈ నెల 21న వోటింగ్ జరుగుతుంది. ఈసమావేశానికి వికారాబాద్ సబ్‌కలెక్టరు శ్రీ బి.వి.సుబ్బారావు అధ్యక్షత వహిస్తారు.

మున్సిపలిటీ కౌన్సిలర్లు సభ్యుల సంఖ్య 20.

జంట నగరాలలో వనితల సమస్యలు

ఉద్యోగినులు-గృహసమస్య

"ఎవండీ పేపరో ఇల్లు బాగావుందని వేళాయ గదా! వోర్డును చూపిస్తారా?" అని అడిగితే అనుమానంగా చూస్తూ "ఏమిటీ మీ రొక్కరే వుంటారా?" అని ఇలు గలవాళ్ళు అడిగటం పరిపాటి అయిపోయింది. జంటనగరాలలో పెళ్ళయిన మహిళలకే అంటె భర్తతో వుంటూ వుద్యోగం చేసే వారికి యిళ్ళు దొరుకుతాయి కాబోలనిపిస్తోంది. గాని పిల్లలేక ఉద్యోగిరీత్యా, ఒంటరిగా వుండే వుద్యోగినులకు మాత్రం కష్టమని అన్పిస్తోంది. పోనీ దొరికిందికదా అని వంతోపేసే అద్దెలు బాబోయ్! తలూపాలా వద్దంటున్నాయ్! అన్నంటికి దగ్గరున్నటువంటి కోలీలో యిళ్ళు అసలు దొరకవు పొదున్న పాలే అయితే గిండీలో గిగిపోతున్నారు. ఇంకా సెకండ్ బెస్ అయినటువంటి నల్లకుంట, చిక్కడ్‌పల్లి, విజయనగర్ కాలనీ, విద్యానగర్, మలక్‌పేట వంటి ప్రాంతాలలో ఒక చిన్నరూమ్‌వున్న పోర్షన్, దీన్ని, ఇలుగలవళ్ళు విశాలంగా ఒక పెద్దహాలు అని అంటారను కొంది, మూడు వందలనాకా అద్దె ఎలుకరోంది. అక్కడ్నుంచి మరి పాస్ తీసుకొని ఆఫీసుకు వస్తే 375 లాకా ఖర్చవుతుంది. ఏ 600 లో 500 పద్దు ఇద్దోగిని 375 యింటికి, బస్సుకి బడ్జెటేస్తే మరి మిగిలిన నిత్యావసరాలకు పోను, యింటికి ఏమాత్రం వడపించ వంపేంది గలుగుతుంది.

పోనీ కాస్త అద్దె తక్కువున్న యిలు చూదాం అనుకుంటే, అవికూడా దొరుకుతాయనుకోండి, కానీ మరీ నిర్మానుష్యం ప్రాంతాలో కాస్త సూర్యోస్తమయం అయితే అటువేపు వెళ్ళలేం, అటువంటివే. మరి యీ దిరిసుకోసం దాటిన తిరుగాత యిళ్ళన్నీ, బస్సు దిగిన తిరువాత మరీ బిత్తుకు బిత్తుకు మంటూ పరుగెత్తాల్సిందే కాని, మనస్థిమితంగా నడవలేం. కాని అలా అని రోజూ ఆఫీసునుంచి వర్కితన తీసుకొని రాలేంకదా తోందరగా! యీ సమస్య అది ఒంటరిగా హైద్రాబాద్‌లో వస్తేనే, మహిళకు ఓ కాసం అన్నమాట. అయినా యీ రోజుల్లో ధరలు పైపైకి పోతున్న రోజుల్లో ఒక్కరి సంపాదనమీద కుటుంబం నడవడం కష్టం కదా! అందులో తాను వుంటూ, తన్నుపోషించుకొని యింటికి డబ్బు పంపాలనే కుటుంబ బాధ్యత గలవారి పని తిప్పలుకంటే కడుపు తరుక్కుపోతుంది. మరి ప్రభుత్వంవారు యీ సమస్యకు పరిష్కారం చెయ్యరా? అని అన్పిస్తోంది.

జంటనగరాల్లో వున్న వర్కింగ్ వుమన్స్ హాస్టళ్ళు జంటనగరాల్లో వస్తేస్తున్న మహిళల అవసరాలు సరిపోతాయా? అని ప్రశ్నిస్తే, లేదు అని అన్పిస్తోంది.

ఒంటరిగా వుంటూ జంటనగరాల్లో పనిచేస్తున్న వుద్యోగినులకు "సాంఘిక భద్రత" తో పాటు, నివసించడానికి సమకూరియినటువంటి హాస్టల్సు ప్రభుత్వం మరికొన్ని చేపట్టాలి. మెస్ అలౌండ్ మెంట్ చేయక పోయినా, అన్నింటికీ దగ్గర్లో వుండే ప్రదేశాలలో స్థలాలను కొని యీ హాస్టళ్ళు కట్టించడం ఎంతైనా అవసరం.

పైజయంతి,
5-1-563, ట్రూప్‌బజార్, హైద్రాబాద్-500 001

బీహార్ శాసనసభ్యుల రహస్యపర్యటన

జనగామ, అక్టోబరు 18: బీహార్ రాష్ట్రానికి చెందిన 5 గురు శాసనసభ్యులు శ్రీ కె. సి. జైన్ అధ్వర్యంలో ఈనెల 9న జనగాము చేర్యాల నియోజక వర్గాలలోని వివిధ గ్రామాలు పర్యటించారు.

ప్రజలతో శాసనసభ్యుల పలుకుబడి గురించి, ఈ ప్రాంతంలో తెలుగుదేశం ప్రభావం గురించి వివిధ వర్గాలకు చెందిన ప్రజలతో చర్చించారు.

మంచినీటి బావులవద్ద బోరింగుల వద్ద నీళ్ళకోసం గుమిగూడిన వారి వి ఎండిన చెరువులను పోలాలు తిరిగివచ్చడం కూడా జరిగింది,

త్వరలో శాసన సభకు ఎన్నికలు జరుగుతున్నందున వారు ఇక్కడి పరిస్థితిని మదింపు చేయడా? కె ఈ విధంగా పర్యటకు వచ్చి వుంటారని పలువురు భావిస్తున్నారు.

తమ వివిధ గ్రామాలలో ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నామని, ఇక్కడి కరువు పరిస్థితిని గూర్చి గమనించామని ఈ విషయాలన్ని ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి వీటి పరులు శీఘ్రంగా చేయబడేలా చూస్తామని శ్రీ జైన్ అన్నారు.

కరీంనగర్‌లో 56 వేల నిరుద్యోగులు

కరీంనగర్, అక్టోబరు 18: జిల్లాలోని ఎంప్లాయ్ మెంట్ ఎక్స్ ఛేంజీలో అగస్టు నెలాఖరు వరకు 56 883 మంది నిరుద్యోగులు తమ పేర్లని నమోదు చేయించుకున్నట్లు ఎంప్లాయ్ మెంట్ ఆఫీసరు శ్రీ జి. త్రివేణి వారు గుప్త తెలిపారు.

శ్రీ గుప్త విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇందులో రెండు వేల మంది మహిళా నిరుద్యోగులు ఉన్నారని తెలుపుతూ 23,336 మంది మెట్రిక్యులేట్స్, 4,016 మంది పట్టభద్రులు, 861 మంది టెక్నికల్, 87 మంది సైనో గ్రాడ్యుట్లు 57 మంది జి. ఇ. డి. శిక్షణ పూర్తి చేసినవారు, 201 మంది ఎస్ ఈ బి టీ లు, 3 3 మంది సాంకేతిక డిప్లొమా హోల్డర్లు వున్నట్లు పేర్కొన్నారు మొత్తం 30 వేల మంది వివిధ తరగతుల ఉద్యోగాల కోసం తమ పేరు నమోదు చేసి కున్నట్లు కూడా తెలిపారు. (హి స.)

కాచారం చెరువు మరమ్మత్తుకు విజ్ఞప్తి

కరీంనగర్, అక్టోబరు 18: పెద్దపల్లిలో కురిసిన భారీవర్షాల వల్ల కాచారం గ్రామంలో చెరువుకు గండిపడిందని ఈ చెరువు క్రింద గల పంట పొలాలకు బాగా నష్టం వాటిల్లి పట్టు బాధితుడు కిసాన్ సంఘ్ మెట్‌పల్లి తాలూకా శాఖాధ్యక్షుడు శ్రీ ఎం ధర్మారావు తెలిపారు.

చెరువుకట్ట తెగిపోవడంవల్ల పంట పొలాలలో ఇసుక మేటలు పడివున్నాయని. రంగాపురంలోని పంట పొలాలకు అపారనష్టం వాటిల్లినట్లు తెల్పిరైతు సమస్యలను పరిష్కరించి అయన పేర్కొన్నారు పొలాలలో పేరుకుపోయిన ఇసుక మేటలు, పట్టి దబ్బలు తొలగించుకోవడానికి రైతులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయాలని ఆయన కోరారు.

చెరువుకట్ట మరమ్మత్తులో జాప్యం జరిగితే పోసిన కొత్తకట్ట అణగిపోవడం వల్ల గండిపడి తెగిపోయిందని వెంటనే కట్ట నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చెరువుకట్ట తెగిపోవడంవల్ల ఈ చెరువు క్రింద ఇప్పటికే మోటార్లు, రాట్లు మునిగిపోయాయన్నారు. (కిం)

నీటి తీరువా ఆధారంగా కరెంట్ మోటర్లపై పన్ను వసూలుకు వినతి

కరీంనగర్, అక్టోబరు 18: ఆయకట్టు క్రిందగల పంట పొలాలకు నీటి తీరువా అధారంగా పన్ను నిర్ణయిస్తున్నట్లు, కరెంట్ మోటార్లతో బావుల క్రింద పెద్దగా పనున్న తులు మండి కూడా అంత మొత్తాన్ని వసూలు చేయాలని రాష్ట్ర కిసాన్ వ్యాయవాదుల సంఘాధ్యక్షుడు శ్రీ సి. అనందరావు ప్రభుత్వాన్ని కోరారు.

రైతులు ఎండాకి పొడుగునా కష్టపడి పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధరలు లభించడం లేదన్నారు. వ్యవసాయ కూలీలకు కనిపిస్తున్న వేతనాలు అసలు జీతాలని అయన కొట్టిపారేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడమే కిసాన్ వ్యాయవాదుల సంఘం లక్ష్యమని అయన అన్నారు.

గూగూడు గ్రామంలో కుళ్ళాయి స్వామి బ్రహ్మోత్సవాలు

గూగూడు, అక్టోబర్ 18: అంతరిస్తున్నదేశీ కళగా గుర్తింపబడిన మల్లకర్రల తాలూకా గూగూడు గ్రామంలో శ్రీ కుళ్ళాయిస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 18 నుండి 20 వరకు జరుగుతాయని సి. కిస్టాపేట్ ఆఫీసర్ శ్రీ సీతారామయ్య రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

భారత ఆహార సంస్థ

రీజనల్ ఆఫీసు: ఎ.పి. హౌసింగ్ బోర్డు బిల్డింగ్, ముఖరం జాహీరోడ్, హైదరాబాద్-500001.

Tender: Eng 13 [2] 80 C II - ఇంపీరింగ్ కాంట్రాక్టర్ల నియమాకం.

ఆంధ్రప్రదేశ్ లోని, తిమ్మనపల్లి, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాడిపో వద్ద ఈ దిగువ పనుల నిర్వహణకొరకు అర్హత కలిగిన సి.పి.డబ్ల్యు.డి—రాష్ట్ర పి. డబ్ల్యు. డి—రైల్వేస్— పబ్లిక్ రంగములకు చెందిన తగినతరగతుల కాంట్రాక్టర్లనుండి వేర్వేరు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పనిసం.	పని పేరు.	అంచనా విలువ.	ధరావరు	టెండరు ఫారములు జారీచేయు తేది. నుండి	టెండర్లు స్వీకరించు తెరువబడు తేది వరకు
1.	అనుబంధ నిర్మాణములు :	రూ.	రూ.		
	ఉపపని:—ఆఫీసు బ్లాక్—	2,53,980	6,350	2.11.82	4.11.82
	స్టోర్స్, క్వాంటర్ —బ్లాక్— లేబరు బ్లాక్ మరియు చౌకీ దారు క్వార్టర్సు నిర్మాణము.				
2.	ప్రహరీగోడనిర్మాణము	4,65,131	11,628	2.11.82	4.11.82
	రోడ్లు వెడల్పుచేసి రోడ పక్కట, మరియు వర్షపు నీరుప్రవహించు కాలువలు నిర్మించుట.				
	పూర్తిచేయవలసిన కాలము : నొమ్మిది నెలలు.				

టెండరు ఫారములు (యితరులకు మార్చుకొనరాదు) ఒక్కొక్క పటం పనికి రూ. 20—94 (తిరిగి ఇవ్వబడదు) వంతున లొక్కిమము— మని ఆర్డరు ద్వారా అన్ని పనిరోజులలోనూ చెల్లించి, డిప్యూటీ మేనేజరు (ఇంజనీరింగ్)—1 ఫుడ్‌కార్పొరేషన్ వారిచుండి పై అడ్రసులో పొందవచ్చును.

ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్, ఇంతవరకూ నిర్వహించిన పనుల వివరములు, ప్రస్తుతము నిర్వహిస్తున్న పనులు వాటి విలువలను మరియు రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన అటెస్టెడ్ కాపీలను టెండరు ఫారములు విక్రయించుటకు ముందుగా టెండరర్లు తప్పని సరిగా దాఖలు పర్చవలయును.

తమిళనాడు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ లిమిటెడ్

42. తంబుస్వామి రోడ్, కిల్పాక్, మద్రాసు-600010.

టెండరు ప్రకటన

తమిళనాడు రాష్ట్రంలోని, తమిళనాడు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ గిడ్డంగుల వద్దకు డెలివరీ ఇచ్చుటకుగాను Fair avarage Quality standards సాధారణ/మేలిరకపుబియ్యమును తగినంతపరిమాణంలో సరఫరాచేయుటకురైసు మిల్లర్లులు-బియ్యం హోల్‌సేల్ డీలర్లనుంచి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

సరఫరా నిబంధనలు ఈ దిగువ యివ్వబడినవి :

1. సరఫరాచేసే బియ్యము భారతప్రభుత్వము F.A.Q. స్టాండర్డుకు తగకూడదు. టెండరు అంగీకరించిన 30 రోజులలోగా సరుకును డెలివరీ ఇవ్వవలెను. టెండర్లు ఆమోదించిన వారం రోజులలోగా డెలివరీ ప్రారంభించవలెను.
2. తమిళనాడు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ వారికి చెందిన తమిళనాడు అన్ని జిల్లాలలోనిమరియు మద్రాసు నగరంలోని వివిధ గిడ్డంగుల వద్దకు వరుసగా డెలివరీ ఇవ్వవలెను. టెండర్లు తాము ఏయే జిల్లాలకు స్టాకులు సరఫరా చేయనుద్దేశించినది పేర్కొనవలెను.
3. తెలియవర్చే రేట్లనన్నింటిని అన్ని పన్నులు, అన్ని రకముల లెవీలుమరియు కొత్తవి లేక ఒకసారి ఉపయోగించిన బిటి గన్నీల ఖరీదును, తమిళనాడు సివిల్ సప్లయిస్,కార్పొరేషన్ గిడ్డంగులకు చేర డెలివరీ ఇచ్చుటకు అయ్యేఖర్చులను కలుపుకొని పెట్రోక్ టన్ను 1 కి నికరంగా రేటు తెలుపవలెను. ఆపరు చేసే పరిమాణము ప్రతి యూనిట్‌కు 100 మె.ట. వంతున ఉండవలెను.
4. బియ్యమును ప్రమాణికరమైన 100 కేజీల నికరం సంచులలోసరఫరాచేస్తూ వాటి బరువును టెండరులో తెలియపర్చవలెను.
5. టెండర్లు ధరావతుగా రు. 10,000 (పదివేల రూపాయలు మాత్రం) చైర్‌మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, తమిళనాడు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌లిమిటెడ్ వారిపేర్న ఏదేని ఒక షెడ్యూలు బ్యాంకు పై డ్రాచేసిన డిమాండు డ్రాఫ్టును దాఖలు పర్చవలెను. విజయము లభించిన టెండర్లు వారి ఆఫరును అంగీకరించిన 3 రోజులలోగా అంగీకరించిన సప్లయిస్ విలువలో 2½ శాతం గరిష్ట మొత్తం 50000 లకు మించకుండా సెక్యూరిటీ డిపాజిట్టుగాచెల్లించవలెను. విజయము లభించిన టెండరరు చెల్లించిన ధరావతును సెక్యూరిటీ డిపాజిటుగా సర్దుబాటు చేసుకోబడును.
6. ధరావతు సొమ్ము మరియు సెక్యూరిటీ డిపాజిట్లను, టెండరు షరతుల ననుసరించి బియ్యం సరఫరా యివ్వనప్పుడుగాని మరియు లేక టెండరరు తన ఆఫరును విరమించుకొన్నను మరియు/లేక టెండరరు కాంట్రాక్టు షరతులను ఏవిధముగానైనను భంగపరచినపుడు భుక్తపర్చుకొనబడుతుంది.
7. సరఫరా చేసిన బియ్యమును కార్పొరేషన్ గిడ్డంగుల వద్ద డెలివరీ సమయంలో కార్పొరేషన్ అధికార్లచే క్వాలిటీ చెక్స్ మరియు ఇన్‌స్పెక్షన్‌కు లోబడి, సరఫరా చేసిన బియ్యము, భారత ప్రభుత్వము ఎఫ్.ఎ.క్యు ప్రమాణములకు తగినట్లు లేవని భావిస్తే, అట్టి సరకును నిరాకరించుటకు మరియు లేక జి.ఒ.టి. నిబంధనలమేరకు క్వాలిటికట్స్ విధించుటకుహక్కు కార్పొరేషన్‌కు ఉంటుంది.
8. తమిళనాడు రాష్ట్రంలోని కార్పొరేషన్ గిడ్డంగుల వద్దకు బియ్యం డెలివరీ యిచ్చిన దరిమిలా కార్పొరేషన్ రీజనల్ మేనేజర్లచే 90% సేమెంటు ఇవ్వబడుతుంది. మిగతా 10% ను టి.ఎన్.సి.ఎస్.సి. యొక్క ప్రాంతీయ లేబొరేటరీలు క్వాలిటి సర్టిఫికేట్లు యిచ్చిన దరిమిలా చెల్లించబడుతుంది.
9. బియ్యం నమూనాలతో నహా సీలువేసిన టెండర్లు, చైర్‌మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, తమిళనాడు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ లిమిటెడ్ వారికి 1నవంబరు 1982 మొదలుకొని ప్రతి నెలా 1, 11 మరియు 21వ తేదీలలో మ. 12గం.లలోగా చేరవలెను. ఏ నెలలోనైనా 1,11లేదా21వ తేదీలు శలవు దినములైనపుడు తదుపరి వని దినమున మ. 12 గం. వరకు టెండర్లు అంగీకరించబడును. టెండర్లను చైర్‌మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టరువారిచే గాని లేక వారిచే అధికారమియ్యబడిన ప్రతినిధిచే గాని అదే దినములలో మ. 12.05గం.లకు హాజరైనటెండరర్లు లేదా వారిగుర్తింపబడిన ప్రతినిధుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఒక్కొక్కటి కిలోగ్రాము వంతున మూడు సీల్డు సంచులలో ప్రతి టెండరుకు నమూనాలు ఇవ్వవలెను.ఆపర్లను టెండర్లు తెరచు తేదీ నుండి 5 రోజుల వరకు సరిశీలనకు వుంచబడును.
10. విజయము లభించిన టెండరరు నిర్ణీత పారములో తగిన స్టాంప్ పేపరుపై టెండరు అంగీకరించిన మూడు రోజులలోగా అగ్రిమెంటువ్రాసి యివ్వవలెను లేనిచో ధరావతు డిపాజిటు, సెక్యూరిటీ డిపాజిటును భుక్తపర్చుకొని కార్పొరేషన్ యొక్క చైర్‌మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వారి నిర్ణయానుసారము విజయము లభించిన టెండరుదారుని ఖర్చులు, బాధ్యతపై కంట్రాక్టును రద్దు చేయబడును.
11. ఏ కారణము చూపకుండా ఏ టెండరునైనను లేదా అన్ని టెండర్లను అంగీకరించుటకు లేదా నిరాకరించుటకు పై కార్పొరేషన్ యొక్క చైర్‌మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టరు వారు హక్కు కలిగియుందురు.
12. తమిళనాడు పరిధిలోనికి మాత్రమే లావాదేవీలు పరిమితము.

చైర్‌మన్ & మేనేజింగ్ డైరెక్టర్.

DIPR 82 [R]

22వ తేదీ శుక్రవారం ఉదయం ఆటతో బ్రహ్మాండమయిన విడుదల!

22వ తేదీ శుక్రవారం నుండి 24వ తేదీ ఆదివారం వరకు రోజూ 4 ఆటలు

సుదర్శన్ 70 ఎం ఎం ఏ/సి - హైదరాబాదు
చిత్రాణి మీరా ఏ/సి సికింద్రాబాదు హైదరాబాదు
శ్రీదేవి ఏ/సి లత ఏ/సి—నాంపల్లి చిలకలగూడ (ఉదయం ఆటలు)
సత్యం 70ఎంఎం శోభన ఏ/సి—అమీర్‌పేట బాలనగర్
శ్రీ రమణ తిరుమల ఏ/సి-అంబర్‌పేట ఏ/సి-చాదర్‌ఘాట్
రాధిక వెంకటేశ్వర కార్ఖానా పటాన్‌చెరు
శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్ రామచంద్రాపురం
జెమినీ పిక్చర్ ప్యాలెస్ వరంగల్
అశోక్ ఏ/సి-హన్మకొండ

అడ్వాన్సు బుకింగ్ సుదర్శన్ 70ఎంఎంలో నేటి నుండి ఉ. 11 నుండి 1 గం. వరకు & సా 4 నుండి 5-30 గం. వరకు — నైజాం: శ్రీ లక్ష్మీ ఫిలిం స్

తిరుమల తిరుపతి దేవస్థానములు తిరుపతి

వేలం ప్రకటన

శ్రీ తిరుమలలోని ఆలయము, మరియు ఇతర ఆలయముల హుండీల ద్వారా వచ్చిన వెండి, రాగి, పాత్రలు, స్టెయిన్‌లెస్‌స్టీలు, అల్యూమినియం, చేతిగడియారములు, కలములు, వస్త్రములు, ఇతర వివిధ రకముల వస్తు సామగ్రిని, పనికిరాని ఇతర వస్తువులను వేలంద్వారా విక్రయించెదరు.

తేది : 3—11—1982 మరియు 4—11—1982.
సమయము : ఉదయము 10.00 గంటలకు.
ప్రదేశము : టి. టి. డి. అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, కె. టి.రోడ్, తిరుపతి—517501.
డిపాజిటు : రూ. 3,000 (మూడు వేల రూపాయలు మాత్రం) లను తిరుపతిలోని టి. టి. డి. అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌లో గల స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, లేదా ఆంధ్రాబ్యాంకు బ్రాంచీపై డ్రా చేయబడిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లేదా ఆంధ్రా బ్యాంకు డిమాండు డ్రాఫ్టు లేదాపేఆర్డరుద్వారా 3.11.1982న ఆలోపున చెల్లించబడవలెను.
పాట్చు పాటమొత్తం చెల్లించి లాట్లు తీసుకొని వెళ్ళు సమయము : 50శాతం పాట్చు పాట మొత్తమును స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, టి. టి. డి. అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ బ్రాంచి— తిరుపతినందు పాటభాయపర్చిన వెంటనే చెల్లించి మిగతా సొమ్మును వేలం తేదీ నుండి 7దినములలోగా చెల్లించి— లాట్లను డెలివరీ తీసుకొనవలెను లేనిచో డిపాజిటు మొత్తం భుక్త పర్చుకొని మరలా వేలం వేయుటకు నిర్ణయించబడును
వేలం జరుగుచున్నవస్తువుల వివరాలు : వేలం జాబితాలు ఒక్కొక్కటి రూ. 5— వంతున వంతున డిమాండు డ్రాఫ్టుద్వారా లేదా పే ఆర్డరుద్వారా స్టేట్ బ్యాంక్—లేదా ఆంధ్రా బ్యాంక్‌లో చెల్లించవలెను.

ఇతర వివరములు— నిబంధనలకు ప్రొక్యూరర్ తిరుమల— తిరుపతి దేవస్థానములు— తిరుపతి వారిని అన్ని పనిదినములలోనూ సంప్రదించి వచ్చును

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

చిత్ర సమీక్ష

దర్శకుని ప్రతిభను చాటిచెప్పిన

వసంత కోకిల

శ్రీ విఘ్నేశ్వర సినీ అర్ట్ క్రియేషన్స్ పతాకం క్రింద దేవు వెంకటసుబ్బారావు సమర్పణలో నిర్మించబడిన "వసంత కోకిల" వర్ణ చిత్రం తమిళంలో ఇప్పుడిక్కే ఎంతగానో పేరు, డబ్బు సంపాదించింది. ఈ చిత్రం చూసిన తరువాత కుగ్గుడికి హాట్స్ అప్ అనక తప్పదు. ఆ ముగ్గురు—కథకుడు, దర్శకుడు, కెమెరా దర్శకుడు అయిన బాలామహేంద్ర, కథా నాయిక శ్రీదేవి, కథా నాయకుడు కమల్‌హాసన్.

16 రీళ్లు నిడివి ఉన్న ఈ చిత్రం సంధ్యా సమయంలో సముద్ర తీరంలో కథా నాయిక లక్ష్మి బృందం ఆటపాటలతో ప్రారంభమవుతుంది. మనకోసం చేసుకొన్నవన్నీ వెన్నెలచేసు అంటూ లక్ష్మి బృందం పిక్నిక్ పూర్తి చేసుకుని తిరిగివస్తుండగా లక్ష్మి కారు ప్రమాదానికి గురై లక్ష్మి పూర్వ స్మృతిని కోల్పోయి అనుపత్రిలో చేరుతుంది. ఈ మొదటి ఘట్టంలో కెమారా దర్శకుడు సంధ్యా సమయపు నీరెండ కాంతులను చూపించిన తీరు మనోహరంగా ఉంటుంది. వూటీ నుంచి వచ్చిన బడితంతులు శీను తన మిత్రుడి ప్రోద్బలం మీద వ్యభిచార గృహానికి వెళ్లి అక్కడ విజయ అనే వెర్రి బాగుల పిల్లను కలుసుకోవడంతో అసలు కథ ప్రారంభమవుతుంది. అనన్య సామాన్యమైన విధంగా శ్రీదేవి నటన కూడా ఇక్కడి నుంచే మొదలవుతుంది. శీను గదిలోకి వచ్చి తలుపేసి, తన దగ్గరకు వస్తుంటే, భయము, దైన్యము ముఖాన తాండవిస్తూ కళ్లలో నీరు తుడుతూ తిరుగుతూ గోడకు బల్లిలా కరుచుకుపోయిన విజయగా శ్రీదేవి నటన, శీను తన పేరు అడిగినప్పుడు బెదురు బెదురుగా భాగ్య... లక్ష్మి అని తడబడుతూ శ్రీదేవి ప్రదర్శించిన హావభావాలు మరచిపోలేనివి. విజయ స్థితిని చూసి జాలిపడి శీను ఆమెను వూటీ తీసుకుని వస్తాడు. శీను వనిచేసే పాటశాల యజమాని రెండవ భార్య ఏకైక, భర్తతో తన కోరికలు తీరక సాటుతో కిటుకేడ మరులుగొంటుంది. శీను స్కూలుకు వెడుతుంటే "శీనూ శీనూ వస్తావు" అని విజయ వెంటబడుతుంది. శీను వద్దని చెప్పినపుడు చిన్నపిల్లలా వ్వె వ్వె వ్వె అంటూ వెక్కిరించి పారిపోతుంది స్కూలురికార్డుల నిండా విజయ ఇంకు పారబోస్తే శీను తిడతాడు విజయ కోపగించుకుని వెళ్లిపోయి రాత్రిపూట శీను పూరంలో తన కోసం వెదికి పనేనరికి ఇంట్లో కుర్చీలోపుసుగుపెట్టుకుని కూర్చుని ఉంటుంది పైపెచ్చు "నన్ను విడిచి వెళ్లిపోవద్దు శీనూ" అని శీను కాళ్ళ చేరుతుంది. ఇలాటి సన్నివేశాలలో వెర్రి పిల్లగా, అమాయకురాలిగా శ్రీదేవి ప్రదర్శించిన నటనను చూసి ఈ అమ్మాయి ఇంత గొప్పగా ఎలా నటించగలిగింది అని విస్మయపోతాము. పెంచుకుంటున్న కుక్కపిల్లను "సుబ్బమణ్యం, సుబ్బమణ్యం" అంటూ విజయ పిలుస్తుంటే మనకు కడుపుబ్బ నవ్వు వస్తుంది. అదే విధంగా విజయ ఆనందం కోసం శీనూ కోతి గంతులు వేసినపుడు కూడా ఎంతో వినోదం కలుగుతుంది. ఒక ప్రకృతి వైద్యుని పూలంగా విజయకు పూర్వ స్మృతి వస్తుంది. అయితే శీను సంగతి ఆమెకు గుర్తు ఉండదు. ఎదురుగా కనిపించిన తల్లితండ్రిలో వెళ్లిపోతుంది. శీనుకు ఆ సంగతి తెలిసి ఆఘమేఘాలమీద రైల్వేస్టేషన్‌కు పరుగులిస్తాడు. బోగీలో కూర్చున్న విజయను చూసి విజీ విజీ నేను శీనును అని వెడతాడు. ఆమెకుపాత సంగతులు గుర్తు చేయడానికి తాను చేసిన కోతి చేష్టలను స్లైడుపోరం మీద చేసి చూపిస్తాడు. పిల్లిగంతులు వేస్తాడు. అయినా విజీ గుర్తించదు ఎవరో మతిభ్రమించిన వ్యక్తి అని పొరుబాటు ప్రకటించి ఏదో స్టాకెట్ విసిరేస్తుంది. శీనూ హతాశుడయి కళ్లు అప్పగించి చూస్తుండగా రైలు వెళ్లిపోతుంది. ఈ సన్నివేశంలో కమల్‌హాసన్ ప్రదర్శించిన నటన జనం చేత శభాలు వేయిస్తుంది. కన్నులు చెమర్చేటట్లు చేస్తుంది.

దర్శకుడు బాలామహేంద్ర గొప్పతనం, సృజనాత్మక శక్తి ప్రతి ప్రేమలోనూ కొట్టవచ్చినట్లు కనిపిస్తుంది. ముఖ్య పాత్రలను, పాత్రధారులను తీర్చి దిద్దటంలో అతను చూపిన శ్రద్ధ, పరిపూర్ణత ప్రశంసనీయంగా ఉన్నాయి. ప్రతి ప్రేమను ప్రతిభావంతుడయిన చిత్రకారుడు చిత్ర